సంపుటి : 74 సంచిక : 29 పుటలు : 52

# జాగృతి

కలి 5124 - శ్రీ శుభకృత్ వైశాఖ పూర్ణిమ
16-22 మే 2022
వెల : ₹15/-







# శాంతి దూత పాత్ర

జర్మనీ, డెన్మార్క్, ఫ్రాన్స్‌లలో మోదీకి ఘనస్వాగతం లభించింది. భారత్ రష్యాకు అనుకూలమన్న ప్రపంచ దేశాల అభిప్రాయం భ్రమ అని తేల్చి వచ్చారు

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

74 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక

# MAHAVEER
## GROUP OF INSTITUTIONS
(AN ISO 9001-2008 CERTIFIED INSTITUTION)







Counseling Code : MHVR

## MAHAVEER INSTITUTE OF SCIENCE & TECHNOLOGY

(Approved by AICTE, Affiliated to JNTUH, Hyderabad.)

Email: mist.admissions@gmail.com | website : mist.ac.in

Estd : 2001

Courses Offered :

| | | |
|---|---|---|
| B.Tech | ECE \| EEE \| CSE \| IT \| MECH. \| CIVIL \| AERO | PG |
| M.Tech | DE & CS \| VLSI \| PE & ES \| CSE \| SE \| AMS | MBA |

Counseling Code : MHVR

## MAHAVEER Institute of Science & Technology Polytechnic (2nd Shift)

(Approved by AICTE, Affiliated to SBTET Hyderabad.)

Email: mist.admissions@gmail.com | website : mist.ac.in

Estd : 2009

Courses Offered :

| | |
|---|---|
| Polytechnic | DECE \| DEEE \| DCME \| DME \| DCE |

Counseling Code : AARM

## AAR MAHAVEER ENGINEERING COLLEGE

(Approved by AICTE, Affiliated to JNTUH, Hyderabad.)

Email: aarm.admissions@gmail.com | website : aarm.ac.in

Estd : 2010

Courses Offered :

| | |
|---|---|
| B.Tech | ECE \| EEE \| CSE \| MECH. |

## MAHAVEER DEGREE COLLEGE

For Arts, Commerce & Science

(Approved by Telangana Govt. - Affiliated to Osmania University)

Email: mdc.admissions@gmail.com | website : mahaveerdegreecollege.com

Estd : 2014

Courses Offered :

| | | | |
|---|---|---|---|
| B.Com | Computers & General | B.Sc | MSCs |

Sponsored by MAHAVEER EDUCATIONAL SOCIETY

**FOR NRI / MANAGEMENT SEATS**

Ph: 040-29880079, 29880086, 29880089, 29880081, 29880087

Cell : 9542001907, 9849944411

Vyasapuri, Bandlaguda, Post : Keshavgiri, Hyderabad - 500 005.

ఆసక్తి కలిగించే విశ్లేషణలు.. జాగృతపరిచే కథనాలు..
చైతన్యం నింపే వాస్తవాలు.. స్ఫూర్తిని నింపే రచనలతో
ఇపుడు జాగృతి వారపత్రిక మరింత కొత్తగా మీ ముందుకు వస్తున్నది.

రండి..
జాతీయభావాల వేదిక
జాగృతి వారపత్రికలో
చందాదారులుగా
చేరుదాం.. చేర్పిద్దాం!

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో పంపుటకు కిందనున్న క్యు.ఆర్. కోడ్‌లను
మీ మొబైల్‌తో స్కాన్ చేయండి.. లేదా లింక్ ద్వారా చందా చెల్లించండి!

ఒక సంవత్సర చందా రూ.650/-
http://payit.cc/S18970

Jagriti Bank A/c details :
Jagriti Prakasan Trust,
A/c No.920010061405325,
Axis, Kothapet Branch, Hyderabad.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

ఐదు సంవత్సరాల చందా రూ.3000/-
http://payit.cc/S18973

3-4-228/4/1, Kachiguda, Hyderabad-500027.
Ph : 040-27561453, 9959997013. email : jagritiweeklysub@gmail.com

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, 1-1-60/5, Musheerabad, RTC 'X' Road, Hyderabad-500 020. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.

**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య ) సంప్రదించండి.**

జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013

## జాగృతి చందా – సూచనలు

**5 సం॥ల చందా రూ.3000, సంవత్సర చందా రూ.650, విడి ప్రతి రూ.15**

- అడ్రసులో పేరు, ఇంటి నెం., గ్రామం, మండలం, జిల్లా, పిన్‌కోడ్, మొబైల్ నెం. సమగ్రంగా ఉండాలి. లేకుంటే కంప్యూటర్ ఆమోదించదు.
- తాత్కాలిక రసీదు చేరిన 15 రోజుల తర్వాత చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీకు ఎస్.ఎం.ఎస్. చేస్తాం. ఆ వెంటనే సంచిక కూడా అందుతుంది. మీరు చందా నెం. నోట్ చేసుకోవాలి.
- పత్రిక అందకపోతే వెంటనే సంప్రదించగలరు. చిరునామా మారితే కార్యాలయానికి విధిగా తెలపండి.

**చందా కట్టించే వారికి సూచనలు :**

- చందాలు వసూలు చేసి పంపేవారు తమ పూర్తిపేరు, సెల్ నెం. రాయాలి.
- రశీదుపై చందాదారుని పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెం., ఈమెయిల్ ఉండాలి. వివరాలు jagritiweeklysub@gmail.comకు మెయిల్ చేయాలి.
- ఆన్‌లైన్/చెక్ ద్వారా కూడా చెల్లించవచ్చు. డబ్బు పంపాక 040-27561453/ 9959997013 నంబర్లకు తెలియజేయాలి.
- మరిన్ని వివరాలకు చందాపుస్తకంలో మొదటి రసీదు వెనుక చూడగలరు.

**చందా పంపవలసిన చిరునామా :**

- 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

**జాగృతి బ్యాంకు ఖాతా వివరాలు :**

- **A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**
- చెక్కు, డిడిపై **Jagriti Prakashan Trust** అని ఆంగ్లంలో రాయాలి.

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య )**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి | అసోసియేట్ ఎడిటర్ | 9959310103 |
| కె. హరీష్ | సబ్ ఎడిటర్ | 9959991304 |

డిజైనర్లు : సిహెచ్. కుమార్, ఎం. అనిత

దేశ రాజధాని ఢిల్లీలోని షాహీన్‌బాగ్‌ను కొన్ని రాజకీయ పార్టీలు చారిత్రక స్థలంగా, పుణ్యక్షేత్రంగా పరిగణిస్తున్నాయా? దీని విషయంలో సుప్రీంకోర్టు సహా ఏ న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలనైనా ధిక్కరించాలనే అవి నిర్ణయించుకున్నాయా? మే మొదటివారంలో దక్షిణ ఢిల్లీ ప్రాంతంలో జరుగుతున్న కూల్చివేతల వ్యవహారంలో కనిపిస్తున్నది ఇదే. దక్షిణ ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ కొద్దిరోజులుగా షాహీన్‌బాగ్ సహా పలు ప్రాంతాలలోని అక్రమ కట్టడాల కూల్చివేతను చేపట్టింది. వాటితో నిండిపోయిన షాహీన్‌బాగ్‌ను ఒక దారికి తేవాలని దక్షిణ ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ యత్నిస్తుంటే ఆ రాజకీయ పార్టీల నుంచి వస్తున్న ప్రతిఘటన అంతా ఇంతా కాదు. అక్రమ ఆక్రమణ అనే చట్ట విరుద్ధ చర్యకు కొమ్ముకాస్తున్న సంగతి వాటికి పట్టడం లేదు. బుజ్జగింపు ధోరణి ఆ పార్టీలను ఒళ్లు తెలియని స్థితికి తీసుకుపోయింది.

ఆక్రమణ కూల్చివేత కోర్టు ఆదేశమన్న ఇంగిత జ్ఞానం అక్కడ వీరంగం వేస్తున్న ఏ ఒక్క పార్టీలోను కనిపించడం లేదు. వామపక్షాలు, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ కూల్చివేతలు సాగకుండా అక్షరాలా బుల్‌డోజర్లకు అడ్డం పడుతున్నాయి. కొద్దిరోజుల క్రితం జహంగీర్‌పురాలో కూల్చివేతలకు సీపీఎం నాయకురాలు బృందా కరత్ అడ్డం పడినట్టు, ఇప్పుడు ఆప్ ఎమ్మెల్యే ఒకరు అడ్డం పడ్డారు. షాహీన్‌బాగ్ అక్రమ కట్టడాల కూల్చివేతల వ్యవహారంలో కలగచేసుకోవడానికి మే 8న సుప్రీంకోర్టు నిరాకరించిన సంగతిని విస్మరించలేం. కానీ మే 8న అక్కడ అక్రమ కూల్చివేతల కోసం వచ్చిన మునిసిపల్ సిబ్బందిని 'స్థానికులు' అడ్డుకున్నారు. కూల్చివేతలను ఆపాలంటూ దాఖలైన పిటిషన్ తరఫు న్యాయవాదిని అత్యున్నత న్యాయస్థానం కొంచెం గట్టిగానే మందలించింది కూడా. ఈ కూల్చివేతలు ఆపాలంటూ ఒక రాజకీయ పార్టీ కోర్టుకు రావలసిన అవసరం ఏమిటి? ఇక్కడ ఒక రాజకీయ పార్టీ ప్రాథమిక హక్కుకు వచ్చిన నష్టం ఏమిటి అని కూడా కడిగేసింది. మునిసిపాలిటి నిర్ణయంతో నష్టపోయిన ఆ ప్రాంత వాసి లేదా దుకాణదారు ఎవరూ లేరా అని నిలదీసింది. వారిలో ఎవరైనా కోర్టును ఆశ్రయిస్తే మేం స్పందించగలమని

**శాలివాహన 1944 శ్రీ శుభకృత్ వైశాఖ పూర్ణిమ**

లోపలి పేజీలలో...



ముఖపత్ర కథనం
**శాంతిదూత పాత్ర**
6లో



జాతీయం
**జ్ఞాన్‌వాపి మసీదులో ఏముంది?**
12లో



5
ధారావాహిక నవల
**లంబసింగి రోడ్డు**
– డా॥ గోపరాజు నారాయణరావు
20లో

# జాగృతి

## సంపాదకీయం

కూడా చెప్పింది. ఈ ఘనకార్యం సీపీఎంది. ఈ పార్టీ వేసిన పిటిషన్‌పై వాదించ డానికి వచ్చిన న్యాయవాది ఇందులో హాకర్ల సంఘం కూడా ఉంది అని చెప్పగానే, హాకర్లు ఆక్రమించిన స్థలాలు ఉంటే వాటిని కూడా తొలగించక తప్పదని తెగేసి చెప్పింది అత్యున్నత న్యాయస్థానం. ఈ కేసు హాకర్ల సంఘం పేరుతో సీపీఎం దాఖలు చేసినదేనని అర్థమవుతుంది. ఈ కూల్చివేతలు సహజ న్యాయానికి విరుద్ధమని ఆ పార్టీ వాదన.

దేశంలో ఉదారవాద, సెక్యులర్ పార్టీలుగా చెప్పుకుంటున్న ముఠాల ధోరణి రోజురోజుకూ దిగజారిపోతున్నది. దేశభద్రత, ప్రజాస్వామ్యం, కోర్టుల పవిత్రత

# మొదట ఈ వాదాలను కూల్చాలి

వంటివన్నీ వాటి పెడధోరణితో భీతిల్లుతున్నాయి. ఢిల్లీలో కూల్చివేతలకు అడ్డం పడుతున్న పార్టీలు కాంగ్రెస్, సీపీఎం. ఆప్ కూడా ఆ పార్టీల బాటలోనే ఉంది. కాంగ్రెస్, సీపీఎం తమిళనాడులో నాస్తిక పార్టీ అని చెప్పేకునే డీఎంకేకు ఊడిగం చేసేవే. అక్కడ డీఎంకే రోజుకో హిందూ దేవాలయం వంతున కూల్చివేస్తున్నది. ఇందులో పురాతన ఆలయాలూ ఉన్నాయి. అంటే ఢిల్లీలో వలె మైన్మార్ నుంచి, బంగ్లాదేశ్ నుంచి వచ్చి తిష్ట వేసిన దుండగుల కట్టడాల బాపతు కట్టడాలు కానేకావు. భక్తులు అధికారుల కాళ్లావేళ్లా పడుతూ కూల్చివేత ఆపమని కన్నీటితో వేడుకుంటున్నారు. అక్కడ అవసరం లేని సహజ న్యాయం ఢిల్లీలో, అది కూడా షాహిన్‌బాగ్‌లోనే ఎందుకు కావాలనుకుంటున్నారు? నిజానికి ఢిల్లీలో జహంగీర్ పురా, షాహిన్‌బాగ్‌లతో పాటు ఇంకొన్ని ప్రాంతాలలోని అక్రమ కట్టడాలను కూడా కూలుస్తున్నారు. వాటిలో ఏ కూల్చివేతల దగ్గరా లేని అభ్యంతరం షాహిన్‌బాగ్ విషయంలోనే ఎందుకు కనిపిస్తున్నది? ఎందుకంటే షాహిన్‌బాగ్ కేంద్ర ప్రభుత్వం మీద, హిందుత్వ మీద కక్ష కట్టిన దేశ వ్యతిరేక, సంఘ వ్యతిరేక శక్తుల అడ్డా. దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశం మొదలు, ఏ కింది కోర్టు ఇచ్చిన ఆదేశమైనా దానినొక చిత్తు కాగితం చేయగల చీకటి రాజ్యమది. అక్కడ ఉన్న వాళ్లు ఎవరు? బంగ్లాదేశ్ నుంచి బెంగాల్‌కు; అక్కడ నుంచి షాహిన్‌బాగ్‌కు వచ్చినవాళ్లే. వీరిలో రొహింగ్యాలు ఎందరో?

బీజేపీని నిలువరించడానికీ, హిందుత్వ చైతన్యం మీద నీళ్లు చిలకరించడా నికీ ఇలాంటి శక్తులను పెంచి పోషించడమే తగిన వైద్యమని ఈ దగాకోరు దగుల్బాజీ పార్టీలు నిర్ధారణకు వచ్చి చాలాకాలమే అయింది. షాహిన్‌బాగ్‌ను యథాతథంగా నిలబెడితే అది బీజేపీకి కొరకురాని కొయ్య అవుతుందని వీళ్ల ఆశ. ఇప్పటికే ఖలిస్తాన్ శక్తులతో ఆప్‌కు ఉన్న బంధం చాలావరకు బయటకు వచ్చింది. ఆ పార్టీ ఏలుతున్న ఢిల్లీ రాష్ట్రంలోను ఖలిస్తాన్‌శక్తులు చేరి, సురక్షితంగా ఉండడానికి షాహిన్‌బాగ్ అవసరమే మరి! ఈ మధ్య హిమాచల్ ప్రదేశ్‌లో ఎగరేసిన ఖలిస్తాన్ పతాకాలను తాము ఆప్ ఊరేగింపును ఆసరాగా చేసుకునే తరలించామని ఇంగ్లండ్‌లో తిష్టవేసి ఉండే ఖలిస్తానీవాది చెప్పాడు. అతడే తరువాత తమవారికి ఆప్ అండాదండతో ఢిల్లీలో సుఖంగా ఉందని చెప్పినా ఆశ్చర్యపోనక్కరలేదు.

దాదాపు రెండున్నరవేల అక్రమ కాలనీలతో ఢిల్లీ సతమతమవుతున్నది. ఆ ఆక్రమణలను తొలగించవలసిందే. వాటిని తొలగించవచ్చునని సాక్షాత్తు న్యాయస్థానాలు చెబుతున్నా, ఈ చర్య మానవత్వానికి మచ్చ అన్నట్టు ప్రచారం చేయడమే వింత. ఇదంతా ముందుగా ఏర్పరుచుకున్న వ్యవస్థీకృత అభిప్రాయ మని ఒకడు, ప్రభుత్వ ఉగ్రవాదమని మరొకడు, ముస్లింలను లక్ష్యంగా చేసు కుంటున్నారని ఇంకొకడు వదరుతున్నారు. కానీ కూల్చివేతలలో ముస్లింలవే కాదు, హిందువుల నివాసాలు కూడా ఉన్నాయన్న వాస్తవం పట్ల మాత్రం ఈ పార్టీలు బధిరత్వం నటిస్తున్నాయి. దేశానికి బెడదగా పరిణమించిన అక్రమ కట్టడాల కూల్చివేతలకు దేశమంతా సంఘీభావం ప్రకటించాలి. ★

16 మే 2022, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్



ఆజాదీ కా అమృత్ మహోత్సవ్

**జాతీయోద్యమంలో జానపద స్వరం**

26లో



ఖజానా

**ఐదువేల ఏళ్ల నాటి నగల కర్మాగారం**

37లో

కథ

**జయమ్ము నిశ్చయమ్మురా**

– బలభద్రపాత్రుని ఉదయశంకర్



32లో

చర్చ

**'వరి'తో అబద్ధాల పంట**



40లో


| | | |
|---|---|---|
| ఆత్మరక్షణలో ఉక్రెయిన్ వనిత (మహిళ) | - | 10 |
| పసలేని పర్యటన (తెలంగాణ) | - | 14 |
| ఈశాన్య భారత యాత్ర (పర్యాటకం) | - | 15 |
| రాష్ట్రంలో 'మహిళ'కు రక్షణేది? (ఆంధ్రప్రదేశ్) | - | 16 |
| ఆధ్యాత్మికం | - | 18 |
| ఊసరవెల్లి ఉదారవాదం (వేదిక) | - | 24 |
| ఇండో–పసిఫిక్‌లో భారత్‌కు పెరిగిన ప్రాధాన్యం(అంతర్జాతీయం) | - | 30 |
| తాంబూలం–8 (ఆరోగ్యం:ఆనందం) | - | 38 |
| అమ్మతనం.. విజయాలు ఘనం! (క్రీడ) | - | 43 |
| వార్తా విశేషాలు | - | 44 |
| బాలజాగృతి | - | 46 |
| వారఫలాలు | - | 48 |
| పదరసం | - | 49 |
| అపశ్రుతుల నడుమ 'అశోకవనంలో అర్జున కళ్యాణం' (సినిమా) | - | 50 |



21వ శతాబ్దం మీద ప్రపంచ జనాభా పెట్టుకున్న సానుకూల కల్పనకు భిన్నంగా భూగోళం మీద పరిణామాలు చకచకా జరిగిపోతున్నాయి. భారత్‌కు ఇరుగు పొరుగు దేశాల సంక్షోభం ఇంకొంచెం ముదిరింది. శ్రీలంక కనీవినీ ఎరుగనంతటి సంఘర్షణకు లోనవుతున్నది. పాకిస్తాన్, అఫ్ఘానిస్తాన్ మధ్య ఘర్షణ కొత్త తీరాలకు పయనిస్తున్నది. మరొక పక్క రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచాన్ని వేరొక కోణం నుంచి భయపెడుతున్నది. మూడో ప్రపంచ యుద్ధ భయం, అణ్వాయుధాల ప్రయోగం భీతి ఆ భయానికి కారణాలు. భారత్ తన పరపతితో ఆ యుద్ధాన్ని నివారించవచ్చునన్న అభిప్రాయం కూడా ఉంది. కరోనా సృష్టించిన సామాజిక, ఆర్థిక సంక్షోభం నుంచి ప్రపంచం బయటపడడానికి కొన్ని దశాబ్దాలు పడుతుందని తెలిసినప్పటికి కొత్త సమస్యలు భూగోళాన్ని చుట్టుముడుతున్నాయి. ఇలాంటి సమయంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజులు (మే 2-4) ఐరోపా దేశాలలో పర్యటించారు. జర్మనీ, డెన్మార్క్, ఫ్రాన్స్‌లలో ఆయనకు ఘనస్వాగతం లభించింది. భారత్ రష్యాకు అనుకూలమన్న ప్రపంచ దేశాల అభిప్రాయం భ్రమ అని తేల్చి వచ్చారు. నిజానికి భారత శాంతి ప్రియత్వాన్ని చాటే దూతగానే ఈ క్లిష్ట సమయంలో మోదీ పర్యటన ముగిసింది.

# శాంతిదూత



డెన్మార్క్ ప్రధాని ఫ్రెడెరిక్సన్, మోదీ

సహజంగా ఒక దేశాధినేత విదేశీ పర్యటన ప్రభావం ఆ రెండు దేశాల మీదే ఉంటుంది. ఆ పర్యటన వల్ల ఉభయులకూ కలిగే ప్రయోజనాలపైనే ఆసక్తి ఉంటుంది. పర్యటన వల్ల ఉభయ దేశాల సంబంధాలు మరింతగా మెరుగు పడాలని, చిన్నపాటి అపోహలు, అనుమానాలు ఏమైనా ఉంటే తొలగిపోవాలని ఇరువురు అధినేతలు ఆకాంక్షిస్తారు. మూడో దేశం గురించి, ఇతర దేశాల గురించీ ప్రత్యేక సందర్భాలలో తప్ప ప్రస్తావన ఉండదు. కానీ మారిన అంతర్జాతీయ పరిస్థితుల్లో రెండు దేశాల స్నేహ సంబంధాలు ఎంత కాదనుకున్నా మూడో దేశంపై, ఆయా పొరుగు దేశాలపై ఎంతో కొంత కనిపిస్తున్నాయి. అందువల్ల సమకాలీన పరిస్థితుల్లో, అంతర్జాతీయ వ్యవహారాలు అత్యంత సున్నితంగా, బహు పెళుసుగా మారిన తరుణంలో భారత్ వంటి శాంతి కాముక, వేగంగా ఎదుగుతున్న, ప్రపంచ రాజకీయాలపై ఎంతో కొంత ప్రభావం చూపగల దేశాధినేత పర్యటన సహజంగా అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. తాజాగా రష్యా- ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ మూడు యూరప్ దేశాల పర్యటనను అమెరికా సహా యావత్ ఐరోపా సమాజం, చైనా, రష్యా వంటి శక్తిమంతమైన దేశాలు సునిశితంగా గమనించాయి. కత్తిమీద సాములాంటి ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల్లో భారత ప్రధాని ఏ విధంగా వ్యవహరిస్తారన్న ఆసక్తి నెలకొంది. మోదీ పరిణతితో, చాకచక్యంతో వ్యవహరించి భారత వాదనను బలంగా వినిపించి అందరి మన్ననలూ పొందారు. అంతర్జాతీయ యవనికపై భారత కీర్తి ప్రతిష్టలను మరోసారి ఘనంగా చాటారు. మూడు దేశాల పర్యటనలో మోదీ క్షణం తీరిక లేకుండా గడిపారు. మొత్తం 65 గంటలపాటు మూడు ఐరోపా దేశాలలో గడిపారు. ఈ సమయంలో ఏడు దేశాలకు చెందిన 8 మంది ప్రపంచ నేతలతో సమావేశమయ్యారు. వారితో అనేక ద్వైపాక్షిక, అంతర్జాతీయ అంశాలపై మాట్లాడారు. మొత్తం 25 సమావేశాల్లో పాల్గొన్నారు. 50 మంది ప్రముఖ వ్యాపార వేత్తలతో వివిధ అంశాలపై చర్చించారు.

మే 2 నుంచి మూడురోజుల పాటు ప్రధాని మోదీ యూరప్‌లో పర్యటించారు. ఈ ఏడాది మోదీ తొలి విదేశీ పర్యటన ఇదే కావడం విశేషం. కరోనా కారణంగా కొంతకాలంగా ప్రధాని విదేశీ పర్యటనలకు దూరంగా ఉంటున్నారు. యూరప్ పర్యటనలో భాగంగా మోదీ తొలుత జర్మనీ, డెన్మార్క్, ఫ్రాన్స్ సందర్శించారు. డెన్మార్క్‌ను మినహాయిస్తే మిగిలిన రెండు దేశాలు ఐరోపా సమాజంలో అత్యంత కీలకమైనవి. ఇందులో ఫ్రాన్స్ ఐరాస భద్రతా

మండలిలో శాశ్వత సభ్యత్వం గల దేశం. తాజాగా ఆ దేశం నుంచి రఫేల్ యుద్ధ విమానాలను మనం దిగుమతి చేసుకుంటున్నాం. జర్మనీ శక్తిమంతమైన దేశం. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో భారత్ పట్ల కొన్ని దేశాల్లో నెలకొన్న అపోహలు, అనుమానాలకు తెర దించేందుకు మోదీ ఈ పర్యటనను చక్కగా ఉపయోగించుకున్నారు. సంక్లిష్ట సమయంలో భారత్ వాణిని బలంగా, ప్రభావవంతంగా వినిపించారు. యుద్ధం నేపథ్యంలో యావత్ ఐరోపా సమాజం రష్యాను దునుమాడుతోంది. ఆ దేశాలు ఉక్రెయిన్‌కు అన్నివిధాలా అండగా నిలబడ్డాయి. అంతర్జాతీయ సమాజం అంతా రష్యాను వ్యతిరేకించాలనీ కోరుకుంటున్నాయి. ఈ యుద్ధంలో భారత్ తటస్థంగా వ్యవహరించింది. అటు రష్యా, ఇటు ఉక్రెయిన్ రెండూ తనకు కావలసిన దేశాలేనని, యుద్ధాన్ని విరమించి చర్చలతో సమస్య పరిష్కరించుకోవాలని

# పాత్ర


ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్, మోదీ

భారత్ మొదటి నుంచీ చెబుతోంది. యుద్ధానికి సంబంధించి రష్యా తీరును భారత్ ఖండించలేదన్న గుర్రుతో అగ్రరాజ్యం ఉంది. ఈ విషయాన్ని అమెరికా అధినేత పరోక్షంగా ప్రస్తావించారు. పైకి గట్టిగా చెప్పనప్పటికీ ఐరోపా సమాజానిదీ అదే అభిప్రాయం. ఈ నేపథ్యంలో మూడు యూరప్ దేశాలను మోదీ ఎలా ఒప్పించ గలరన్న ఆసక్తి అటు అంతర్జాతీయంగా, ఇటు దేశీయంగా నెలకొంది. అందరి అంచనాలను మించి మోదీ ఈ పర్యటనను విజయవంతంగా పూర్తి చేశారు. అపోహలు, అనుమానాలను తొలగించారు. భారత వైఖరిని అర్థం చేసుకునేలా ఆయా దేశాల అధినేతలతో మాట్లాడారు.

మూడు దేశాల పర్యటనలో భాగంగా మోదీ తొలుత ఐరోపాలో శక్తిమంతమైన దేశం జర్మనీని సందర్శించారు. ఆ దేశ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్‌తో భేటీ అయ్యారు. జర్మనీలో ఛాన్సలర్ పదవి మన దేశంలో ప్రధాని పదవితో సమానమైనది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని ప్రధానంగా ప్రస్తావించిన మోదీ ఇది విజేతల్లేని యుద్ధమని వ్యాఖ్యానించడం ద్వారా తాము ఎవరి పక్షం కాదని తేల్చిచెప్పారు. అందరూ అనుకుంటున్నట్లు రష్యా తమకు మిత్ర దేశమైనప్పటికీ యుద్ధం ఎవరికీ మేలు చేయదని, చర్చలు, దౌత్య పద్ధతుల్లో ముందుకు సాగాలని ఉభయులకూ సూచించారు. అమాయక పౌరుల హననాన్ని తక్షణం ఆపాలని, ఒక దేశ సమగ్రత, సార్వభౌమత్వాన్ని గౌరవించాలని, శాంతి సామరస్యాన్ని కాపాడాలని అభిప్రాయపడ్డారు. రష్యా తమకు సుదీర్ఘ కాలంగా మిత్ర దేశమైనప్పటికీ యుద్ధాన్ని సమర్థించలేమని తేల్చి చెప్పడం ద్వారా భారత్ శాంతి ప్రియత్వాన్ని బలంగా చాటారు. ఉక్రెయిన్ కూడా తమకు ఎంతో ముఖ్యమైన దేశమని వెల్లడించారు. ఇక ఉభయ దేశాల సంబంధాలు మరింతగా మెరుగుపడాలని జర్మనీ ఛాన్సలర్‌తో చర్చల సందర్భంగా మోదీ ఆకాంక్షించారు. అంతర్జాతీయ అంశాలు తమ రెండు దేశాల సంబంధాలను ఎంతమాత్రం ప్రభావితం చేయలేవని చెప్పారు. ప్రతి విషయాన్ని ఉభయ దేశాల కోణంలోనే చూస్తామని పేర్కొనడం ద్వారా జర్మనీ అభినందనలు అందుకున్నారు. అంతకుముందు రాజధాని బెర్లిన్‌లోని ఫెడరల్ ఛాన్సలరీ వద్దకు చేరుకున్న మోదీకి ఒలాఫ్ ఘన స్వాగతం పలికారు. గత ఏడాది డిసెంబరులో దేశాధినేతగా బాధ్యతలు చేపట్టిన తరవాత ఒలాఫ్‌ను మోదీ కలవడం ఇదే ప్రథమం. అంతకుముందు ఆరో దఫా అంతర్ ప్రభుత్వ సంప్రదింపుల సమావేశానికి కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, విదేశాంగ మంత్రి జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్ హాజరయ్యారు. జర్మనీ విదేశాంగ మంత్రి అనలేనా బెయిర్ బాాక్‌తో జైశంకర్ సమావేశమై అనేక అంశాలపై సమీక్ష జరిపారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతోపాటు ఇండో - పసిఫిక్ ప్రాంతంలో పరిస్థితులపై చర్చించారు. తమ దేశంలో జరగనున్న జీ-7 సదస్సుకు మోదీని జర్మనీ అధినేత ఆహ్వానించారు.

అంతకుముందు పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్యం తదితర అంశాలపై ఉభయ దేశాలు సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. అటవీ విస్తీర్ణం పెంపులో సహకారానికి సంబంధించిన అవగాహనపై రెండు దేశాల పర్యావరణ మంత్రులు వర్చువల్ విధానంలో ఆమోదం తెలిపారు. 2030 నాటికి భారత్ సాధించాల్సిన పర్యావరణ లక్ష్యాలకు గాను రూ. 80 వేల కోట్ల సాయాన్ని అదనంగా అందజేయనున్నట్లు జర్మనీ ప్రకటించింది. ఈ మొత్తాల్లో 50 శాతం నిధులను పునరుత్పాదకత ఇంధనాలకు కేటాయిస్తారు. వ్యవసాయం, పర్యావరణం, ప్రకృతి వనరుల సుస్థిర నిర్వహణకు సంబంధించి సుమారు రూ.2412 కోట్ల రుణాలను భారత్‌కు అందించే ఒప్పందంపై ఉభయ దేశాలు సంతకాలు చేశాయి.


జర్మనీలో ప్రవాస భారతీయులతో ప్రధాని

మొదట బెర్లిన్ విమానాశ్రయానికి చేరుకున్న మోదీకి ఘన స్వాగతం లభించింది. పెద్దసంఖ్యలో అక్కడికి చేరుకున్న ప్రవాస భారతీయులు మోదీకి ఘన స్వాగతం పలికారు. అక్కడి బ్రాండెన్‌బర్గ్ గేటు వద్ద భారీస్థాయిలో స్వాగత ఏర్పాట్లు చేశారు. సంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ఇద్దరు చిన్నారులు మోదీ మనసు గెలుచుకున్నారు. అశుతోష్ అనే బాలుడు దేశభక్తి గీతాన్ని శ్రావ్యంగా ఆలపించి మోదీ ప్రశంసలు అందుకున్నాడు. మన్య అనే చిన్నారి బాలిక తాను గీసిన మోదీ చిత్రపటాన్ని బహూకరించింది. ఆ బాలికతో ఫొటో దిగిన మోదీ ఆమె చిత్రపటంపై ఆటోగ్రాఫ్ చేసి ఇచ్చారు.

పర్యటనలో భాగంగా డెన్మార్క్ లో అడుగుపెట్టిన మోదీకి రాజధాని కోపెన్ హగన్‌లో ఘన స్వాగతం లభించింది. ఆ దేశ ప్రధాని ఫ్రెడెరిక్సన్‌తో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా ఆమెతో అనేక ద్వైపాక్షిక, అంతర్జాతీయ అంశాలపై చర్చించారు. ఉభయ దేశాలు అనేక అంశాల్లో కలసి పని చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. వ్యాపారవేత్తల సమావేశంలో మాట్లాడిన మోదీ భారత్ అవకాశాల స్వర్గమని, దానిని వాడుకుని లబ్ధి పొందాలని సూచించారు. తమ దేశంలో కొనసాగుతున్న సంస్కరణలు హరిత సాంకేతికతలు, శీతల గిడ్డంగులు, షిప్పింగ్, పోర్టులు, శుద్ధ ఇంధనం వంటి రంగాల్లో పెట్టుబడులకు అవకాశాలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఆధునిక మౌలికవసతుల కల్పనకు ఉద్దేశించిన పీఎం-గతిశక్తి పథకం గురించి సోదాహరణంగా వివరించారు. సామాజిక మాధ్యమాల్లో ప్రచారంలో ఉన్న ఫియర్ ఆఫ్ మిస్సింగ్ అవుట్ (చేజారుతుందనే భయం) గురించి వివరించారు. గతంలోనూ ఉభయదేశాలు అనేక అంశాల్లో కలసి పనిచేశాయని గుర్తు చేశారు.



జర్మనీ ఛాన్సలర్ షోల్జ్, మోదీ

దీనిని మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. భారత్‌లోని సరళతర వ్యాపార విధానాలు వాణిజ్య సంస్థలకు ఎంతో ఉపయుక్తమని తెలిపారు. డానిష్ పరిశ్రమల సమాఖ్య నిర్వహించిన మరో సమావేశంలోనూ మోదీ ప్రసంగించారు. ఇందులో ఆ దేశ ప్రధాని, యువరాజు ఫెడెరిక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉభయ దేశాల హరిత వ్యూహ భాగస్వామ్యాన్ని సమీక్షించారు. ఇరుదేశాల బంధం మరింత బలపడాల్సి ఉందన్నారు.

అంతకుముందు ఆ దేశ ప్రధానితో జరిగిన సమావేశంలో అనేక ద్వైపాక్షిక అంశాలపై చర్చించారు. అంతర్జాతీయ అంశాలూ వారి మధ్య చర్చకు వచ్చాయి. ఇందులో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం అంశం అత్యంత కీలకమైనది. భారత్ - రష్యా బంధం కొత్తేమీ కాదని, ఇది అందరికీ తెలిసిన విషయమేనని, అంతమాత్రాన తాము రష్యాను సమర్థిస్తున్నట్లు, ఉక్రెయిన్‌కు దూరమైనట్లు భావించరాదని స్పష్టం చేశారు. ఉభయ దేశాలూ తమకు సన్నిహిత మిత్రదేశాలేనని పేర్కొన్నారు. యుద్ధం వల్ల ఎవరూ సాధించేది ఏమీ లేదని భారత్ భావిస్తోంది. మేము ఎప్పుడూ శాంతిపక్షమే. యుద్ధం వల్ల చమురు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఆహారం, ఎరువుల కొరత ఏర్పడుతోంది. దీని ప్రభావం ఏ ఒక్క దేశానికో పరిమితం కాదు. యావత్ అంతర్జాతీయ సమాజం ఎంతో కొంత ప్రభావితం కాక తప్పదు. అందువల్ల సమస్యలను ఇరుదేశాలు చర్చల ద్వారా పరిష్కరించుకోవాలన్నదే భారత విధానమని ఈ సందర్భంగా వివరించారు. మోదీ వాదనను డెన్మార్క్ ప్రధాని శ్రద్ధగా ఆలకించడం

## యూరప్ - నాడు, నేడు

భారత్-యూరోపియన్ యూనియన్ మధ్య సంబంధాలు ఇప్పటివి కాదు. నిజానికి ఆ సంబంధాలలో కొన్ని ఎగుడు దిగుళ్లు ఉన్నాయి. నెహ్రూ ప్రధానిగా ఉండగానే 1960లో యూనియన్ ఏర్పాటుకు బీజం పడింది. దీనిని ఆయన కేపిటలిస్ట్ క్లబ్‌గా భావించారు. 1957 నాటి యూరోపియన్ ఎకనమిక్ కమ్యూనిటి విషయంలో కూడా నెహ్రూ వలస సంస్కృతి ఉందనే అనుకున్నారు. రోమ్ ఒప్పందం ప్రకారం ఆ కమ్యూనిటి ఆవిర్భవించింది. అయితే టిటో, నాజర్‌లతో కలసి అలీనోద్యమానికి ప్రథమ ప్రధాని శ్రీకారం చుట్టారు. కానీ ఈ వ్యవస్థల ప్రస్థానం ఏమిటి అనేది ఇవాల్టి రాజకీయ చరిత్రకారులు విశ్లేషించవలసి ఉంటుంది. అలీనోద్యమం చరిత్ర పుటల నుంచి అదృశ్యమైపోయింది. కానీ యూరోపియన్ ఎకనమిక్ కమ్యూనిటి మాత్రం దినదినాభివృద్ధి సాధించింది. అదే ఈ రోజు యూరోపియన్ యూనియన్‌గా ప్రపంచం ముందు నిలిచింది. ఇది కూడా ఒడిదుడుకులను ఎదుర్కొంటూనే ఉంది. నెహ్రూ ఉద్దేశం ప్రకారం భారత ఆర్థిక వ్యవస్థకూ, విదేశాంగ విధానంతోను యూరోపియన్ యూనియన్‌కు సరిపడదు. ఆ క్రమంలోనే భారత విదేశాంగ విధానం రెండు దేశాల చుట్టూ ప్రధానంగా కేంద్రీకృతం కావలసి వచ్చింది. ఒకటి పొరుగున ఉన్న పాకిస్తాన్‌తో సంబంధాలు. ఇవి పూర్తిగా వ్యతిరేక దిశలో నడిచాయి. మరొక దేశం సోవియెట్ రష్యా. ఆ దేశంతో మన సంబంధాలు ఎంతో ఫలవంతంగా సాగాయి. కశ్మీర్ విషయంలో సోవియెట్ రష్యా భారత్‌కు చాలా మేలు చేసింది. రష్యా నుంచి భారత్‌కు రక్షణ సామగ్రి దిగుమతి అయ్యేది. భారత విదేశాంగ విధానం వరకు పెద్ద పరిణామం అసలు నెహ్రూ విదేశాంగ విధానాన్ని బీజేపీ నుంచి వచ్చిన నరేంద్ర మోదీ అమలు చేయడం లేదు. నేటి ఐరోపా దేశాలు భారత్ సౌభ్రాత్రానికి అవసరమని మోదీ చెబుతున్నారు. ★

విశేషం. పర్యావరణానికి సంబంధించి భారత వైఖరిని మోదీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఇతర దేశాలతో పోల్చుకుంటే పర్యావరణానికి భారత్ కలిగిస్తున్న హాని ఎంతో తక్కువని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సహజ సిద్ధ వాతావరణాన్ని పరిరక్షించుకునేందుకు 2070 నాటికి నెట్ జీరో ఉద్గారాల స్థాయిని చేరుకునేందుకు భారత్ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. వస్తువులను ఒక్కసారి వాడి చెత్తలోకి విసిరే ధోరణికి స్వస్తి పలకాలన్నారు. పర్యావరణ అనుకూల జీవనశైలిని ప్రతి ఒక్కరూ అలవరచుకోవలని కోరారు. అంతకుముందు ప్రవాస భారతీయుల సమావేశంలోనూ మోదీ మాట్లాడారు. ప్రవాస భారతీయులు దేశ ప్రతిష్టను ఇనుమడింప చేయలని కోరారు. వారిని చూసి తాను గర్విస్తున్నా నన్నారు. డెన్మార్క్ పర్యటనలో భాగంగా భారత్ – నార్డిక్ సదస్సులో మోదీ పాల్గొన్నారు. సదస్సు సందర్భంగా డెన్మార్క్, నార్వే, ఫిన్లాండ్, స్వీడన్ దేశాధినేతలతో భేటీ అయ్యారు. వారితో ద్వైపాక్షిక, అంతర్జాతీయ అంశాలపై చర్చలు జరిపారు. 2018లో జరిగిన తొలి భారత–నార్డిక్ సదస్సులో తీసుకున్న నిర్ణయాల అమలు తీరును ఈ సందర్భంగా మోదీ వారితో సమీక్షించారు. భారత్‌తో ఈ దేశాలు మరింత బలపడాల్సిన అవశ్యకత ఉందని పేర్కొన్నారు.

అంతకుముందు బెర్లిన్ నుంచి కోపెన్‌హగన్ చేరకున్న మోదీకి ఘన స్వాగతం లభించింది. ప్రధాని మెట్ ఫ్రెడెరిక్సన్ స్వయంగా విమానాశ్రయానికి వచ్చి మోదీని సాదరంగా స్వాగతించడం విశేషం. తన అధికార నివాసం 'మ్యారియన్ బోగ్'లో ఆయనకు ఆతిథ్యమిచ్చారు. మ్యారియన్ బోగ్‌ను 18వ శతాబ్దంలో నిర్మించారు. ఎత్తయిన ప్రదేశంలో, చుట్టూ విశాలమైన పచ్చిక మైదానాలు, జలాశయాలు, ఎత్తైన చెట్లతో ఆహ్లాదకరంగా ఉంటుంది. చర్చల అనంతరం ఇరు దేశాల అధినేతలు ఆ పరిసరాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మోదీ బహుకరించిన రామదర్బార్ పెయింటింగ్‌ను తన అధికారిక నివాసంలో ఫ్రెడెరిక్సన్ ప్రత్యేకంగా అలంకరించారు.

మూడు రోజుల యూరప్ పర్యటనలో భాగంగా మోదీ చివరిగా ఫ్రాన్స్ సందర్శించారు. యూరోపియన్ యూనియన్‌లో ఫ్రాన్స్ కీలకదేశం. ఐరాస భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం గల దేశం. భద్రతామండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వానికి సంబంధించి బేషరతుగా మద్దతు ప్రకటించింది. తొలి నుంచీ ప్యారిస్‌తో న్యూఢిల్లీ సంబంధాలు సజావుగానే ఉన్నాయి. తాజాగా ఫ్రాన్స్ నుంచి రఫేల్ యుద్ధ విమానాలను భారత్ దిగుమతి చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఫ్రాన్స్ అధ్యక్షుడిగా మెక్రాన్ ఇటీవల రెండోసారి ఎన్నికైన అనంతరం ఆయనతో



డెన్మార్క్ రాణి, మోదీ

మోదీ భేటీ కావడం ఇదే తొలిసారి. రెండోసారి ఇమ్మాన్యుయల్ మెక్రాన్ అధ్యక్షుడైన సందర్భంగా మోదీ ఆయనను అభినందించారు. ఉభయ దేశాల అధినేతలు అనేక ద్వైపాక్షిక, అంతర్జాతీయ అంశాలపై సమీక్ష జరిపారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించి భారత్ వైఖరిని, పరిమితులను మోదీ సోదాహరణంగా వివరించారు. పూర్వ సోవియట్ యూనియన్ నుంచి విడిపోయిన తరవాత ఉక్రెయిన్‌తో తమకు సన్నిహిత సంబంధాలున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాను ఫ్రాన్స్ తప్పుపట్టిన సంగతి తెలిసిందే. అదే సమయంలో ఉక్రెయిన్‌కు అన్నివిధాలా అండగా ఉన్న విషయం గమనార్హం. ఈ నేపథ్యంలో భారత్ పాత్ర గురించి మోదీ సవివరంగా ప్రస్తావించారు. యుద్ధం వల్ల ఆహార కొరత, ఎరువుల కొరత ఏర్పడుతుందని ఇది ఎవరికీ మంచిది కాదని అభిప్రాయపడ్డారు. ఇక యుద్ధాన్ని పక్కనపెడితే ఉభయ దేశాల మధ్య సంబంధాలు కొత్త పుంతలు తొక్కాల్సిన ఆవశ్యకత గురించి చర్చించారు. ఉభయ దేశాల సంబంధాలు ప్రపంచ శాంతికి, సుసంపన్నతకు బాటలు వేయాలని ఇరు దేశాల అధినేతుల ఆకాంక్షించారు. కరోనా సమయం లోనూ రఫేల్ యుద్ధ విమానాలను నిర్ణీత గడువులోగా అందించిన విషయాన్ని మెక్రాన్ వివరించారు. రక్షణ రంగంలో మరింత సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. ఆత్మనిర్భర్ కార్యక్రమం కింద భారత్ రక్షణ ఉత్పత్తుల తయారీ చేపట్టడం కీలకమైన ముందడుగుగా మోదీ పేర్కొన్నారు. ఆధునిక రక్షణ సాంకేతికతలతో పాటు అంతరిక్ష పరిశోధనలు, సముద్ర వాతావరణ ఆర్థికవ్యవస్థ, పౌర అణు కార్యక్రమం, సౌర విద్యుత్, రెండు దేశాల ప్రజల మధ్య సత్సంబంధాలు తదితర అంశాలపై మోదీ, మెక్రాన్ సుదీర్ఘంగా చర్చించారు. భారత్‌లో పర్యటించవలసిందిగా మెక్రాన్‌ను మోదీ ఆహ్వానించారు. ఫ్రాన్స్ అధ్యక్ష ఎన్నికల సందర్భంగా పుదుచ్చేరి ప్రాంతంలో ఇప్పటికీ ఓటింగ్ జరుగు తుంటుంది. ఇటీవల కూడా జరిగింది. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో శాంతి, సుస్థిరత సాధన ప్రయత్నాలను మరింత ముందుకు తీసుకువెళ్లాలని ఇరుదేశాల అధినేతలు నిర్ణయించుకున్నారు. ఇరుదేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత విస్తరించుకోవాలని అభిప్రాయపడ్డారు. భారత్ శాంతి, శ్రేయస్సుకు ఐరోపా భాగస్వామ్యం అత్యంత కీలకమని, అందువల్ల ఆయా దేశాలతో సత్సంబంధాలు తమకు అత్యంత ముఖ్యమని మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతం అంతర్జాతీయంగా అనేక సవాళ్లు ఎదురవుతున్నాయని, వీటిని సమష్టిగా అధిగమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారత్‌ది వసుధైక కుటుంబ భావన అని, ఇతరులను దెబ్బతీసి, నష్టపరచి ఎదగాలని ఎంతమాత్రం కోరుకోదని పేర్కొన్నారు. భారత్ ఏనాడూ తన స్వార్థం చూసుకోలేదని, సర్వమానవాళి హితానికే ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగిందని, మున్ముందు కూడా ఇదే పంథాలో సాగుతుందని స్పష్టం చేశారు. వాతావరణ మార్పులు, సుస్థిర ప్రగతి వంటి అంశాల్లో భారత్ తన వాణిని ఎప్పుడూ బలంగా వినిపిస్తుందని తెలిపారు. మన శ్రమ మన కోసం మాత్రమే కాదు, మన ప్రగతితో సర్వ మానవాళి శ్రేయస్సుతో ముడిపడి ఉందని మోదీ వివరించారు. అంతర్జాతీయంగా సంక్లిష్ట పరిస్థితులు నెలకొన్న కీలక తరుణంలో మోదీ యూరప్ పర్యటన విజయవంతమైంది. రష్యాకు భారత్ అనుకూలమన్న కొన్ని దేశాల భావనను పటాపంచలు చేశారు. రష్యాతో స్నేహం ఉన్నంత మాత్రాన ఉక్రెయిన్‌కు భారత్ వ్యతిరేకం కాదన్న విషయాన్ని అంతర్జాతీయ సమాజం గుర్తించాలంటూ భారత్ వాణిని బలంగా వినిపించారు. తద్వారా దేశ విదేశాల్లో ప్రజల అభిమానాన్ని, ఆదరణను, మన్ననలు అందుకున్నారు. అంతర్జాతీయంగా భారత ప్రతిష్టలను ఇనుమడింపజేశారు.

**వ్యాసకర్త: సీనియర్ జర్నలిస్ట్**




ఇప్పటిదాకా ప్రత్యేక సైనిక చర్య. ఇక నుంచీ పూర్తిస్థాయి యుద్ధం! ఉక్రెయిన్‌పై ఇదీ రష్యా రీతి! ఒకప్పుడు ఆ తూర్పు ఐరోపా ప్రాంతం సోవియట్ యూనియన్‌లో భాగమే. ఒకటీ రెండూ కాదు – దాదాపు ఏడు దశాబ్దాలు. ద్వీపకల్పంపైనే ఇప్పటికీ రెండు దేశాల మధ్యనా వివాదం, సంఘర్షణ. అదే ప్రదేశాన్ని మినహాయించినా, ఉక్రెయిన్‌లోనే అధిక జనసంఖ్య. మహిళలూ గణనీయంగానే. ఆ సరిహద్దు భూమిపైనే రష్యన్ పాలకుల కన్ను పడింది. అంతే. బాంబుల వర్షం కురిసింది. ఇదే మే 24కి మూడు నెలలవుతుంది.. భీకరం మొదలై. సమస్త ఉక్రెయిన్‌నీ వశం చేసుకోవాలన్న అగ్రదేశం ఏకైక కాంక్ష ఈనాటికీ కోటి మిన్నాగుల కాటును తలపిస్తోంది. రాజధాని కీవ్‌తో పాటు ఇతర నగరాలపైనా భయానక దాడులు ఎందరెందరి ఉసురునో క్షణాల్లో తీసేస్తున్నాయి. మృతుల్లో వనితలూ–పిల్లలూ అనేకులు. ఎంత దారుణ పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోయారో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ భార్య ఒలేనా (దేశ ప్రథమ మహిళ) వెల్లడిస్తుంటే అమెరికా అధ్యక్షుడైన జోబైడెన్ సతీమణి జిల్ కన్నీరు ఆగలేదు. అడ్డూ ఆపూ, హద్దూ పద్దూ లేని భయంకర బాంబుదాడులు బడి భవనాన్నీ ముక్కలు చేశాయంటే, అందులో గజగజలాడుతూ తలదాచుకున్న ఎంతోమంది సామాన్యుల శరీరాల్ని ఛిద్రం చేసేశాయంటే ఏమనాలి? ప్రాణభయంతో పరుగు పరుగున తరలివస్తున్న స్త్రీల వాహన శ్రేణి మీదా వరస దాడుల పరంపరలు సాగిపోయాయంటే ఇంకేమని చెప్పాలి? సరిగ్గా అదే స్థితి అవతలి వైపునా చోటు చేసుకుందంటే ఏమిటీ ఘోరకలి!

# ఆత్మరక్షణలో ఉక్రెయిన్ వనిత

యుద్ధంలో విజేతలెవరూ ఉండరు. అందరూ అన్ని విధాలా పరాజితులే. వాదం వివాదమై, వివాదమే జగడమై, జగడమే ఘర్షణై దురాగతాలపై జరగాల్సిన సమరం మనుషులే లక్ష్యంగా కొనసాగితే నరమేధమనే అనాలి. మాకుమ్మడిగా చంపేసుకుంటూ పోతే, ఎక్కడైనా శూన్యమే. రణం అన్నాక చేయడం, (శత్రువుల్ని) ఎదుర్కోవడం రెండూ ఉంటాయి. అందుకే ఉభయ పక్షాలు వేటి జాగ్రత్తల్లో అవి ఉంటుంటాయి. 'సమరం తర్వాత ఒప్పుకోవాల్సిన వాటిని ముందుగానే ఒప్పేసుకుంటే సరిపోదా'



జంధ్యాల శరత్‌బాబు
సీనియర్ జర్నలిస్ట్

అనుకోవచ్చు ఎవరైనా. జరగంది అదే మరి. పరిణామాలు దీనాతిదీన, హీనాతిహీన స్థితిగతులకు మూలమవుతాయని తెలిసినా తాపత్రయ దేశం ఊరుకోదు. వ్యవస్థలన్నీ ధ్వంసమైపోయినా, ఆవల ఏ పాపమూ తెలియని సగటు పౌరులు మృత్యురక్కసి కోరలకు బలైనా ఏమాత్రమూ పట్టించుకోదు. అన్నింటికన్నా హేయమైన చర్య–నిరాయుధ పడతుల మాన ప్రాణాల్ని ఆబగా కబళించడం. రష్యన్ బలగాలు ఉక్రెయిన్‌లో అవే దుష్కృత్యాలకు తెగబడ్డాయి. సర్వనాశనం, పెనువిషాదం. అమాయక పౌరుల ప్రాణ హరణంతో ఎవరు మాత్రం ఏం సాధించగలరని భారత ప్రధాని నరేంద్రమోదీ ప్రశ్నించడం వెనక నేపథ్యమిదే. ఏదో విధంగా పట్టు సాధించేందుకు రష్యా ఆఖరికి ప్రార్థనామందిరాలపై కూడా బాంబులు కురిపించింది. నివాస గృహాలు, ఆస్పత్రులు, ఇతర చోట్లా మారణకాండకు పాల్పడింది. ఇంకా ఇంకా పాల్పడుతూనే వస్తోంది. మహోగ్రవాదం కాదా ఇది? హింసోన్మాదం ఇంతకంటే వేరే ఉంటుందా? నాటికీ నేటికీ ప్రశ్నలే ఉన్నాయి కానీ సమాధానాలైతే లేవు, రావు. ఉన్నవి చాలవన్నట్లు, అసలు సిసలు అణ్వస్త్ర ప్రయోగ అనుమానమొకటి. జీవ, రసాయన ఆయుధ అంశమూ అంటుకుంటే–సామూహిక జన హననమే ఇక. యుద్ధ నేరాలన్నిటికీ రణక్షేత్రంలోనే బదులిచ్చి చూపుతామని ఉక్రెయిన్ తుది హెచ్చరికలు సరేసరి. ఈ అన్నింటి నట్టనడుమా మహిళల చావు కేకలు మొత్తం మానవ సమాజాన్నే నిగ్గదీస్తున్నాయి. మానవత ఏమైపోయిందంటూ అసంఖ్యాక ప్రశ్నలను సంధిస్తూనే ఉన్నాయి.

### ప్రథమ మహిళల ప్రధాన లక్ష్యం

రెండు దేశాల (ఉక్రెయిన్, అమెరికా) ప్రథమ మహిళలదీ ఒకే ప్రశ్న. నిరంతర దాడులతో తల్లడిల్లుతున్న ఉక్రెయిన్‌లో ఒలేనా ఇప్పుడు ఎక్కడుంటున్నారో తెలుసా? పిల్లలతో పాటు ఒక రహస్య ప్రదేశంలో. అమెరికా నుంచి జిల్ హఠాత్తుగా అక్కడికి ఏ రోజున వెళ్లారో చెప్పగలరా? అంతర్జాతీయ మాతృదినోత్సవాన. కదన భూమి ప్రాంతానికి చేరుకున్న ఆమె

అంతకుముందు స్లోవేకియాలో పర్యటించారు. అదే చోట ఆశ్రయం పొందుతున్న ఉక్రెయిన్ వనితలను కలుసుకుని ఎంతో సాదరంగా పలకరించారు. 'ఈ క్లిష్టకాలంలో ధైర్య సాహసాలతో నిలవండి. యుద్ధోన్మాదం ఎంతోకాలం సాగదు. యుద్ధ బీభత్సానికి, రష్యన్ల దుశ్చర్యకీ ముగింపు తప్పదు. ముందు మీలో భయాందోళన వీడితేనే మనసు కుదురుకుంటుంది' అంటూ వెన్ను తట్టారు. కొంతసేపటి తర్వాత నేరుగా ఉక్రెయిన్‌లోని పట్టణానికి చేరుకున్నారు. అక్కడే ఓ బడి తరగతి గదిలో ఒలేనాను కలుసుకున్నారు. 'ఎప్పుడైనా ఎక్కడైనా రణం క్రూరమైనదే. బాధిత కుటుంబాలు అందునా వనితలతో పాటు జాతినంతటినీ అది కకావికలం చేస్తుంది. దేశానికి మొదటి మహిళగా ప్రథమంగా మీరు ప్రజలందరికీ ఎనలేని భరోసానివ్వాలి. మనసారా అండగా నిలుద్దామనే వచ్చానిక్కడికి'-అంటూ సరికొత్త ఆశాదీపం వెలిగించారామె. ఆశించిందొకటే-సమరం ఆగిపోవాలి. సూచించిందీ ఒకటే-గుండె నుండి అధైర్యం వీడిపోవాలి. 'అమ్మకు మారు పేరు నాయకురాలు. ఇంట్లోనైనా అవతల అయినా నేతృత్వమంతా తనదే. మాతృదినోత్సవం మీకు, మీతో పాటు ఇతర దేశాలకు స్ఫూర్తి దీప్తి. అభినందిస్తున్నాము. ఇక్కడికి మీ అంతవారు వచ్చినందుకు హామీ ఇస్తున్నాను. మీరు చెప్పింది చేస్తానని, ధైర్యాన్ని నిలబెడతానని' అంటున్నపుడు ఒలేనాలో కృతజ్ఞత ఎంతగానో పెల్లుబికింది.

## హృదయ విదారకాలు

కష్టకాలం వచ్చిపడిందని చిన్నగా అనుకుంటారా ఎవరైనా? ఉక్రెయిన్ చిక్కుకుంది కష్టనష్టాల పెనుకడలిలో. అనేక ప్రాంతాల్లో బాంబుల మోత. క్షిపణులతో మెరుపుదాడులు, ఎడా పెడా పేలుళ్లే పేలుళ్లు. ఊళ్లకు ఊళ్లే రూపు మారిపోయాయి. ఎన్ని ప్రాణాలు గాలిలో కలిసిపోయాయో లెక్కే లేదు. ఎన్నెన్ని లక్షలమంది ప్రాణాలు అరచేత పట్టుకుని పరుగులు తీశారో గణనకు అందదు. స్త్రీలు, పిల్లలది మహా మహా నరకయాతన. ఎక్కడ ఎప్పుడు యుద్ధం దాపురించినా ప్రధానంగా ఆడవారికి, చిన్నారులకు ఎటువంటి హానీ తలపెట్టరాదన్నది నీతి. అన్ని రీతులనూ గాలికొదిలేసిన రష్యా సేనలు ఊరూ వాడా అంతటా స్త్రీలను చెరపడుతున్నాయి. మొండి బండరాయి వంటి కర్కశత్వంతో సకలాన్నీ హరాయించేస్తున్నాయి. ఒకచోట ఒక ముష్కరుడు మరీ బరితెగించాడు. బాలికను బంధించి పీడించటం పరాకాష్ఠకు చేరి 'నాకు పడక సుఖం ఇవ్వు. కాదు అన్నావా-నీ పని అంతే. ఇంకో ఇరవైమంది మా వాళ్లను పిలుచుకోస్తా. ఏం చేయకూడదో అదే చేసి చూపిస్తా' అని అదిలించి బెదిరించి చివరికి అన్నంత పనీ చేశాడు. జీవచ్ఛవంలా మారినా ఆ అమ్మాయి విషయమంతటినీ ట్వీట్ చేయడం సభ్య సమాజాన్నంతా తీవ్ర దిగ్భ్రాంతిలో ముంచెత్తింది. మరో పీడితురాలికి



కండకావరంతో రెచ్చిపోయిన కొంతమంది సైనికులు అమ్మాయిల సున్నిత శరీర భాగాలను ఇనుప కడ్డీలతో కాల్చారు. బాధితులు గోడుగోడున రోదిస్తుంటే, వికృతంగా నవ్వుతూ చిందులు వేసిన వాళ్లను ఏ పేరుతో పిలవాలో? ఇన్నిన్ని దారుణాలూ, మరణాలూ ఉక్రెయిన్ మహిళల్లో బడబాగ్నులు రేపుతున్నాయి.

యుద్ధ సైనికులతో ఎదురైన అనుభవం ఎంతైనా అమానుషం. ఆమె కళ్లముందే భర్తను కర్కోటకంగా కాల్చి చంపేశారు. ఆ వెంటనే ఆమెపై అత్యాచారానికి తెగబడ్డారు. నాలుగేళ్లయినా లేని కుమారుడు పక్క గదిలో ఏడుస్తుంటే.. ఆ ఘోర నేరం జరిగిపోయింది.. తుపాకులు చూపి బెదిరించటం, నోరు తెరిస్తే చంపిపడేస్తామని పీడించటం, హత్యాచారాలతో నానాటికీ పేట్రేగిపోవటం – దురంతాలు ఎన్నో బయటపడుతున్నాయి. కన్నబిడ్డ ఎదుటే తల్లిపై లైంగిక అకృత్యానికి పాల్పడిన ఉదంతాలూ వెల్లడవుతూ వస్తున్నాయి. కాల్పుల విరమణ నియమాలతో పాటే కనీస మానవతనూ ఉల్లంఘిస్తున్న రష్యన్ సైనికులు చరిత్రహీనులుగా మిగిలిపోవాల్సిందే! అరాచకాలు ఒక్కొక్కటిగా వినవస్తుంటే... మనసున్న ఏ మనిషికైనా రక్తం లోలోపల మరిగిపోక తప్పదంతే.

## నిలువరించి... ప్రతిఘటించి...

ఉక్రెయిన్ మహిళా ఎంపీ ఒకరు ఇంకొన్ని దారుణాల గుట్టు రట్టు చేశారు. పిల్లలు, బాలికలు, యువతులు, గృహిణులు, వృద్ధులు అనేకమందిని సైనిక రూపాల్లోని రాక్షసులు చిత్రహింసలు పెట్టారని ఆమె చెబుతుంటే; వివరాలు వెల్లడిస్తుంటే నిర్ఘాంత పోవడం ఇతరుల వంతయింది. కండకావరంతో రెచ్చిపోయిన కొంతమంది సైనికులు అమ్మాయిల సున్నిత శరీర భాగాలను ఇనుప కడ్డీలతో కాల్చారు. బాధితులు గోడుగోడున రోదిస్తుంటే, వికృతంగా నవ్వుతూ చిందులు వేసిన వాళ్లను ఏ పేరుతో పిలవాలో? ఇన్నిన్ని దారుణాలూ, మరణాలూ ఉక్రెయిన్ మహిళల్లో బడబాగ్నులు రేపుతున్నాయి. చాలామంది ఆత్మరక్షణతో పాటు దేశభద్రతకు ఆయుధాలు పట్టారు, ఇంకా చేత పడుతున్నారు. ఎటువంటి పరిస్థితులు తలెత్తినా సాహసోపేతంగా బరిలోకి దిగుతామంటూ తుపాకులు కాల్చడంలో శిక్షణ తీసుకుంటున్నారు. అవమానాలు, పేలుళ్ల బాంబులకు, నిప్పుల క్షిపణులకు అణువైనా చలించని ఒక మధ్య వయస్కురాలు ఉక్రెయిన్ పోర్ట్ సిటీలో కొంతమంది రష్యన్ సైనికులను నిలువునా వణికించింది. ఆ సాయుధులు అటుగా వెళుతుంటే ఉన్న పళంగా నిలువరించింది. సిగ్గూ శరం లేని ఆక్రమణదారులంటూ ఆసాంతం కడిగి పారేసింది. 'ఇది మా దేశం. ఎవరు మీరంతా? ఇక్కడికి ఎందుకు వచ్చారో ముందు చెప్పండి. చెబితే తప్ప కదలనివ్వను. యుద్ధోన్మాదులు మీరు, మీ తుపాకులు! ఏం చేయాలని వచ్చారిక్కడికి? నోరు మూసుకుని వెళ్లిపోండి?' అంటూ కళ్లతో నిప్పులు కురిపించింది. అంతటి నోటి ధాటికి, వనితాశక్తికి దిమ్మ తిరిగిపోయి శత్రు సైనికులు అక్కడినుంచి జారుకున్నారు. శాంతమైనా, క్రోధమైనా స్త్రీ మూర్తిలోనే! అనుగ్రహిస్తే వెన్నెల. ఆగ్రహించిదంటే – అగ్నిజ్వాల.

## దీటైన గుణపాఠం ఇదీ

ఇంకో మహిళ కథనం మహాసాహసోపేత ప్రవృత్తికి నిదర్శనం. పేరు యెరోస్లవా. హైజంప్‌లో అంతర్జాతీయ క్రీడాకారిణి. బెల్‌గ్రేడ్‌లో ఏర్పాటైన ప్రపంచ అథ్లెటిక్స్‌కు వెళ్లాలని పట్టుదల. ఈలోగా తన ఉక్రెయిన్ పట్టణాన్ని బాంబు దాడులు, తూటాల వర్షం తాకాయి. ఇంటా బయటా ఎటువంటి రక్షణా లేని వాతావరణం. అలా అని చేతులు ముడుచుకు కూర్చోలేదు ఆ సాహసి. ఇంటి బయటికొచ్చింది. వీధిలోకి చేరింది. దారిలో రక్షణ బంకర్లలో తల దాచుకుంది. నానా విధాలుగా అనేక రూపాలుగా కిలోమీటర్ల మేర ప్రయాణించి గమ్యం చేరుకుంది. ఆశ్రయాన్ని సాధించుకుంది. ఆమెకి స్వర్ణ పతకం! ఇలా వనితలెందరో. యుద్ధం ఎలా చేయాలో తెలుసు. ఎదురైన శత్రుమూకల్ని ఏ విధంగా ఎదుర్కోవాలో అంతకంటే బాగా తెలుసు వారికి. తమను తాము కాపాడుకుంటారు. తమ వారినీ కాపాడుకోగలరు. యుద్ధ నీతి తెలిసినవారు కనుకే వీర నారీమణులయ్యారు. ఆ తీరును నేర్పించి కాంతి కిరణాలవుతున్నారు. రష్యా యుద్ధకాంక్ష పర్యవసానం ఏ తీరున ఉన్నా; నీతి రీతీ నేర్పుతున్నారు ఉక్రెనియన్లు. అన్నింటినీ అతిక్రమించి హింసకీ ధ్వంసానికీ వెంపర్లాడే 'అగ్ర' సైనికులు చిట్ట చివరికి ఏమవుతారన్నది కాల పరిణామమే నిర్ణయిస్తుంది. యుద్ధం పేరుతోనో మరో విధంగానో స్త్రీ మూర్తులను చెరపట్టే వ్యక్తులకు నిష్కృతి లేదు, భవిష్యత్తు అసలే ఉండదు. తప్పనిసరై దండెత్తామంటున్న రష్యా తన సైనికుల యుద్ధ అకృత్యాలకు ఏమని బదులిస్తుందో? ఎటువంటి ప్రమేయమూ లేని మహిళలు, బాలల మీద తుపాకులు ఎక్కుపెట్టి అదే యుద్ధ నీతి అంటే కుదరదు. క్రూరమృగాలకన్నా హీనంగా హత్యాచారాలకు పాల్పడి 'ఇదే మా రీతి' అని చెప్తే ఏ ఇతర దేశమూ సహించదు, భరించదు. ఇప్పటి యుద్ధకాండలో రష్యన్ పాలకులు నేర్చుకు తీరాల్సిన గుణపాఠం ఇదే! ★

# జ్ఞాన్‌వాపి మసీదులో

పవిత్ర కాశీ విశ్వనాథ మందిరం పక్కనే ఉన్న జ్ఞానవాపి మసీదు ఒక్కసారిగా వార్తల్లోకి వచ్చింది. ముస్లిం దురాక్రమణదారులు కూల్చేసిన విశ్వేశ్వరాలయం మీద నిర్మించిన మసీదు ప్రాంతాన్ని హిందువులకు అప్పగించాలని దాఖలైన వ్యాజ్యంలో భాగంగా సర్వే చేయాలని న్యాయస్థానం ఆదేశిస్తే, మసీదు కమిటీ ఈ సర్వేను అడ్డుకుంటోంది. మరోవైపు మసీదు పశ్చిమ గోడ వెలుపల శృంగార గౌరీమాత విగ్రహానికి నిత్యపూజలకు అనుమతించాలని హిందువులు కోరుతున్నారు.

జ్ఞాన్‌వాపి సంస్కృత పదం. అర్థం జ్ఞానపు బావి. మరి ఈ పేరుతో మసీదు ఏమిటి? పైగా ఆ మసీదు గోడల మీద హిందూ ఆలయ ఆనవాళ్లు కనిస్తాయి. ఔరంగజేబు కాలంలో విశ్వనాథుని ఆలయాన్ని కూల్చేసినప్పుడు అర్చకులు అసలు జ్యోతిర్లింగాన్ని ఇక్కడి జ్ఞానపుబావిలో దాచారని చరిత్ర చెబుతోంది. ఈ వివాదం మీదే ఇప్పుడు దేశ ప్రజల దృష్టి నిమగ్నమైంది. వాస్తవానికి ఈ సమస్య కొత్తదేమీ కాదు. హిందువులు పరమ పవిత్రంగా భావించే గొప్ప ఆధ్యాత్మిక క్షేత్రానికి జరిగిన అవమానాన్ని సరిదిద్దాలని శతాబ్దాలుగా పోరాటాం సాగుతూనే ఉంది. 1669లో దురాక్రమణ దారుడైన మొఘలు చక్రవర్తి ఔరంగజేబ్ కాశీ విశ్వనాథుని అసలు ఆలయాన్ని కూల్చి అక్కడ మసీదు కట్టించాడు. దీన్నే జ్ఞాన్‌వాపి మసీదు అంటున్నారు. దీన్ని తమకు తిరిగి అప్పగించాలని శతాబ్దాలుగా హిందువులు కోరుతూనే ఉన్నారు.

**సర్వేకు ఆదేశాలతో కదలిక**

ప్రస్తుతం జ్ఞాన్‌వాపి మసీదు ఉన్న స్థలంలోని పురాతన ఆలయాన్ని పునరుద్ధరించడానికి వారణాసి జిల్లా కోర్టులో 1991లో అసలు దావా దాఖలైంది. ఈ మసీదు ప్రాంగణమంతా ఆలయానికే చెందు తుందని న్యాయవాది విజయ్ శంకర్ రస్తోగి వారణాసి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రెండు వేల ఏళ్లుగా అక్కడ ఆలయం ఆనవాళ్లు ఉన్నాయని, ఔరంగజేబ్ ఆలయాన్ని ధ్వంసం చేసి, మసీదుగా మార్చారని, వివాదాస్పద మసీదు వక్ఫ్ ఆస్తి కాదని వాదించారు. 2011 ఏప్రిల్‌లో ఈ పిటిషన్‌పై స్పందించిన న్యాయస్థానం ప్రస్తుతం కాశీ విశ్వనాథ్ ఆలయంతో పాటు జ్ఞాన్‌వాపి మసీదు ఉన్న స్థలాన్ని సర్వే చేయడానికి భారత పురావస్తు శాఖకు అనుమతి ఇచ్చింది. సర్వేకు అయ్యే ఖర్చును భరించాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. ముస్లిం సమాజానికి చెందిన ఇద్దరు సభ్యులతో కూడిన ఐదుగురు సభ్యుల కమిటీతో ఈ సర్వే చేయించాలని కోర్టు సూచించింది. ఈ ఆదేశాలను సవాలు చేస్తూ అంజుమన్ ఇంతేజామియా మసీదు కమిటీ (జ్ఞాన్‌వాపి) దాఖలు చేసిన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు ఈ ఏడాది ఏప్రిల్ 21న తోసిపుచ్చింది.

ఈ విషయంపై 2021, ఆగస్టులో ఐదుగురు మహిళలు వారణాసి జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జ్ఞాన్‌వాపి మసీదు పరిసరాల్లో మా శృంగార గౌరీ, వినాయక, హనుమాన్ దేవాలయాలకు వెళ్లేందుకు అనుమతించాలని వీరు కోరారు. ఆ దేవాలయాల్లోని విగ్రహాలను జ్ఞాన్‌వాపి మసీదు కమిటీ ధ్వంసం చేయకుండా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం పరిరక్షించేలా ఆదేశాలు జారీచేయాలని ఆ ఐదుగురు మహిళలూ పిటిషన్‌లో కోరారు. వివాదాస్పద స్థలంలో సర్వేకు కోర్టు అనుమతి ఇవ్వడంతో హిందువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**సర్వేకు అడ్డంకులు**


కోర్టు ఆదేశాలతో సర్వే నిర్వహించడానికి వచ్చిన కోర్టు కమిషనర్ అజయ్ కుమార్ మిశ్ర బృందాన్ని ముస్లింలు అడ్డుకున్నారు. రెండు గంటలపాటు వేచి ఉన్నప్పటికీ వారు సర్వేను, వీడియో చిత్రీకరణను చేపట్టలేకపోయారు. లోపలికి వెళ్లకుండా మసీదులో ఉన్న ముస్లింలు అడ్డుకున్నారని, అందువల్ల కోర్టు ఆదేశించిన విధంగా సర్వే, వీడియో చిత్రీకరణ పూర్తి చేయలేకపోయామని హిందువుల తరపు న్యాయవాది విష్ణు జైన్ తెలిపారు. జిల్లా అధికారులు సహకరించ లేదని ఆరోపించారు. వరుసగా రెండు రోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగింది.

హిందువులకు పరమ పవిత్ర పుణ్యక్షేత్రం కాశీ. గంగానది ఒడ్డున ఉన్న ఈ నగరానికి అత్యంత ప్రాచీన చరిత్ర ఉంది. సాక్షాత్తు పరమశివుడే ఈ మహానగరాన్ని నిర్మించాడని భక్తుల విశ్వాసం. ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటైన విశ్వేశ్వర లింగం, అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన విశాలక్షి మందిరం ఇక్కడే ఉన్నాయి. చరిత్రకు అందిన వివరాల ప్రకారం 5,000 సంవత్సరాల ఆధ్యాత్మిక, విద్యా, సాంస్కృతిక కేంద్రంగా ప్రసిద్ధి పొందిన నగరమిది. వ్యాసుడు, ఆదిశంకరుడు, గౌతమ బుద్ధుడు, తులసీదాసు, కబీర్‌దాసు నడయాడిన పవిత్ర ధామం కాశీ. ప్రధాని నరేంద్ర మోది ప్రాతినిధ్యం వహిస్తున్న లోక్‌సభ స్థానం వారణాసి. ఇటీవల ప్రధాని మోదీ ప్రారంభించిన

## విముక్తి కోసం పోరాటం

వేలాది సంత్సరాలుగా పూజలు అందు కుంటున్న కాశీ విశ్వనాథుని ఆలయ ప్రాంగణం పక్కనే జ్ఞాన్‌వాపి మసీదు ఉంది. అసలు ఆలయం అదేనని చరిత్ర చెబుతోంది. విదేశీ దురాక్రమణ దారులు శతాబ్దాలుగా కాశీక్షేత్రం మీద దాడులు చేస్తూనే ఉన్నారు. హిందువులు ఎప్పటికప్పుడూ రక్షించుకుంటూ వచ్చారు.

1194లో కుతుబుద్దీన్ ఐబక్ ఆదేశంతో కాశీ విశ్వనాథుని ఆలయంతో పాటు నగరంలోని సుమారు 1000 ఆలయాలను ధ్వంసం చేశాడు. 1211లో విశ్వనాథ ఆలయాన్ని పునర్నిర్మించినా ముస్లిం ఆక్రమణలో నగరం దాదాపు 3 శతాబ్దాల కాలం క్షీణావస్థను చవిచూసింది. ఫిరోజ్ షా తుగ్లక్ కాలంలో 1376లో వారణాశిలోని మరికొన్ని ఆలయాలను కూల్చేశారు. హుస్సేన్ షా షార్కి (1447-1458), సికిందర్ లోడి (1489-1517) పాలనలో మిగిలిన హిందూ ఆలయాలను పడగొట్టారు. అక్బర్ పాలన కాలం 1585లో రాజా తోడర్‌మల్ ఆలయాన్ని తిరిగి నిర్మించాడు.



జ్ఞానపుబావి



# ఏముంది?

కాశీ విశ్వనాథ్ కారిడార్‌తో ఈ పవిత్ర క్షేత్రానికి భక్తుల రాక మరింతగా పెరిగింది. అయోధ్యలో రామజన్మభూమితో పాటు కాశి, మధురల విముక్తి కోసం విశ్వహిందూ పరిషత్ పోరాడుతూ వచ్చింది. సుప్రీం కోర్టు తన తీర్పు ద్వారా ఆయోధ్యను హిందువులకు అప్పగించడంతో భవ్య రామ మందిర నిర్మాణం సాకారమవుతోంది. అయోధ్య తరహాలో కాశీలోని జ్ఞాన్‌వాపి సమస్యకు కూడా రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది వీహెచ్‌పీ. రామ మందిరం తర్వాత జ్ఞాన్‌వాపి అంశాన్ని నిశితంగా పరిశీలిస్తు న్నామని ఆ సంస్థ జాతీయ అధికార ప్రతినిధి విజయ్ శంకర్ తివారీ తెలిపారు. 'జ్ఞాన్‌వాపి' అనే పేరు సనాతన సంప్రదాయాన్ని సూచిస్తుందని, వివాదాస్పద కట్టడం గోడలపై హిందూ చిహ్నాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. నిజానికి జ్ఞాన్‌వాపి మసీదులో ఏం ఉన్నదో చిదంబర రహస్యం. ★

ప్రస్తుత వివాదానికి ఔరంగజేబ్ పాలనలో అంకురార్పణ జరిగింది. 1669లో ఔరంగజేబ్ కాశిలోని అసలైన విశ్వనాథ ఆలయాన్ని పడగొట్టించి, ఆ శిథిలాల మీద మసీదు నిర్మించాడు. ప్రస్తుత మసీదు గోడలను గమనిస్తే ఇది హిందూ ఆలయం అని స్పష్టంగా తెలుస్తుంది. ఈ ఆలయంలోనే జ్ఞాన్‌వాపి (జ్ఞానపుబావి) పేరుతో పిలిచే చిన్న బావి ఉంది. విశ్వనాథ క్షేత్రం మీద దాడి జరిగినప్పుడు ఇక్కడి ప్రధాన పూజారి దురాక్రమదారుల బారిన పడకుండా రక్షించేందుకు జ్యోతిర్లింగాన్ని ఈ బావిలో పడేశారని అంటారు.

ఆయన కూడా జ్ఞాన్‌వాపిలో దూకేశారు. మరాఠా పాలకుడు మల్హార్‌రావు హోల్కర్ (1693-1766) మసీదును కూల్చివేసి ఆలయాన్ని పునర్నిర్మించాలని ప్రయత్నించినా సాధ్యం కాలేదు. అయితే 1780లో అహల్యాబాయి హోల్కర్ మసీదు ప్రక్కనే ఉన్న ప్రస్తుత కాశీ విశ్వనాథ్ ఆలయాన్ని నిర్మించారు. 1833-1840లో జ్ఞాన్‌వాపి సరిహద్దు, ఘాట్లు, ఇతర దేవాలయాలను నిర్మించారు. జ్ఞాన్‌వాపి మసీదు నిర్మించిన తరువాత కూడా, పూర్వపు ఆలయ అవశేషాలు పునాది, స్తంభాలను స్పష్టంగా చూడవచ్చు. ★

**క్రాంతి,** సీనియర్ జర్నలిస్ట్

లౌడ్ స్పీకర్ల వ్యవహారం మహారాష్ట్రనే కాదు, దేశాన్ని కూడా కుదిపేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలు పాటించకపోతే మసీదుల ముందు హనుమాన్ చాలీసా పఠిస్తామని మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన (ఎంఎన్ఎస్) అధ్యక్షుడు రాజ్ ఠాక్రే హెచ్చరికతో ఇది సాధ్యమైంది. మసీద్‌ల లౌడ్‌స్పీకర్ల నుంచి అజాన్ వినిపిస్తే, ప్రతిగా హనుమాన్ చాలీసా వినిపిస్తాం.. ఇదే రాజ్ ఠాక్రే హెచ్చరిక. ఇందుకు మే 4వరకు గడువు విధించారు. ఆ తేదీ దాటాక మసీదుల మీద లౌడ్ స్పీకర్లు శబ్దిస్తే హనుమాన్ చాలీసా పఠించడం తథ్యమని మహావికాస్ అఘాడీ సర్కారుకు రాజ్ అల్టిమేటం జారీ చేశారు.తమకు నమాజ్‌ను వ్యతిరేకించే ఉద్దేశం, అల్లర్లు తెచ్చే ఉద్దేశం లేవనీ, ఈద్ మే 3 పండుగను చేసుకోవడానికి అభ్యంతరం లేదని, వారి సంబరాలను చెడగొట్టడం ఇష్టంలేదని హుందాగానే ఆయన తెలిపారు. ఆ డిమాండ్లను నెరవేర్చకుంటే రెట్టింపు శక్తితో హనుమాన్ చాలీసా పఠిస్తామని చెప్పారాయన.

రాజ్ ప్రకటనతో మహారాష్ట్ర ప్రభుత్వం కొత్త ఎత్తు వేసింది. మే 2వ తేదీన ఔరంగాబాద్‌లో ఆయన జరిపిన భారీ సభలో విద్వేషపూరిత ప్రసంగాలు చేశారన్న ఆరోపణలతో కేసు నమోదు చేశారు. దీంతో పాటు 14 ఏళ్ల నాటి ఒక కేసులో ఆయనపై నాన్-బెయిల్‌బుల్ వారెంట్ సైతం జారీ చేశారు. రాజ్‌ను బీజేపీ వెనుకుండి నడిపిస్తోందని శివసేన ఆరోపణ. రాష్ట్రంలో రాజకీయ అస్థిరతే కమలనాథులు లక్ష్యమని శివసేన మండిపడింది. రాజ్ ఠాక్రేపై అవసరమైతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మహారాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించింది. రాజ్‌ను అరెస్టు చేసే సాహసం చేయకున్నా, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 250 నుంచి 260 మంది ఎమ్ఎన్ఎస్ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి

# రారెత్తిన లౌడ్‌స్పీకర్లు



తీసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ బాధ్యత పోలీసులదే.. ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకో కూడదుఅని డీజీపీ తనవంతుగా ప్రకటన చేశారు.

మే 4 తరువాత హనుమాన్ చాలీసా వినిపిస్తామని రాజ్‌ఠాక్రే చేసిన హెచ్చరిక నేపథ్యంలో ఆ రోజున ముంబైతో పాటు పరిసర ప్రాంతాల్లోని చాలా మసీదులు అజాన్ సమయంలో లౌడ్‌స్పీకర్లను ఉపయోగించలేదు. పర్భాని, ఉస్మానాబాద్, హింగోలి, జాల్నా, నాందేడ్, నందుర్‌బార్, షిర్డీ, శ్రీరాంపూర్‌తో పాటు చాలా చోట్ల లౌడ్ స్పీకర్లు తొలగించారు, లేదా శబ్దాన్ని తగ్గించారు.

ముంబైలోని 1,140 మసీదుల్లో 135 మసీదులు బుధవారం ఉదయం 6 గంటల కంటే ముందే లౌడ్ స్పీకర్లను ఉపయోగించాయని మహారాష్ట్ర హోంశాఖ చెప్పింది. సుప్రీంకోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా వ్యవహరించిన సదరు 135 మసీదులపై తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది కూడా.

రాజ్ ఠాక్రే లౌడ్ స్పీకర్ల సమస్యను మతం నుంచి వేరు చేసి చూడమంటున్నారు. అయితే అనేక కోర్టులు వీటి వాడకం మీద ఇచ్చిన తీర్పులు, ఆదేశాలు పాటించమని మాత్రమే కోరుతున్నారు. లౌడ్ స్పీకర్ల సమస్య మసీదులకు సంబంధించినది మాత్రమే కాదు. అనేక హిందూ దేవాలయాలు కూడా వాడుతున్నాయి. వాటి కారణంగా విద్యార్థులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాజ్ వాదిస్తున్నారు. సుప్రీం కోర్టు 45 నుంచి 55 డెసిబుల్స్ వరకూ అనుమతించిందని గుర్తు చేశారు. రాజ్‌ఠాక్రే ప్రభావం మహారాష్ట్రలో ఏమాత్రం ఉందో స్పష్టంగా తెలియకున్నా ఆయన లౌడ్ స్పీకర్ల వ్యవహారంలో ఆయన హెచ్చరికలు మాత్రం బాగానే పని చేశాయి. ఉత్తరప్రదేశ్ తదితర ప్రాంతాలలో కూడా లౌడ్ స్పీకర్ల వినియోగం అమాంతం తగ్గి పోయింది. అజాన్ కోసం లౌడ్ స్పీకర్లు వాడాలని ఇస్లాంలో ఎక్కడా లేకున్నా, ఈ విషయంలో మొండిగా వ్యవహరించిన వర్గాలు ఇప్పుడు ఆలోచనలో పడ్డాయని చెప్పవచ్చు. మరీ అరిచి చెప్పక్కరలేకుండానే చాలా లౌడ్ స్పీకర్లు మౌనం దాల్చడం మంచి సంకేతమే. ★

సుజాత గోపగోని, 6302164068

# పసలేని పర్యటన!

**కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన పట్ల విమర్శలు వ్యక్తమయ్యాయి. ఏదో ముందస్తుగా రూపొందించుకున్న ప్రణాళిక ప్రకారం ఓ బహిరంగ సభలో పాల్గొనడం, ఓ ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడం, తన రాకకు సంబంధించి నిరసనల్లో పాల్గొన్న కొందరు విద్యార్థి నేతలను జైల్లో పరామర్శించడం మినహా.. మరే అంశంపైనా స్పందించలేదు, మాట్లాడలేదు. తన పర్యటనను మమ అనిపించారంతే. ఓ జాతీయ పార్టీ అగ్రనేత రాష్ట్రంలో తాజా పరిణామాలను, రాజకీయ వ్యవహారాలను, శాంతిభద్రతల సమస్యలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి కదా అన్న ప్రశ్నలు రాజకీయ నిపుణులు లేవనెత్తుతున్నారు.**



ఈ నెల 6, 7 తేదీల్లో రాహుల్‌గాంధీ తెలంగాణలో పర్యటించారు. 6న వరంగల్‌లో నిర్వహించిన రైతు సంఘర్షణ సభలో పాల్గొన్నారు. అధికార టీఆర్ఎస్‌ను విమర్శించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ సభలో సొంతపార్టీని గాడిలో పెట్టాలన్న ఆత్రుత రాహుల్ గాంధీ ప్రసంగంలో ప్రస్ఫుటించింది. టీఆర్ఎస్‌తో ఎవరూ టచ్‌లో ఉండొద్దని, కేసీఆర్‌తో ఎవరు సంబంధాలు పెట్టుకున్నా తీవ్ర చర్యలు తీసుకుంటామని రాహుల్ హెచ్చరికలు జారీచేశారు. అలాగే, క్షేత్రస్థాయిలో పనిచేసిన వాళ్లకే టికెట్లు ఇస్తామని ప్రకటించారు. ఇక, కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్‌ను వరంగల్ సభా వేదిక మీది నుంచి రాహుల్ గాంధీ ప్రకటించారు. ఇదంతా సొంతపార్టీని గాడిలో పెట్టుకునే ఉద్దేశమే అని పరిశీలకులు అంచనా వేశారు. అయితే, అంతకుముందు ఎయిర్ పోర్టులో దిగిన తర్వాత ముఖ్యనేతలతో మాట్లాడిన రాహుల్ గాంధీ.. అసలు ఈ సభ ఉద్దేశం ఏంటి? సభలో ఏం మాట్లాడితే బాగుంటుందంటూ పిచ్చాపాటీగా మాట్లాడిన వీడియో కూడా వైరల్ అయింది. దానిపైనా ఇతర పార్టీల నేతలు రాహుల్‌గాంధీపై విమర్శలు ఎక్కుపెట్టారు.


వరంగల్ సభ మరుసటి రోజు, అంటే 7న రాహుల్ గాంధీ హైదరాబాద్‌లో కాంగ్రెస్‌పార్టీ ముఖ్య నేతలతో భేటీ నిర్వహించిన అనంతరం చంచల్‌గూడ జైలులో ఉన్న ఎన్ఎస్‌యుఐ నేతలతో ములాఖత్ అయ్యారు. అదేరోజు ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులతో ముఖాముఖి కోసం రాహుల్‌గాంధీ ప్రయత్నించారు.

రాహుల్ తరపున తెలంగాణ కాంగ్రెస్ నేతలు పలుమార్లు ఉస్మానియా యూనివర్సిటీ వీసీని అనుమతి కోరారు. కానీ, వీసీ ససేమిరా అన్నారు. ఓయూలో రాహుల్ ముఖా ముఖికి అనుమతించాలంటూ హైకోర్టును కూడా ఆశ్రయించారు. అయితే, న్యాయస్థానం బంతిని ఓయూ వీసీ కోర్టులోకి విసిరింది. ఓయూ వీసీని సంప్రదించాలని సూచించింది. అయితే, ఆయన అనుమతి ఇవ్వలేదు. దీంతో, కాంగ్రెస్ పార్టీ నేతలు మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. రెండోసారి కూడా హైకోర్టు నిర్ణయాన్ని ఓయూ వీసీకే వదిలేసింది. ఇదే క్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, ఎన్ఎస్‌యూఐ నేతలు పలుమార్లు నిరసనలు తెలిపారు. ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నిరసనల్లో పాల్గొన్న ఎన్ఎస్‌యూఐ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. జైలుకు పంపించారు. తన సభ కోసం నిరసన తెలిపి జైలు కెళ్లిన ఎన్ఎస్‌యూఐ నేతలను రాహుల్‌గాంధీ పరామర్శించారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల ప్రకంపనలు సృష్టించిన పరువు హత్య ఉదంతంపై రాహుల్ గాంధీ తన పర్యటనలో ఎక్కడా కనీసం స్పందించకపోవడం సర్వత్రా విమర్శలకు తావిచ్చింది. ఒక రోజంతా హైదరాబాద్‌లోనే ఉండి.. ముఖ్యనేతలతో సమావేశాలు, జైల్లో ఉన్న విద్యార్థులతో ములాఖత్‌కు సమయం వెచ్చించిన రాహుల్.. పరువు హత్యపై నోరు మెదపకపోవడానికి పలు సమీకరణాలు ఉన్నాయన్నది రాజకీయ విశ్లేషకుల మాట.

రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటనకు సరిగ్గా రెండు రోజుల ముందు, ఈ నెల 4న హైదరాబాద్‌లో పరువు హత్య ప్రకంపనలు రేపింది. సరూర్‌నగర్‌లో నడిరోడ్డుపై పదుల సంఖ్యలో జనం చూస్తుండగానే ఓ యువకుడిపై కొందరు అమానుషంగా దాడికి పాల్పడ్డారు. రాడ్లతో కొట్టి హత్య చేశారు. ఆ తతంగమంతా అక్కడున్న సీసీ కెమెరాల్లో రికార్డయింది. పోలీసుల విచారణలో ఆ హత్య జరిగిన తీరు, కారణం, హత్యకు దారితీసిన పరిస్థితులు, హత్యకు గురైన యువకుడి వివరాలు అన్నీ బయటకు వచ్చాయి. రంగారెడ్డి జిల్లా మర్పల్లికి చెందిన దళిత యువకుడు నాగరాజు, వాళ్ల గ్రామానికి సమీపంలోని ఘనాపూర్‌కు చెందిన ముస్లిం యువతి ఏడేళ్లుగా ప్రేమించుకున్నారు. ఈ యేడాది జనవరి 31న పాతబస్తీలోని ఆర్యసమాజ్‌లో పెద్దలకు తెలియకుండా పెళ్లి చేసుకున్నారు. దీంతో, కక్ష గట్టిన యువతి కుటుంబ సభ్యులు మూడు నెలల పాటు వెంటాడి.. ఎట్టకేలకు తమ కక్ష తీర్చుకున్నారు. నడిరోడ్డుపైనే ఘోరంగా కొట్టి చంపారు. ఈ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశమయింది. ఓ ముస్లిం యువతిని పెళ్లి చేసుకోవడమే తప్పయితే, లవ్ జిహాద్ పేరుతో హిందూ అమ్మాయిలకు వలవేసి పెళ్లిళ్లు చేసుకోవడం తప్పు కాదా? అని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్నించారు. ఇద్దరూ ఇష్టపడి పెళ్లి చేసుకున్నందుకు దళిత యువకుడిని చంపేయడం ఎంతవరకు న్యాయమని తీవ్రస్థాయిలో నిలదీశారు. దీనిపై ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ కూడా మొసలి కన్నీరు కార్చారు. తాము కూడా ఇలాంటి దారుణాన్ని అంగీకరించబోమని ప్రకటిం చారు. ప్రేమించి పెళ్లి చేసుకున్నందుకు హత్య చేయడం క్షమించరాని నేరమని అభిప్రాయపడ్డారు. ఈ వ్యవహారం రాజకీయంగానూ కలకలం సృష్టించింది. కానీ, జాతీయపార్టీ ముఖ్య నేత రాహుల్ గాంధీ మాత్రం కనీసం ప్రకటన కూడా చేయలేదు. అదే.. ఇలాంటి సంఘటనలో ఇతర సామాజిక వర్గం వాళ్లు నిందితులు అయితే, ఇలాగే మిన్నకుండి పోయేవాళ్లా? అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి.

**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**




మేఘాలయ అంటే నిజంగా మేఘాలకు నిలయం. ఎక్కడ చూసినా మేఘాలే. ప్రకృతి సోయగాలకు ప్రసిద్ధిగాంచిన ఈ ప్రాంతంలో నేను కుటుంబంతో సహా పర్యటించడం గొప్ప అనుభూతిని కలిగించింది.

# ఈశాన్య భారత యాత్ర ఎన్నో జ్ఞాపకాలనిచ్చింది!

'చిరాపుంజి'కి వెళ్లే మార్గంలోని ఖాసీహిల్స్ అద్భుతమైన ప్రకృతి సంపదకు నిలయాలు. అక్కడే కొంత సమయం గడిపి రాత్రి 'చిరాపుంజి' చేరుకున్నాం. ఇక్కడ శ్రీరామకృష్ణ ఆశ్రమం ఉంది. ఈశాన్య భారత రాష్ట్రాల్లో శ్రీరామకృష్ణ మిషన్, వనవాసీ కల్యాణమంచ్, సేవాభారతి తదితర సంస్థల సేవ మహోన్నతమైనది. చిరాపుంజిలో అద్భుతమైన జలపాతాలను, తర్వాత గోల్డెన్ గేట్స్ వద్ద కొన్ని గంటలపాటు ప్రకృతిని ఆస్వాదించి మధ్యాహ్నం భారత్– బంగ్లాదేశ్ సరిహద్దుల్లోని డ్వాక్ అనే ప్రదేశానికి చేరుకున్నాం. నదిలో విహరించాం. ఈ నదీజలాలకు ఆసియా ఖండంలోనే అత్యంత స్వచ్ఛమైనవిగా పేరుంది. నదికి ఒకవైపు భారత భూభాగం, మరోవైపు బంగ్లాదేశ్. ప్రశాంతమైన, ప్రకృతి రమణీయమైన అందాలకు నిలయమిది. నదీ విహారం తర్వాత కొంతదూరం బంగ్లాదేశ్ భూభాగంలోకి వెళ్లాం.

సాయంత్రం వేళ మాలింబంగ్ అనే ప్రదేశానికి చేరుకున్నాం. ఈ గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారిక్కడి వాసులు. చెక్కలతో అత్యంత దృఢమైన వంతెనను నిర్మించారు. అద్భుతమైన దృశ్యమిది. నదిపై నిర్మించిన వంతెన దాటి ముందుకు సాగి జలపాతాల అద్భుత దృశ్యాలను వీక్షించడం మరువలేని అనుభూతిని కల్గించింది. ఎంతసేపు ఉన్నా, తనివి తీరని ప్రాంతమిది. ఆ రాత్రి మేఘాలయ రాజధాని 'షిల్లాంగ్' నగరంలో మా బస. మరునాడు షిల్లాంగ్ నగర దర్శనంతో 'మేఘాలయ' పర్యటన ముగిసింది.



ఆచార్య మత్స్యరాజ హరగోపాల్

తేజపూర్.. బ్రహ్మపుత్ర నదీ తీరంలో అందమైన నగరం. ఈ ప్రాంతంలోనే అతి పురాతనమైన గణపతి ఆలయంలో కొంతసేపు గడిపి, సూర్యాస్తమయ సుందర దృశ్యాన్ని తిలకించాం. తేజపూర్‌వాసులు ప్రకృతి సంపదకు, వృక్ష సంతతిని పెంపొందించడంలో ఎంతో కృషిచేస్తున్నారు. ఇక్కడి మరో పురాతన ఆలయం మహా భైరవ మందిరం. చిన్న కొండపై వెలసింది. పౌరాణికంగానూ చారిత్రకంగానూ ఎంతో ప్రసిద్ధి చెందింది. పూర్వం బాణాసురుడు తేజాపురాన్ని రాజధానిగా చేసుకొని పాలించాడని, ఆయనే ఇక్కడ శివలింగాన్ని ప్రతిష్ఠించి శైవాన్ని వ్యాప్తి చేశారని చెబుతారు. పురాతత్వ శాస్త్రవేత్తల ప్రకారం క్రీ.శ. 9–10 శతాబ్దం మధ్య కాలంలో ఈ ప్రాంతాన్ని పాలించిన పాలస్తంబ వంశీయులు ఈ మందిరాన్ని నిర్మించినట్లు తెలుస్తోంది. ఈ మందిరం కొంత ధ్వంసమైనట్లు, తరువాత నాగసాధువులు పునర్ నిర్మించినట్లు చెబుతారు. ఆనాడు 'కలశ్' హోటల్లో బసచేసి మరునాటి ఉదయం అరుణాచల్ ప్రదేశ్ యాత్ర ప్రారంభించాం.

గువాహతి అంటేనే మనకు గుర్తుకు వచ్చేది కామాఖ్యదేవి మందిరం. అష్టాదశ శక్తి పీఠాల్లో కామాఖ్యపీఠం కూడా ఒకటి. మన పురాణ, ఇతిహాసాల్లో కూడా కామాఖ్యదేవి మహిమలు, స్థలపురాణం వర్ణించారు. పురాతన మందిర బాహ్య కుడ్యాలపై అందమైన శిల్పాలు, నిర్మాణశైలి మనల్ని ఎంతగానో ఆకట్టుకుంటాయి. గర్భాలయాల్లో పూజాదికాలు చేసి, కొంతసేపు గడిపాం. ఇక్కడ సిద్ధి వినాయకుడు కూడా ఉన్నాడు. 'కామాఖ్య' దర్శనం గువాహతి యాత్రలో అతి ముఖ్యమైన ఘట్టం. ఇక్కడ దాదాపు రెండు గంటలపాటు గడిపి బ్రహ్మపుత్ర నదీతీరాన్ని చేరుకున్నాం. స్టీమర్ ద్వారా నది మధ్యలో గల ఉమానంద ద్వీపంలో శ్రీఉమానంద మందిర దర్శనం చేసుకున్నాం. అందమైన ప్రకృతి ఒడిలో గల ఈ మహిమాన్విత ఆలయ సందర్శనం మరొక విశేషం. పరిసరాల్లో ఎత్తైన చెట్లు ఈ ద్వీపానికి మరింత అందాన్ని చేకూరుస్తున్నాయి. సాయంత్రం సూర్యాస్తమయ వేళల్లో రెండున్నర గంటలపాటు బ్రహ్మపుత్ర నదిలో, క్రూస్‌లో పర్యటించాం. నదిలో సాయంకాలం విహారం, సూర్యాస్తమయ దృశ్యాలు, దీపకాంతితో వెలిగిపోతున్న నదీతీరం మన హృదయాల్లో చెరగని ముద్ర వేస్తుంది. మరుపురాని, మరువలేని అనుభూతుల్ని మిగిలిస్తుంది. తర్వాత నగరంలోని ఇస్కాన్ మందిరం సందర్శించి 'హోటల్' చేరుకున్నాం. చివరి రోజు గువాహతి విమానాశ్రయానికి వెళ్లే మార్గంలో గల తిరుమల తిరుపతి దేవస్థానం వారి శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నాం. ఇక్కడి స్వామివారి దర్శనం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న అనుభూతిని కలిగిస్తుంది. అనంతరం విమానాశ్రయం చేరుకొని మధ్యాహ్నం భాగ్యనగరానికి చేరుకోవడంతో వైవిధ్య భరితమైన మా ఈశాన్య భారతయాత్ర ముగిసింది. ఈ యాత్ర ఎన్నో మధుర జ్ఞాపకాలను మిగిల్చింది. ★


**వరుస అత్యాచార ఘటనలతో ఏపీలో పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. రోజూ అనేకచోట్ల జరుగుతున్న అత్యాచారాలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. మహిళలకు రక్షణ లేకుండా పోయింది. అత్యాచారాలు, దాడులు పెరిగిపోయాయి. ముష్కరులు ఆరేళ్ల చిన్నారి నుంచి 60 ఏళ్ల ముదుసలి వరకు ఎవరినీ వదలడం లేదు. బయటకు వెళ్లిన కుమార్తె గురించి ఏ వార్త వినాల్సి వస్తుందో అని ఆడపిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇన్ని దారుణాలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. నేరస్తుల కులం, మతం, రాజకీయాల ఆధారంగా కేసులు నమోదుచేస్తున్నారని, నిందితులను తప్పిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మూడేళ్లుగా రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ తీరును పరిశీలించిన వారికెవరికైనా అది నిర్వీర్యం అయిపోయిందని అర్థం అవుతుంది. అరెస్టులు లేవు, ఎక్కడా శిక్షలు లేవు. నేరస్తులకు భయమే లేదు. అసలు ఏపీలో శాంతిభద్రతలే లేవు.**



# రాష్ట్రంలో 'మహిళ'కు

ఒక్కసారి గెలిపిస్తే గొప్ప మార్పుతెస్తానన్న జగన్ మహిళల జీవితాలను తారుమారు చేశారు. రేపిస్టులు రెచ్చిపోయి అత్యాచారాలు చేస్తున్నా అదుపు చేయక మహిళలకు అన్యాయం చేస్తున్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు మూడేళ్ల కాలంలో మహిళలకు భద్రతే లేకుండా పోయింది. వారిపై అఘాయిత్యాలు కొనసాగుతూనే ఉన్నాయి. రోజుకు ఒకటి రెండు సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ఒక్క ఏప్రిల్ నెలలోనే 31 అత్యాచారాల కేసులు నమోదవడం అరాచకానికి పరాకాష్ట. అసలు పాలన అనేది ఉందా? అన్నది ప్రశ్నార్థకం అవుతోంది. పోలీసులు నిందితులకు అనుకూలంగా ప్రవర్తించడం చేస్తూంటే తమను దేవుడే రక్షించాలని మహిళలు వేడుకుంటున్నారు. ఎంతో మంది మహిళలు వారిపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి బయటకు చెప్పుకోలేని స్థితిలో ఉన్నారు. పేద కుటుంబాలకు చెందిన బాలికలు, మహిళలు తీవ్రమైన అభద్రతా వాతావరణంలో జీవిస్తున్నారు.

విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో, రద్దీగా ఉండే ప్రాంతంలోనే ఒక గదిలో సామూహిక అత్యాచారానికి దుండగులు ఒడిగట్టారు. బాధిత తల్లిదండ్రులు తమ బిడ్డ కనిపించడం లేదంటూ ఫిర్యాదు చేసినా పోలీసులు వ్యవహరించిన తీరును సభ్యసమాజం తప్పుపడుతోంది. రెండు రోజుల పాటు ఆసుపత్రిలో నిర్బంధించారన్న విషయం ఆమె తల్లిదండ్రులు చెబితే తప్ప ఆసుపత్రి, పోలీసు అధికార యంత్రాంగం గుర్తించలేకపోవడం సిగ్గుచేటు. విజయనగరం ఉడా కాలనీలో ఇద్దరు పిల్లలతో ఒంటరిగా ఉంటున్న మహిళపై పోలీసు ఉద్యోగి కుమారుడే అత్యాచారానికి పాల్పడిన ఘటన చోటుచేసుకుంది. రేపల్లెలో రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారంపై భర్తపై దాడిచేసి అతని భార్యపై అత్యాచారానికి ఒడిగట్టారు. గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం తుమ్మపూడి గ్రామంలో మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడి హత్య చేశారు. బాపట్ల జిల్లా కొల్లూరు మండలం చిలుమూరు లంక గ్రామంలో మరో మహిళ హత్యకు గురైంది. రాత్రివేళ రైల్వేస్టేషన్‌లో తలదాచుకున్న మహిళకు అన్నంపెట్టిస్తామని తీసుకెళ్లి ఇద్దరు వ్యక్తులు అత్యాచారం చేసిన ఘటన దాచేపల్లిలో జరిగింది. ఈ ఘటనలు మరువక ముందే సత్యసాయి జిల్లా గోరంట్లలో బీఫార్మసీ విద్యార్థినిపై సామూహికంగా అత్యాచారం జరిపి హత్యచేసినట్లు ఆరోపణలు వచ్చాయి. చిత్తూరు, అనంతపురం, కర్నూలు, ప్రకాశం, కాకినాడ జిల్లాల్లో.. ఇంకా రాష్ట్రంలో చాలా చోట్ల అనేక ఘటనలు జరిగాయి. చాలా మంది మహిళలు తమకు జరిగిన అన్యాయాలను ఎవరికీ చెప్పకుండా తమలో తాము కుంగిపోతున్నారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దాడులు రోజురోజుకి పెచ్చరిల్లిపోతున్నాయి.




ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వైకాపా ప్రభుత్వం మత సంతుష్టీకరణ విధానాలను అనుసరిస్తూ నేరస్తులకు రక్షణ కల్పిస్తున్నట్లు రాజకీయ



# రక్షణేది?

పార్టీలు ఆరోపిస్తున్నాయి. ముస్లిం మతానికి చెందిన వ్యక్తులపై అనుమానాలున్నా, నేరం చేసినట్లు ఆధారాలు కనిపిస్తున్నా నిందితులను అరెస్టు చేయడానికి సాహసించడం లేదు.

గోరంట్లలో మరణించిన విద్యార్థిని బోయ కులానికి చెందిన బాలిక. గోరంట్ల మండలం మల్లాపల్లికి చెందిన సాదిక్‌కి, ఆమెకు మధ్య కొంతకాలంగా ప్రేమ వ్యవహారం నడుస్తోంది. ఈ నేపథ్యంలో పెళ్లి చేసుకుంటానని నమ్మించి రెండు రోజుల క్రితం ఆమెను కారులో సాదిక్ తీసుకువెళ్లాడు. మల్లాపల్లి వద్ద ఉన్న తన గదిలో బంధించి తన స్నేహితులతో కలిసి సామూహిక అత్యాచారం జరిపి హత్య చేసి ఆత్మహత్య చేసుకున్నట్లు నమ్మించే ప్రయత్నం చేసినట్లు బాధితురాలి తల్లిదండ్రులు, స్థానికులు, రాజకీయపక్షాలు ఆరోపిస్తున్నాయి. నిందితుడు ముస్లిం కాబట్టి అతనిని అరెస్టు చేస్తే ముస్లింల ఓట్లు ఎక్కడ కోల్పోతామేమోనన్న భయంతో వైకాపా ప్రభుత్వం వారిని అరెస్టు చేయడానికి జంకుతోందని బహిరంగంగా బాధిత వర్గం విమర్శిస్తోంది. హిందువుల ఆలయాలపై దాడులు జరిపినా, అక్రమ మసీదులు నిర్మిస్తోన్నా, గోవధలు జరుగుతున్నా ఈ ప్రభుత్వం పట్టించుకోలేవడం లేదు. పైగా దీనిని అడ్డుకుంటున్న హిందువులను, ప్రధానంగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలను పోలీసులు జైళ్లలో పెడుతున్నారు. అరాచక ముస్లిం యువత పోలీసు స్టేషన్‌లపై దాడులు చేసినా బాలురని, పేదలని పేర్కొంటూ వారిని వదిలేస్తున్నారు.

**పోలీసు వ్యవస్థ నిస్తేజం!**

వైకాపా ప్రభుత్వం పోలీసు వ్యవస్థను నిస్తేజం చేసిందనేది వాస్తవం. అధికారం చేపట్టిన నాటి నుంచి విపక్షాల నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడం, బెయిల్ రాకుండా చేయడం, పార్టీలు మారేలా ఒత్తిడి చేయడం, స్థానిక ఎన్నికల్లో ఇతర పార్టీల అభ్యర్థులెవరూ పోటీ చేయకుండా అడ్డుకోవడం అందరికి తెలిసిన విషయమే. ఎస్.ఐ, సి.ఐ స్థాయి అధికారులు తమకు కావాల్సిన ప్రాంతంలో పోస్టింగ్ కోసం ఎమ్మెల్యేలతో సిఫారసులు చేయించుకుంటున్నారు. వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో ఉభయులు జేబులు నింపుకుంటున్నారనేది బహిరంగ ఆరోపణ. దీనిని ఖండించలేని పరిస్థితుల్లో వైకాపా ప్రభుత్వం ఉంది. ప్రజాప్రతినిధులకు సేవలు, ప్రజా ఉద్యమాల అణచివేత పోలీసుల విధిగా ప్రభుత్వం మార్చేసింది. పోలీస్ అధికారులు హత్యాచారానికి గురైన బాధితులనే తప్పు బడుతూ ప్రకటనలు చేస్తున్నారు. పోలీసులు వైకాపా నాయకులకు అనుకూలంగా వ్యవహరించి నేరస్తులను వదిలేయడంతో ఇక వారికి పట్టపగ్గాల్లేకుండా పోయింది. ఈ ప్రభుత్వ హయాంలో తాము ఏ తప్పు చేసినా పోలీసులు ఏం చేయలేరని భావించి నేరాలు కొనసాగిస్తున్నారు. విచ్చలవిడిగా అమ్ముతున్న మద్యం వల్ల కూడా నేరాల ఉధృతి పెరిగిపోయింది. హోం మంత్రేమో తల్లుల పెంపకం సరిగా లేకనే రాష్ట్రంలో అత్యాచారాలు జరుగుతున్నాయని పేర్కొనడం బాధ్యతారాహిత్యమే. అత్యాచారం జరిగితే అక్కడకు వెళ్లి బాధితురాలికి పరిహారం పేరుతో డబ్బులిచ్చి, ఫొటోలు దిగి చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారింది.




నిందితు లిద్దరూ మద్యం మత్తులో ఆ యువతి స్నేహితుడిని కట్టేసి మరీ అతని ఎదుటే ఆమెపై సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు. సీతానగరం పుష్కర్ ఘాట్‌కు.. కాబోయే భర్తతో కలిసి విహారానికి వెళ్లిన యువతిపై మద్యం, గంజాయి సేవించిన ఇద్దరు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ మత్తులో ఓ వ్యక్తిని హతమార్చారు.



తురగా నాగభూషణం

**మద్యపానంతోనే దారుణాలు**

రాష్ట్రంలో వరుసగా చోటుచేసుకుంటున్న అత్యాచార ఘటనలకు మద్యపానం ప్రధాన కారణమవుతోందని అందరూ అంటున్నారు. మద్యం సేవనం వల్ల మైకంలో ఉచ్చనీచాలు మరచి దుశ్చర్యలకు తెగబడుతున్నారు. ఏపీలో జరుగుతున్న అనేక అత్యాచార ఘటనల్లో నిందితులు మద్యం మత్తులో చేసినవే. మద్యం, గంజాయి విచ్చలవిడిగా లభిస్తుండటంతో ఆ మైకంలో పైశాచికత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. మచిలీపట్నం తాలూకా కరగ్రహారం శివారు పల్లిపాలెం బీచ్‌లో స్నేహితుడితో కలిసి బీచ్‌కు వెళ్లిన ఓ యువతిపై ఇద్దరు యువకులు అత్యాచారానికి పాల్పడిన ఘటన నెల కిందట జరిగింది. నిందితులిద్దరూ మద్యం మత్తులో ఆ యువతి స్నేహితుడిని కట్టేసి మరీ అతని ఎదుటే ఆమెపై సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు. సీతానగరం పుష్కర్ ఘాట్‌కు.. కాబోయే భర్తతో కలిసి విహారానికి వెళ్లిన యువతిపై మద్యం, గంజాయి సేవించిన ఇద్దరు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ మత్తులో ఓ వ్యక్తిని హతమార్చారు. ఖజానా నింపడానికి మద్యం అమ్మకాల్ని బహిరంగంగా ప్రోత్సహిస్తున్న రాష్ట్రాలు, ఆ మత్తులో జరిగే నేరాలకు బాధ్యత వహించాలని, బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. ఆనంద్ వెంకటేశ్ 2019 మార్చిలో తీర్పు ఇచ్చారు. ఇలాంటి నేరాలకు నష్టపరిహారం ఇవ్వడం మాట అటుంచి కనీసం వైకాపా ఇచ్చిన మద్యనిషేధం హామీని అయినా అమలు చేయాలి. హైదరాబాద్‌లో ‘దిశ’ ఘటన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో అలాంటి దారుణాలు జరగనివ్వబోమంటూ అసెంబ్లీలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రకటించి దిశ బిల్లు, దిశ పోలీసు స్టేషన్లు, దిశ వాహనాలు, దిశ యాప్ అంటూ హడావిడి చేశారు. వీటన్నింటిలోనూ ప్రచార ఆర్భాటం తప్ప అకృత్యాలను అడ్డుకునేందుకు చిత్తశుద్ధితో చేపట్టిన చర్యలు ఏమీ కనిపించడం లేదు. ప్రజా ఉద్యమాలను అణచివేయడంపై, 2024 ఎన్నికల్లో 175 సీట్లు ఎలా సాధించాలి? అనే విషయాలపై ఉన్నటువంటి శ్రద్ధ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు, దాడులను అరికట్టడంపై లేకపోవడం శోచనీయం.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

❄ పౌరాణికం ❄



# రావణ గర్వభంగం-1

ధగద్ధగాయమానమైన కిరీటం ధరించి మొహంలో వర్చస్సు తాండవ మాడుతూంటే రావణుడు సభలో గర్వంగా చర్చిస్తున్నాడు తాను బ్రహ్మ ఇచ్చిన వరంతో దాదాపు అమరుడైన సంగతి. తపస్సులో పది తలలూ అగ్నిలో ఆహుతి చేసి రావణుడు కోరుకున్న వరం – యక్ష, కిన్నర, కింపురుష, నాగ, గంధర్వ, దేవతల నుంచి మరణం ఉండకూడదు అని. సందేహంగా అడిగాడో మంత్రి రావణుణ్ణి.. 'ఇంతమంది చేత మరణం లేకుండా వరం అడిగిన మహారాజు మానవుల గురించి అడగడం మర్చిపోయేరా? ఎందుకు వాళ్లని వదిలేసినట్లో?'

'మానవులు నాకు తృణప్రాయులు. అందుకే వాళ్లని వదిలేశాను!'

'మరి ఆ మానవుల్లోంచే మనకి అపాయం వస్తే?'

'అదంత తలలు బద్దలు కొట్టుకునేంత విషయమా? ఇప్పటినుంచే మానవుడన్న వాడెవడు బాగా బలం పుంజుకోకుండా చేస్తే చాలదూ?' సమాధానం సేనాని ప్రహస్తుడు చెప్పేడు.

'మరి దానికి అనేక యుద్ధాలూ, జన నష్టాలూ౦'

'జన నష్టాలు ఎలాగూ జరుగుతూనే ఉంటాయి. యుద్ధం లేకపోతే వ్యాధులో, ప్రకృతి వైపరీత్యాలో వచ్చి జనం ఎప్పుడు చస్తూనే ఉంటారు కదా?'

'సరే. మనం ఇప్పుడు చేయాల్సిన కార్యం?'

'భూమండలం మీద ఉండే ఒక్కో రాజునూ ఓడించుకుంటూ పోవడమే. వేగుల్ని పంపించి ఎక్కడెక్కడ రాజులు బలం పుంజుకుంటున్నారో విచారించి ఎప్పటికప్పుడు వాళ్లని అణిచేయడమే!'

'అలాగైతే మొదటి దండయాత్ర ఎక్కడ మొదలుపెడదాం?'

'ఇక్ష్వాకు రాజధాని అయోధ్య'

రాజ్యాలన్నీ జయించి విజయగర్వంతో తిరిగివచ్చిన రావణాసురుడు ముందున్న ప్రణాళికలు ఆలోచిస్తున్నాడు. ఎప్పటికప్పుడు వేగుల ద్వారా వినడం బట్టి బలం పుంజుకున్న ఏ రాజైనా సరే తలొంచి దేహీ అనకపోతే ప్రాణం తీయడమే. దిక్పాలకులని జయించిన తర్వాత పోనీ వరసకి అన్న అవుతాడు కదా అని కుబేరుణ్ణి చూసీ చూడకుండా వదిలేస్తే ఆయనే ఓ దూతని పంపించేడు తనకి సుభాషితాలు చెప్పించడానికి. ఎంత ధైర్యం? ఆ దూతని భక్షించి దండయాత్ర కెళ్లేసరికి అంతటి ధనవంతుడూ తోకముడిచి పారిపోయేడు లంక లోంచి పిరికిపంద. ఇప్పుడు సునాయాసంగా పుష్పకం, లంకానగరం చేతిలోకి వచ్చేయి. శత్రుశేషం మిగిలి ఉన్నంత వరకూ ఇలా చూస్తూ ఉండాల్సిందే. ఏ తరానికా తరాన్ని నాశనం చేయకపోతే ఏమో ఏ పుట్టలో ఏ పాము పుడుతుందో? గాలిలో, భూమ్మీద, ఇంట్లో, బయట, ప్రాణం ఉన్నదానితో గానీ లేనిదానితో గానీ చావు రాకూడదని కోరుకున్న హిరణ్యకశిపుణ్ణి ఆ పెద్దాయన ఎలా చంపేడో

## ఆధ్యాత్మికం



### ❄ 'మొక్క'బడి ❄

## ఈశ్వరుడికి

పూజకు ఉపయోగించే పూలలో గన్నేరు ఒకటి. ఇళ్లముందే కాదు ఎక్కడంటే అక్కడే గన్నేరు చెట్లు ఉంటాయి. కాలిబాట పక్కన కూడా విరివిగా కనిపిస్తాయి. కొందరు వీటిని పూజకోసం కాకపోయినా అందం కోసం పెంచుతారు. వీటిలో ఎర్రగన్నేరు, నిద్ర గన్నేరు, దేవగన్నేరు, పచ్చగన్నేరు, బిళ్లగన్నేరు అని చాలా రకాలు ఉంటాయి. మిగిలినవన్నీ చెట్లయితే, బిళ్లగన్నేరు మాత్రం మొక్క. సాధారణంగా వీటిని పూజలో ఉపయో గించరు కానీ ఔషధ విలువ ఎక్కువ.

గన్నేరు పూలు ఎరుపు, తెలుపు, గులాబీ, పసుపు వర్ణంలో పూస్తాయి. ఈ పూలను అమ్మవారికి, శ్రీ చక్రం పూజకు, శివపూజకు ఎక్కువగా ఉపయోగిస్తారు. ముఖ్యంగా శ్రీ చక్రాన్ని గన్నేరు పూలతో పూజిస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని నమ్మకం. గన్నేరులో ఒలియాండ్రిన్, ఒలియాండ్రిజిన్ అనే రసాయనాలు ఉండడం వల్ల విషపుతత్వం ఉంటుంది. అందుకే గన్నేరును పొరపాటున కూడా కడుపులోకి తీసుకోరు.

**ఔషధ గన్నేరు:** ఎర్రగన్నేరు పూలతో కొన్ని అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టొచ్చు. వీటిని ఎక్కువగా ఆయుర్వేద చికిత్సలో వినియోగిస్తుంటారు. గన్నేరు ఆకులను బాగా కడిగి నీటిలో ఉడికించిన తర్వాత ఆ ఆకులను నొప్పులున్న ప్రదేశంలో కట్టులా కడితే మోకాళ్ల నొప్పులు తగ్గుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతారు.

గజ్జి, దురద, తామరకి మంచి పరిష్కారం కూడా. ఎర్ర గన్నేరు ఆకులు, పూలను కలిపి మెత్తగా పేస్ట్‌గా చేసి నువ్వుల నూనెలో వేసి

**దోర్బల పూర్ణిమాస్వాతి**

జగమెరిగిన సత్యం. ఎల్లకాలం అప్రమత్తంగా ఉండాల్సిందే. అయినా ఇన్ని తరాల్లోనూ మానవ మాత్రుడెవరూ తన ముందు కత్తి ఎత్తలేకపోయేడు. వీళ్లా నన్ను చంపేది? నవ్వొచ్చింది రావణుడికి. తాను కోరుకున్న కోరిక అద్భుతమైంది. బ్రహ్మ అమరత్వం ఇవ్వనంటే నేను సాధించుకోలేననుకున్నట్టున్నాడు. అప్రయత్నంగా రావణుడి చేయి మీసం మీదకి పోయింది.

ఈ లోపల ద్వారం దగ్గర్నుంచి వినిపించిందో సేవకుడి కంఠం, 'విభీషణుల వారు మాట్లాడడానికి వచ్చారు. ఏమి సెలవు?'

'పంపించు.'

లోపలికొచ్చిన విభీషణుడు ఏమీ ఉపోద్ఘాతం లేకుండా చెప్పేడు. 'అన్నా, ఇన్ని రోజులూ మానవులని వండుకుని తిన్నాం. నయానో భయానో యక్ష, కిన్నర, కింపురుష, దేవతల్నీ జయించడం కూడా అయింది. ఇక యుద్ధాలు మానడం మంచిదని నాకనిపిస్తోంది.

మనకి లంకలో దుశ్శకునాలు కనిపిస్తున్నాయి. చచ్చిన రాజుల ఉసురు ఊరికే పోదు కదా? ఇప్పుడు బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.' ★

మరిగించి ఆ నూనెను వడగట్టాలి. ఈ నూనెను సమస్య ఉన్న ప్రాంతంలో రాసి రెండు గంటలు అయ్యాక స్నానం చేయాలి. ఇలా రోజుకి రెండుసార్లు చేస్తే చర్మ సమస్యలకి పరిష్కారం లభిస్తుందట.

వీటిని శరీరంపై ఉండే సమస్యలకు మాత్రమే వినియోగించాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ కడుపు లోపలికి తీసుకోరాదు. ★

# ఇష్టమైన గన్నేరు



**❋ తాత్త్వికత ❋**

కురుక్షేత్ర సంగ్రామం ముగిసింది. విజయం పాండవులను వరించింది. కౌరవులందరూ హతమైనారు. వాళ్ల మనసుల్లో పాండవులపై ఆక్రోశం గూడు కట్టుకుంది. తమ నూరుగురు కుమారులు చనిపోయారు. కాని పాండవులలో ఏ ఒక్కరూ చనిపోలేదు. ఇదే ధృతరాష్ట్రునికి పట్టలేని కోపం, ఆవేదన కలిగించింది. పాండవులను చీమను నలిపేసినట్లు నలిపేయాలని పించిందతనికి. ఇది ఇలా ఉండగా యుద్ధంలో విజయం సాధించిన పాండవులు కృష్ణునితోపాటు ధృతరాష్ట్రుని ఆశీర్వాదం కోసం వచ్చారు. ద్వారపాలకుడు పాండవులు వచ్చారని ధృతరాష్ట్రునికి చెప్పాడు. పాండవుల అడుగుల సవ్వడి చూసి ధృతరాష్ట్రుడు "రండి.. రండి." అని ఎక్కడలేని అభిమానాన్ని తన పలుకులలో నింపుతూ ప్రేమతో పలకరిస్తున్నాడు.



# ధృతరాష్ట్ర ప్రేమ

నమస్కారం పెదనాన్న అన్న ధర్మరాజుని ఉద్దేశించి "ధర్మయుద్ధం గెలిచింది. యుద్ధంలో కీలకపాత్ర భీముడిదేనటగా. రా నాయనా.. భీమా! నిన్ను మనస్ఫూర్తిగా ఆలింగనం చేసుకుని ఆశీర్వదిస్తాను. రా.. నా బాహువులలో ఒదిగిపో" అంటూ ప్రేమ పలుకులు పలికాడు. అది విని భీముడు పొంగిపోతూ మీసాలు మెలేస్తూ ఉత్సాహంగా ముందుకు వెళ్లబోతుంటే, కృష్ణుడు సంజ్ఞ చేసి వారించాడు.

ఓ కంచు విగ్రహాన్ని సృష్టించి "ఇదిగో ఇక్కడ ఉన్నాడు నీ ప్రియభీముడు" అంటూ కంచు విగ్రహాన్ని ధృతరాష్ట్రుని ముందుకు తోశాడు. కోపంతో, అసూయతో రగిలి పోతున్న ధృతరాష్ట్రుడు 'హా భీమసేనా... భీమసేనా" అంటూ ఆ కంచు విగ్రహాన్ని గట్టిగా ఆలింగనం చేసుకున్నాడు. అతని బాహువులలో ఆ విగ్రహం తుత్తునియలైంది. ఆశ్చర్యపోవడం పాండవుల వంతయింది. ముక్కలై పడిపోయిన ఆ విగ్రహ శకలాల సవ్వడి విని 'నన్ను మోసం చేశావా కృష్ణా! అవునులే, నీ అండ లేకపోతే వీరికి విజయం ఎక్కడిది?' అంటూ నిట్టూర్చాడు.

'మామా! ఇంత జరిగినా నీలో పశ్చాత్తాపం లేదు. ఇంకా పాండవుల పట్ల నిలువెల్లా పగనే పెట్టుకున్నావు. ఆశీర్వాదం కోసం వస్తే ఇలా చేయడం...' అంటూ ఆగాడు. దానికి ధృతరాష్ట్రుడు కన్నీళ్లు తుడుచుకుంటూ.. "తప్పు నాదే ఈ రాజ్యం ఇక మీదే. మీరే ఏలుకోండి. మీకు ఎప్పుడూ విజయమే.. ఇదే నా ఆశీర్వాదం" అంటూ సిగ్గుతో తల దించుకున్నాడు.

"మంచిది" అంటూ పాండవులు నమస్కరించి అక్కడినుంచి నిష్క్రమించారు.

కుమారులందరూ మరణించినా, ధృతరాష్ట్రుడు మారకపోవడం పగ పెంచుకుని, ఆశీర్వాదం పేరుతో ఆలింగనం చేసుకుని ఉక్కు కౌగిలిలో భీముని తుద ముట్టించాలనుకోవడాన్ని బట్టే అర్థం చేసుకోవచ్చు కుటిల ప్రేమ, విషపు కౌగిలిని.

ఇటువంటి వారు సమాజంలో ఇప్పటికీ చాలామంది ఉన్నారు. అయితే శ్రీకృష్ణునిలా భీమునికి అడ్డుపడి, అందుకు మారుగా ఉక్కు విగ్రహాన్ని పంపే వారే ఉండరు. మనకు మనమే అది తెలుసుకోవాలి. ప్రస్తుత కాలానికి తగ్గ నీతి అదే. ★

దేశం చేతులు మారడమా! అర్థం కాలేదు కొండవాళ్లకి. చుట్టుపక్కల గ్రామాల వాళ్లు వెళ్లి చూశారు. వర్షాలు ముమ్మరంగా కురుస్తున్న సమయం. అడవంతా పచ్చగా ఉంది. ఉరుము లేని పిడుగుల్లా రెండు కంపెనీల సిపాయీలు వచ్చి శిబిరాలు వేసుకుని కూర్చున్నారు, ఇందుకూరిపేట, కొత్తపల్లి గ్రామాల సరిహద్దులలో. మబ్బుతో తొందరగా చీకటి పడినట్టుంది. చిన్నగా చినుకులు పడుతున్నాయి. అయినా ఆ దండ్లు ఆ సాయంత్రం కొండ అంచుల మీద కవాతు చేశాయి. ఇక ఈ నేల తమ కాళ్ల కింద ఉందని చెబుతున్న సంగతి ఆ బూట్ల సవ్వడిలో లీలగా వినిపిస్తోంది. అందరి ఒంటి మీద ఒకే రకం బట్టలు. ప్రతి సిపాయీ దగ్గర ఒక ఆయుధం. భుజానికి తుపాకీ లేదా మొలకి కత్తి. కాళ్లకి నల్లటి తోలు తొడుగులు. నెత్తి మీద ఎర్ర రంగు గట్టి కుళ్లాయి. మన్యం అలాంటి దృశ్యం చూడడం అదే మొదటిసారి. గ్రామాలలో ఏదో తెలియని అలజడి. రంపదేశం అప్పటికి పోలీస్ స్టేషన్ అంటే ఎరుగదు. అడవికి ఆంక్షలంటే తెలియని కాలం. చట్టమంటే ఏమిటో వినని కాలం. అందుకే కొత్తపల్లి, ఇందుకూరి పేట అనే రెండు మారు గ్రామాల ప్రజలు జరిగిన పరిణామాలను చూసి చేష్టలుడిగిపోయారు.

ఆ బలగాలు లెఫ్టినెంట్ మెక్లియోడ్ నాయకత్వంలో పనిచేస్తున్నాయి. రంప ప్రజల మాటల్లో అతడే దండ్ల పెద్ద దొర. వారం, పదిరోజులు గడిచాయి. కవాతులే కాదు, సిపాయీలు పెడుతున్న ఆంక్షలు కూడా నచ్చలేదు అడవిబిడ్డలకి. వేటాడితే వాటా వీళ్లు ఇవ్వడం కాదు, సిపాయీలు ఇచ్చింది తీసుకోవాలి. ఇస్తే తీసుకోవాలి. ఆవులు కొండవాళ్లవి. పాలు మాత్రం దండుకి. గొర్రెలు పెంచేది వీళ్లు. కోసుకు తినేది వాళ్లు. ఆఖరికి ఆడవాళ్ల మీద కన్నేయడం మొదలయింది.

అక్కడే పుట్టాడు పండు దొర. అతడే మందు కొచ్చాడు. తప్పిపోయిన కూన కోసం అడవంతా గాలించే తల్లి జంతువులా తిరిగాడు, గ్రామాలన్నీ. ఆ రోజు – తెలతెలవారుతోంది. ఆ రెండు గ్రామాల వాళ్లతో పాటు చుట్టుపక్కల కొండ ప్రజలని కూడగట్టి తీసుకువచ్చాడు పండు దొర. అందరి చేతుల్లోను విల్లంబులు ఉన్నాయి. ఇందుకూరిపేట సిపాయీల శిబిరాన్ని చుట్టుముట్టారంతా. దళసరి గుడ్డ శిబిరాలలో సిపాయీలు నిద్రపోతున్నారు. ఇద్దరు మాత్రం శిబిరం ముందు చిన్న మంట వేసుకుని, తాటాకు గొడుగుల కింద కూర్చుని ఏదో మాట్లాడుకుంటున్నారు. రాత్రికి కాపలా. ఒక్కసారిగా బాణాలు వదిలిపెట్టారు. కాపలా ఉన్నవాళ్లు కూడా లోపలికి పారిపోయారు. అరగంట పాటు జరిగింది శర సంధానం.. ఆపై కొద్దిసేపు అంతా నిశ్శబ్దం. విజయ గర్వంతో వెనుదిరిగింది పండు దొర బలగం. ఆ దెబ్బకి దండు బెదిరిపోతుందని అనుకున్నాడు పండు దొర. అతడి అంచనాకి విరుద్ధంగా ఆ సాయంత్రం వర్షంలో కూడా బట్టలు తడిసిపోకుండా వాటిపైన ఇంకో దళసరి వస్త్రం కట్టుకొచ్చి మరీ కవాతు చేశాయి దండ్లు.

ఆ రోజు కవాతు ఇందుకూరిపేటలో ఆగిపోయింది. మగవాళ్లని గ్రామం మధ్యకి తీసుకు రమ్మని ఆజ్ఞాపించాడు మెక్లియోడ్, దండులో పెద్ద దొర. రాత్రి శిబిరం మీద బాణాలు వేసిందెవరని అడిగించాడు బారిక చేత. ఎవరూ నోరు విప్పలేదు. మీద పడి పిడిగుద్దులు గుద్దారు, సైనికులు. తట్టుకోలేకపోయారు వనవాసులు. హాహాకారాలు చేశారు.





# లంబసింగి రోడ్డు

5

డా॥ గోపరాజు నారాయణరావు

ఎవరికి వినిపిస్తాయి?

మూడు నాలుగు గంటలు హింసించి వెళ్లి పోయారు.

పండుదొర గుండె రగిలిపోయింది.

దండ్లు ఊళ్లలోకి రావాలంటే పురుషోత్తమపట్నం అనే చిన్న ఊళ్లోనే ఒక రేవు ఉంది. అది దాటాలి. అందుకోసం పదిహేను పడవలు కూడా పెట్టు కున్నారు. రెండువారాల తరువాత మళ్లీ పండుదొర తన అనుచరులతో వచ్చాడు. రెండుమూడు వందల మంది ఉన్నారు. దండ్లు విడిది చేసిన శిబిరాలు అక్కడికి కొంచెం దూరమే.

చిమ్మచీకటి. గాలి వీస్తోంది. నలుగురి చేతుల్లో కాగడాలు వెలుగుతున్నాయి. అందరి తలల మీద ఎండు కట్టెల మోపులు. శబ్దం చేయకుండా రేవులోకి వచ్చారంతా. మొన్నటిదాకా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకి నది నిండుగా పారుతోంది. ఆ చీకట్లో చేపల పొలుసులతో ఆకుపచ్చ నక్షత్ర కాంతిలా నది గట్టు మసకమసకగా మెరుస్తోంది. గట్టు మీద కొంచెం దూరం దూరంగా రెండడుగుల ఎత్తు బలమైన గుంజలు. వాటికి తాళ్లతో కట్టేసి ఉన్నాయి పడవలు. తడితడిగా ఉన్న నాటు పడవలు కెరటాలకి చిన్నగా కదులుతున్నాయి. వాటిని నెమ్మదిగా గట్టు మీదకి లాగారు. తెచ్చిన కట్టెలన్నీ ప్రతి పడవలోను సర్దించాడు పండు దొర, నిశ్శబ్దంగా. ఇంకో నలు గురు, వెంట తెచ్చిన మూటలలో నుంచి బూరుగు దూది తీసి ఆ కట్టెల మీద వేశారు, దట్టంగా. తరువాత కాగడాలు చేతబట్టిన వాళ్లు వచ్చి నిప్పు పెట్టారు. వెంటనే అక్కడ నుంచి మాయమయ్యారంతా. ఒక అరగంట తరువాత గట్టంతా మంటలు, చితులు కాలుతున్నట్టు. వాటి నీడ నదిలో ప్రతి బింబిస్తోంది. చెట్లు, గుబుర్ల చాటునుంచి ఆనందంగా చూస్తున్న అడవిబిడ్డలకి హఠాత్తుగా అలజడి విని పించింది. సిపాయిలంతా బాక్చీలు పట్టుకుని పరుగు పరుగున వస్తున్నారు. అడవిబిడ్డలు అక్కడ నుంచి కూడా మాయమైపోయారు.

దండు నాలుగు రోజులు గ్రామాల దగ్గరకి రాలేక పోయింది. కానీ తరువాతే మొదలయింది వేట. ఎవరి మీద అనుమానం వచ్చినా పట్టుకుని తీసుకు పోతున్నారు. సామాను మోయిస్తున్నారు. బట్టలు ఉతికిస్తున్నారు. ఒళ్లంతా గాయాలతో కొందరు జీవచ్ఛవాల్లా తిరిగి వస్తున్నారు. కొందరు అసలు మళ్లీ ఇంటి మొహం చూడలేదు.


కొండ ప్రజలు పట్టు వదల్లేదు. దండుని అక్కడ నుంచి తరిమేయాలని అనుకున్నారు. మొదట వృద్ధులు తప్ప మిగిలిన వాళ్లంతా గ్రామాల నుంచి మాయమైపోయారు.

కవాతు చేస్తుంటే చాటు నుంచి బాణాల వర్షం కురిసేది. విల్లంబులతో పోరాడుతున్న కొండ ప్రజలని పెద్దగా శ్రమ పడకుండానే మెక్లియోడ్ బలగం దారుణంగా అణచివేసింది.

దండంటే భయం మొదలైంది అప్పుడే..

వెతికి వెతికి పట్టుకుని చావగొట్టేశారు. కొందరిని రాజమండ్రి జైలుకి పంపారు. కకావికలైపోయారు, అడవిబిడ్డలు. ఆ దారుణ హింసకి కొండలు మౌనం దాల్చాయి. అడవి ఏడ్చి ఏడ్చి సొమ్మసిల్లిపోయింది... దాదాపు పదిహేనేళ్లు... ఒళ్లంతా నలగగొట్టినట్టు ఉన్నా, గాథని తలుచుకున్నాక మనసు మాత్రం మువ్వలా ఉంది లింగాలుకి. మనసులోనే అను కున్నాడు, 'ఈసారి ఏ కత చెబుతాడో రామన్న!?'

"ఏంటే, కాలు కదలడం లేదు? లేచొచ్చానంటే తట్లు తేలిపోతాయి!" అని గట్టిగా అరిచాడు కిష్టయ్య. బాస్టియన్ లేకపోతే, కిష్టయ్యే ఆ పాత్ర సంపూర్ణంగా, సమర్థంగా పోషిస్తూ ఉంటాడు. అర ఫర్లాంగు దూరంలో పోసిన ఆ పెద్ద ఎర్ర కంకర గుట్ట నుంచి



కొంత కొంత తట్టలలో వేసుకుని, తలల మీద పెట్టుకుని పని జరిగే చోటికి తీసుకు వస్తున్నారు ఆడ కూలీలు. ఇరవైమంది వరకు ఉంటారు. అక్కడ గుట్టగా పోస్తున్నారు. ఆ మర్రిచెట్టు కూడా కొట్టేయ్యాలని ఓవర్సియర్ చెబితే వెంటనే సరే అన్నాడు బాస్టియన్. చెట్టెక్కి గొడ్డళ్లతో కొమ్మలు నరికే పనిలో ఉన్నారు, చాలా మంది మగవాళ్లు. ఇద్దరు మనుషులు ఎదురెదురుగా నిలబడి రెండు చేతులు బారజాచి పట్టుకున్నా అందనంత కాండం. ఆ కాండానికి చుట్టూ ఒక గీత గీసినట్టు గొడ్డళ్లతో చుట్టూ నరుకుతున్నారు నాలుగు వైపుల నుంచి నలుగురు. అంతా భయం భయంగా ఉంది. చెట్టు మీదకెళ్లి కొడుతున్న కొమ్మలు ఎక్కడ పడతాయో తెలియడం లేదు. కొన్ని కొమ్మలు మాత్రం పెద్ద శబ్దంతో లోయలోకి పడుతున్నాయి. సాయంత్రానికల్లా అక్కడ చెట్టు కనిపించకూడదని ఆదేశించాడు బాస్టియన్. ఆ చెట్టు మరీ అడ్డమేమీ కాదు. కానీ అక్కడే చిన్న మలుపు రావడంతో ముందు జాగ్రత్త కోసం కొట్టించేస్తున్నాడు పిళ్లే. పది మంది మగవాళ్లు కొంచెం దూరంలో తవ్విన నేలని చదును చేస్తున్నారు.

*  *  *

డైరీలో పేజీలు తిప్పుతూ ఉంటే 'తాజంగి' పేరు కనిపించింది. ఎంత లాలిత్యం పేరులో! లంబసింగి చల్లదనానికి అసలు వనరు అదేనని తెలిశాక డాక్టర్ మూర్తి ఈ పేజీ నింపారు, ఆరోజు. ఎక్కడో మొదలు పెడితే ఎక్కడో ఆగింది... తాజంగి, 6-3-1921 డియర్ మన్యం డైరీ! ఎంత చల్లదనం! దానికే కొద్దిగా ముక్కు మందుతోంది కూడా. లేత మంచుకి కళ్లు చెమరుస్తున్నాయి. అయినా శరీరం ఆ చల్లదనాన్ని ఆస్వాదించాలంటోంది. ఊటీ గుర్తుకొస్తోంది, ఈ లోయలో నడుస్తుంటే. ఎంత అందం! మంచును అనుభవిస్తున్న మహా వృక్షాల మధ్య కాలి బాట. దారంతా పసుపురంగు పండుటాకులు. ఇక్కడికి లంబసింగి ఐదారు మైళ్లేనట. ఈ లోయ నుంచి వీచే గాలులతోనే లంబసింగి చల్లబడిపోతూ ఉంటుందట. మండు వేసవి కూడా అక్కడ చిన్న బోతుందని తెలుసు.

**రెండు కొండల మధ్య ప్రదేశాన్ని లోయ అంటారట. నిజమే, సౌందర్యం, పచ్చదనం అనే రెండు కొండలవి. కొండలూ వాటి నిశ్శబ్దం మధ్య ఆ ఊరు బందీ అయి ఉందని అనిపించింది. అన్నీ చిన్న చిన్న గుడిసెలు. నడిచొచ్చేసరికి మధ్యాహ్నం ఒంటిగంట అయింది. అయినా వేకువ చల్లదనం గుర్తుకు వస్తోంది. అదేమిటో, ఇక్కడా అంతే–చాలా ఇళ్లకు గొణేలే దర్శనమిచ్చాయి. మన్యంలో చాలా చోట్ల చూశాం కానీ, ఇక్కడైతే గ్రామంలో ఇళ్లన్నింటికీ తాళాలే.**

రెండు కొండల మధ్య ప్రదేశాన్ని లోయ అంటారట. నిజమే, సౌందర్యం, పచ్చదనం అనే రెండు కొండలవి. కొండలూ వాటి నిశ్శబ్దం మధ్య ఆ ఊరు బందీ అయి ఉందని అనిపించింది. అన్నీ చిన్న చిన్న గుడిసెలు. నడిచొచ్చే సరికి మధ్యాహ్నం ఒంటిగంట అయింది. అయినా వేకువ చల్లదనం గుర్తుకు వస్తోంది. అదేమిటో, ఇక్కడా అంతే–చాలా ఇళ్లకు గొణేలే దర్శనమిచ్చాయి. మన్యంలో చాలా చోట్ల చూశాం కానీ, ఇక్కడైతే గ్రామంలో ఇళ్లన్నింటికీ తాళాలే. గట్టిగా మాట్లాడితే ఊరికి గొళ్లెం పెట్టారని అనొచ్చు. కానీ, టీకాలు వేయించుకోవడానికీ, ఇంగ్లిష్ మందులు తీసుకోవడానికి భయపడి కొండ వాళ్లంతా ఇళ్లకి గొణేలు పెట్టి పారిపోతున్నారన్న మా భ్రమ ఈ లోయలోనే పటాపంచలైంది. అందుకు సహకరించినవాడే లువ్వాబు పండు దొర. భయపడుతూ భయపడుతూ ఒక పాక వెనుక నుంచి వచ్చాడు పండు దొర. నన్నూ, నా ఇద్దరు సహాయకులని ఎగాదిగా చూశాడు. సంగతి తెలిసే వరకు ఒక రకమైన అలజడే కనిపించింది అతడి ముఖంలో. ఒక పావుగంట తరువాత కొంచెం మాలిమి అయ్యాడు. మనసు విప్పడం మొదలుపెట్టాడు. "అక్కడో చెలమ ఉన్నట్టుంది. అక్కడ మాట్లాడుకుందామా?" అన్నాన్నేను. "తుమ్మెదలబొక్క కాదనా?" అన్నాడతడు. అదేమిటో తెలియక పోయినా, 'ఊ' అన్నాను. అదో చిన్న నీటి పాయ. ఏదో జలపాతం నుంచి వచ్చిన స్వచ్ఛమైన నీరు అందులో ప్రవహిస్తోంది మంద్రంగా. మేం ఉన్న వైపు ఒడ్డు మీద ఒక చోట కనిపించిందా దృశ్యం.

అద్భుతమనిపించింది నాకు. పాతిక, ముప్పయ్ చదరపుటడుగుల విస్తీర్ణంలో ఆ కాస్త నేల తడిగా, తాటిపండు రసంతో అలికినట్టు అదే రంగులో జిడ్డుగా ఉంది. సూర్యకిరణాలు ఆ తడి ఎర్రనేల మీద ప్రతిబింబిస్తూ ఉంటే మరీ మరీ అందంగా ఉంది. ఆ లేత ఎండలో ఆ తడి నేలంతా కొంచెం కూడా ఖాళీ మిగల్చకుండా వాలి, సేద తీరుతున్నట్టు ఉన్నాయి– రంగురంగుల గాగలు, మైదానం వాళ్ల పరిభాషలో సీతాకోకచిలుకలు, కొన్ని వందలుంటాయి. చిన్నవీ పెద్దవీ... అడవి సీతాకోకచిలుకలు... రెండు రేకులే ఉండే వందలాది పువ్వులు నెమ్మదిగా విచ్చుకుని, మళ్లీ అంతే నింపాదిగా ముడుచుకుంటున్నట్టున్నాయి వాటి రెక్కలు. మధ్యలో చోటు దొరకని సీతాకోకచిలుకలు అంచున వాలుతుంటే, ఆ చిట్టి చిట్టి నీడలు కూడా స్పష్టంగా పడుతున్నాయి ఆ తడి మీద.

ఆ ప్రదేశాన్నే వాళ్లు తుమ్మెదల బొక్క అని పిలుస్తారట. అలాంటివి అక్కడ చాలా ఉంటాయట. మా సహాయకులలో ఒకడు అన్నాడు, నచ్చెబుతున్నట్టు– "ఏం బాబూ! మేం మీరు కులాసాగా ఉన్నారో లేదో అడిగి, ఒళ్లు బాగుందో లేదో అడిగి... మీ పేర్లు రాసుకుని వెళ్లిపోతాం. సూదిమందులూ, పిండిమాత్రలూ ఇవ్వం. మీ వాళ్లందర్నీ పిలు. ఇలా గొణేలు పెట్టుకుపోతే ఎలా? మా ఉద్యోగాలు ఉండొద్దా? మీరొద్దంటే టీకాలు మానేస్తాం. డాక్టరు గారు మూలికా వైద్యం కూడా చేస్తారు. మీ ఆరోగ్యం పరీక్ష చేసి పోతాం, పిలు!" అన్నాడు. అతడి కేసి వింతగా చూశాడు పండు దొర. రెండు నిమిషాల మౌనం తరువాత చెప్పాడు. "ఇవి తమరొస్తున్నారని తెలిసి, ఈ పూటే పెట్టిన గొణేలు కావు బాబూ!" అన్నాడతడు, విరక్తిగా, తాపీగా.

"ఎప్పుడు పెట్టిన గొణేలు?" అన్నాడు మా



సహాయకుడు. "మూడు పంటలు కోసుకున్నాం, తర్వాత!" అన్నాడాయన. విస్తుపోవడం మా వంతు అయింది. అంటే రెండేళ్ల క్రితమే పెట్టిన గొణేలు. "ఏదైనా దెయ్యం భయమా?" మా సహాయకుడే అడిగాడు. "అలాంటిదే. దెయ్యం ఏంటి? భూతం!" అన్నాడు, కళ్లు పెద్దవి చేసి నటిస్తూ, అప్పుడు చెప్పుకొచ్చాడు...

ఈ గొణేలు పెట్టుకుని వెళ్లిన వాళ్లంతా మన్యంలో రోడ్డు పనులకు వెళ్లిన తొలినాటి బృందంలోని వారే. అటవీ చట్టం వచ్చిన తరువాత అడవిబిడ్డ డొక్కలు ఎండిపోయాయి. ప్రపంచ యుద్ధం పుణ్యమా అని పరిస్థితులు మరీ దారుణంగా మారాయి. అప్పుడే రోడ్ల పని మొదలైంది.

ప్రతి ఊరి మునసబు, ముఠాదారు టముకు వేయించి మరీ జనాన్ని తీసుకెళ్లారు. మునసబులందరికీ కబురెట్టి శరభన్నపాలెం రప్పించాడట బాస్టియన్. రోడ్డు పనికి ఎందరిని పంపాలో చెప్పాడట. బియ్యం ఇస్తారు. రోజుకు ఆరణాల కూలి. కానీ ఎంత మోసం!? కొండజనం కూలి పని ఎరుగని వాళ్లు. అయినా చేశారు. ఆరణాల కూలీ అని చెప్పినా, రెండు అణాలే ఇచ్చారు, కసిరి కసిరి. పనిని బట్టి మనిషికి పద్నాలుగు కుంచాల వరకు బియ్యం అన్నారు. ఎప్పుడూ, ఎవ్వరికీ పూర్తిగా ఇవ్వలేదు. రెండణాలేమిటని నిలదీశారు. మిగిలిన బియ్యం



మాటేమిటని అడిగారు. సమ్మె కట్టడం గురించి తెలియకపోయినా బకాయిలు తీర్చే దాకా పని చేసేది లేదని అక్కడే మొండికేశారు. కానీ ప్రభుత్వం అంటే అంత కఠినంగా ఉంటుందని ఊహించలేదు. రోడ్డు పనితో బ్రిటిష్ గవర్నమెంట్ నిజస్వరూపం ఏమిటో అనుభవానికి వచ్చింది వాళ్లకి. పోలీసులు వచ్చారు. వణికిపోయారు వనవాసులు.

కొండ మీద నుంచి దూకమంటే దూకేస్తారు. కోర్టు గుమ్మం తొక్కమంటే మాత్రం గడగడలాడతారు. మరి పోలీసు! ఇంకా ప్రమాదం. ముందు కొట్లో ఏసి కుమ్ముతాడు. తర్వాత కోర్టుకంటాడు. ఎవరికి చెప్పాపెట్టకుండా పని వదిలి రాత్రికి రాత్రి సొంతూళ్లు వచ్చేశారు. ఆ వెంటనే ఇద్దరు ముగ్గురు పోలీసులు, బాస్టియన్, ఆయన మనుషులు ఊళ్ల మీద పడ్డారు. రోడ్డు పనికి రాకపోతే ఏం జరుగుతుందో చూపించారు. కొంచెం ఓపికగా కనిపించే ప్రతి గిరిజనుడి పేరు రాసుకున్నారు. ప్రతి ఆడదాని పేరు ఎక్కించుకు వెళ్లారు. రోడ్డు పని మళ్లీ ఎప్పుడు మొదలైనా, టముకుతో తెలుసుకుని హాజరు కావాలి. అప్పటి నుంచి హింస. ఎవరు పనికి రాలేదో వెతికి వెతికి పట్టుకుని కొట్టడం మొదలుపెట్టారు బాస్టియన్, అతడి మనుషులు. తను, భార్య, కోడలు, పెద్ద కొడుకు రోడ్డు పనికి వెళ్లారట, పందుదొర ఇంటి నుంచి.

నీ రెండో కొడుకు ఎందుకు రాలేదని కొట్టాడట బాస్టియన్. అంటే భీతావహం సృష్టించడమే అతని ధ్యేయం. ఇచ్చిన కూలి డబ్బులు, ఒక ముష్టిలా తీసుకోవడం, హింసను భరిస్తూ, ఒళ్లు హూనం చేసుకుంటూ పనిచేయడం. అందుకే ఊళ్లు, తండాలు విడిచి పారిపోతున్నారు...

గొణేలు పెట్టేసి.....

డైరీలో ఆ పేజీ చదవడం పూర్తయింది. ఒక సెగ ఏదో తగిలినట్టయింది. బాధగా నిట్టూర్చారు డాక్టర్ మూర్తి.

**(ఇంకా ఉంది)**


## జాగృతి/స్వర్గీయ ఎం.డి.వై. రామమూర్తి స్మారక నవలల పోటీ



**జాగృతి ఆధ్వర్యంలో ఎం.డి.వై. రామమూర్తి స్మారక**
**'నవలల పోటీ- 2022'కి రచయితలను ఆహ్వానిస్తున్నాం.**

ప్రథమ బహుమతి రూ. 25,000

ద్వితీయ బహుమతి రూ. 20,000

సూచనలు :

- ఇతివృత్తం భారతీయ జీవన విధానానికి, విలువలకు అద్దం పట్టేదిగా ఉండాలి. సామాజిక, చారిత్రక, పౌరాణిక అంశాలను స్వీకరించవచ్చు.
- నవల 125-150 (ఎ4, 15 పాయింట్) పేజీలకు మించరాదు.
- సాధ్యమైనంతవరకు డీటీపీ చేయించిన రచనలనే పోస్ట్ ద్వారా మాత్రమే పంపాలి. వ్రాతప్రతులైతే చక్కని దస్తూరితో, ఒక్క కొట్టివేత కూడా ఉండరాదు.
- నవల మీద రచయిత పేరు ఉండరాదు. విడిగా హామీపత్రంలో పూర్తి చిరునామా మొబైల్ నంబర్‌తో సహా రాయాలి. రచన తమ సొంతమని, అనువాదం, అనుసరణ కాదని, ఎక్కడా ప్రచురితం, ప్రసారం కాలేదని హామీ ఇవ్వాలి.
- ఎంపిక విషయంలో తుది నిర్ణయం న్యాయనిర్ణేతలదే. ఉత్తర, ప్రత్యుత్తరాలకు తావు లేదు.
- నవలలు పంపవలసిన చిరునామా : 3-4-228/4/1, జాగృతిభవన్, లింగంపల్లి, కాచిగూడ, హైదరాబాద్- 500027.

**నవలలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ : 03 జూన్, 2022**

గోరక్ష పేరుతోనో, మరొక కారణంతోనో హిందువుల చేతిలో ఒక ముస్లిం చనిపోతే అది నేరం. ఉదారవాదులు గగ్గోలు పెట్టకున్నా అది ఘోరమే. క్షమించరాని నేరమే. కానీ హిందువు అన్న కారణంగా ముస్లింల చేతిలో హిందువు చనిపోతే అది ఘోరం కాదా? అది నేరం కాబోదా? 'హిందూత్వవాదుల' చేతిలో ఒక ముస్లిం చనిపోయినప్పుడు ఉదారవాదులు, సెక్యులరిస్టులు, కాంగ్రెస్, కమ్యూనిస్టు విద్రోహశక్తులు గొంతు చించుకున్నట్టు, ముస్లింల చేతిలో ఒక హిందువు చనిపోతే కనీసంగా కూడా నోరు మెదపరేమి? ఇప్పుడు దేశంలో వినిపిస్తున్న ప్రశ్న ఇదే. మే 4న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో జరిగిన బిల్లీపురం నాగరాజు హత్యోదంతం తరువాత అందరూ వేస్తున్న ప్రశ్న ఇదే. నిజానికి ప్రశ్న పాతదే. ఈ ఉదంతంలో అది ప్రస్ఫుటంగా వినిపించింది. సాధారణ ప్రజానీకం నోరు విప్పడానికి ఇంత సమయం పట్టింది. మారెడుపల్లెకు చెందిన బిల్లీపురం నాగరాజు, సయ్యద్ అశ్రిన్ సుల్తానా అనే యువతి ప్రేమించుకుని పెళ్లి చేసుకున్నారు. ఎస్‌సీ వర్గానికి చెందిన నాగరాజును నడిరోడ్డు మీదే అతి కిరాతకంగా హత్య చేసినా బీజేపీ ఎస్‌సీ విభాగం, ఏబీవీపీ తప్ప మరెవరూ వెంటనే నోరు విప్పలేదు. దొంగలు పడిన ఆరుమాసాలకు అన్నట్టు సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యురాలు సుహాసినీ అలీ మొత్తానికి మే8న మొసలి కన్నీరు కార్చారు. కాంగ్రెస్, తెరాస, మిగిలిన ఆమాంబాపతు పార్టీలు ఇంతవరకు నోరెత్తలేదు. ఎందుకు?

# ఊసరవెల్లి ఉ



**హిం**దువుల చేతిలోనే కాదు, ఎవరి చేతిలో ఎవరు హత్యకు గురైనా, అంటే అవతలి వారి జీవించే హక్కును హరించినా అది నేరమే. మత విశ్వాసాలను అందుకు ఆధారం చేసుకుంటే అంతకంటే పెద్ద నేరం. దానిని ఎవరు ప్రశ్నించినా తప్పులేదు. కానీ ముస్లింల చేతిలో ఒక హిందువు మరణిస్తే హక్కుల కార్యకర్తలు, దళిత సంఘాల వారు ఎవరూ ఎందుకు నోరెత్తడం లేదు? ముస్లింల చేతిలో హిందువు చనిపోయినా పట్టించుకోనక్కరలేదని సూచనా? ముస్లింలు చంపితే నేరం కాదని భావించే స్థితికి సమాజం వచ్చిందా? హిందూ ముస్లిం ఐక్యతకు ఇలాంటి ఎంపిక చేసుకున్న మౌనం చక్కని మార్గమని నిర్ణయానికి వచ్చారా?దళిత సంఘాలు సైతం నోరు విప్పకపోవడం ఆత్మహత్యాసదృశం కాదా?

తమ వివాహం ఎక్కడికి దారితీసే అవకాశం ఉన్నదో ఆ ఇద్దరికీ తెలియకపోలేదు. వీరిది వికారాబాద్ వద్ద మర్పల్లి. పెళ్లికి ముందే సుల్తానా సోదరుడు (మొబిన్) ఈ పెళ్లీ ప్రేమ తక్షణం ఆపాలంటూ రెండుసార్లు హెచ్చరించి, వినక పోవడంతో సోదరికి ఉరి వేసి చంపడానికి ప్రయత్నిం చాడు. ఇది స్వయంగా సుల్తానాయే చెప్పింది. తరువాతే సుల్తానా, నాగరాజు హైదరాబాద్ వచ్చి ఆర్య సమాజ్ మందిర్‌లో పెళ్లి చేసుకున్నారు (ఈ జనవరిలో పెళ్లి తరువాత తన పేరును ఆమె పల్లవి అని మార్చుకుంది. ఇది తన పుట్టింటివాళ్లకు ఆచూకీ దొరకకుండానే. హిందూమతంలోకి మారడం వల్ల కాదు). ఆఖరికి సుల్తానా తల్లి కూడా నువ్వు ఈ పెళ్లి చేసుకుంటే నీ అన్న నిన్ను చంపుతాడు అని భయం వ్యక్తం చేసింది. కానీ నాగరాజు మాత్రం చావైనా, జీవితమైనా నీతోనే అని స్పష్టంగా చెప్పాడు. నీ కోసం నేను చనిపోవడానికి కూడా సిద్ధమేనని అన్నాడు. అశ్రిన్ సోదరుడే మొత్తానికి ఆమెకు వైధవ్యం తెచ్చిపెట్టాడు. మొబిన్ తీవ్రంగా కొట్టడం వల్లే తన తండ్రి నాలుగేళ్ల క్రితం చనిపోయాడని మరొక తీవ్రమైన విషయాన్ని కూడా అశ్రిన్ ఇటీవలే బయటపెట్టింది. కాగా నాగరాజు అతని తల్లిదండ్రు లకు ఏకైక సంతానం.

సరూర్‌నగర్ ఉదంతాన్ని తెరాస (ప్రభుత్వ) పోలీసులు తప్ప దేశంలోని చాలామంది పరువు హత్యగా కంటే, మతోన్మాదంతో ముడిపడిన అంశంగా పరిగణించడానికి మొగ్గు చూపుతున్నారు. 'ముస్లిం అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడన్న ఆక్రోశంతో దళితుడైన నాగరాజును ఆమె బంధువులు హత్య చేయడాన్ని ముస్లిం ఆలోచనాపరులం నిర్ద్వంద్వంగా ఖండిస్తున్నాం. ఏ విధంగా చూసినా ఈ హత్య అమానుషమైనది. మరీ ముఖ్యంగా ఇస్లామిక్ విలువలకు పూర్తిగా విరుద్ధమైనది. తీవ్రంగా వివక్షకు గురైన నల్లజాతి వారిని హృదయానికి హత్తుకున్న మొహమ్మద్ ప్రవక్త ఆదర్శానికి వ్యతిరేకమైనది'... ముస్లిం థింకర్స్ డయాస్ పేరుతో ఒక ప్రముఖ తెలుగు దినపత్రికలో (మే 7) వచ్చిన సంపాదక లేఖలోని తొలి వాక్యాలు ఇవి. 'హైదరాబాద్‌లో దళితుడైన నాగరాజును అతడి భార్య కుటుంబం చంపేసింది. వీళ్లు ముస్లింలలో అత్యున్నత కులానికి చెందిన సయ్యద్‌లు, కులం అనేది ప్రేమకు వ్యతిరేక మైనది. నాగరాజు, అశ్రిన్‌ల ఐక్యత క్రూరమైన కుల వ్యవస్థ మీద తిరుగుబాటు. నాగరాజు అమరు డయ్యాడు.' అంటూ ఖాలిద్ అనీస్ అన్సారీ (సోషియాలజీ ప్రొఫెసర్) ఇచ్చిన ప్రకటన కూడా అదే రోజు అదే పత్రికలో కనిపించింది. 'మతోన్మాదం మనల్ని నీచమైన సామాజిక పశువులుగా తయారు చేస్తోంది. ముస్లిం మహిళను పెళ్లాడినందుకు హిందూ పురుషుడిని చంపడం అనేది మానవ ఉనికికి అత్యంత వినాశకరమైనది. నిందితులను వీలైనంత త్వరగా శిక్షించాలి.' అంటూ అనికా నజీర్ అనే సామాజిక కార్యకర్త వ్యాఖ్యానించారు. 'హైదరా బాద్‌లో జరిగిన దళిత యువకుడు నాగరాజు పరువు హత్య టుక్డే టుక్డే గ్యాంగులకు చెంపపెట్టు వంటిది. యువకుడు కాకుండా అతడి ముస్లిం భార్య హత్యకు గురై ఉంటే ఇప్పుడున్న నిశ్శబ్దం స్థానంలో గందరగోళం చెలరేగేది. దళిత బిడ్డను హత్య చేస్తే టుక్డే గ్యాంగ్ నోరు మెదదపడం లేదు'.. ఇది కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ పట్నా నుంచి ఇచ్చిన ప్రకటనలోని భాగం. ఆయన దృష్టికోణం వేరుగా

ఉన్నా, అంచనా సరైనదే. అదే జరిగితే ఎన్నో నోళ్లు పెగలేవే.

ఇంతమంది ఈ హత్యను మతోన్మాదంతో కూడిన చర్యగా చెబుతున్నా తెలంగాణ రాష్ట్ర పోలీసులకు పరువు హత్యగా కనిపించడానికి ఉన్న కారణాలు వేరు. ముస్లిం యువకులు చేసే ఏ నేరాన్నయినా మాఫీ చేయడానికి ముందుండే మజ్లిస్ ఇత్తేహాదుల్ ముస్లిమీన్ నాయకులు ప్రభుత్వాన్ని శాసిస్తున్నారు. ఇలాంటి హత్యను ముస్లిం సమాజం అంగీకరించదు అంటూ ఆ పార్టీ నాయకుడు అసదుద్దీన్ లాంఛనంగా ఒక ప్రకటన విడుదల చేసినప్పటికి దానిని నమ్మడానికి ఎవరూ సిద్ధంగా లేరు. కొన్ని నెలల క్రితం, ఒక ముస్లిం యువతి కోరి ఒక హిందూ యువకుడి ద్విచక్ర వాహనం ఎక్కినందుకు ఆ వర్గ యువ మతోన్మాదులు హిందూ యువకుడిని చావగొట్టారు. అప్పుడు కూడా ఇలాంటివి ఇస్లాం అంగీకరించదు అని మాత్రమే ఓవైసీ కంటితుడుపు ప్రకటన ఇచ్చారు. ఈ ధోరణి

# దారవాదం

దేనికి నిదర్శనం?

ఇక బుజ్జగింపు రాజకీయాలకు ఆద్యులైన కాంగ్రెస్‌వాదులు ఎలాగూ మాట్లాడరు. కాటికి కాళ్లు చాచుకున్న కామ్రేడ్ల పార్టీ కూడా అంతే. పైన ఇచ్చిన వ్యాఖ్యలలో ఒకటి చెబుతున్నట్టు, అదే ఆ ముస్లిం యువతి హత్యకు గురై ఉంటే పరిస్థితి వేరుగా ఉండేది. కానీ అనుకోకుండా నాగరాజు హత్య దేశంలో చర్చనీయాంశంగా మారడానికి ఇవన్నీ కారణాలు కావడమే చిత్రం. ఎంపిక చేసుకున్న నిరసనలలోని దగాకోరుతనమే ఇప్పుడు వాళ్ల నిజాయితీని నిలదీసే శక్తిగా తయారయింది.. ఇందులో అరెస్టులు, అశ్రిన్ ఆక్రోశం వంటివన్నీ మరొకసారి చెప్పవలసిన అవసరం లేదు. వ్యవస్థలు తమంతట తాము కదలి ఈ అంశం గురించి వాకబు చేశాయి. నాగరాజు హత్యపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలియ చేయవలసిందిగా జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని, హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌ను, పోలీసు డైరెక్టర్ జనరల్‌ను ఆదేశించింది. కమిషన్ తనకు తానుగా ఈ ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ గవర్నర్ నివేదిక కోరారు. ఈ హత్య వెనుక పాప్యులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా ప్రమేయం ఉండవచ్చునన్న బీజేపీ గోషామహల్ (హైదరాబాద్) ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపణ మీద కూడా దర్యాప్తు అవసరం. అలాగే అశ్రిన్ ఆరోపించిన అంశాలు, చిన్న నాటి నుంచి మొబిన్ నేర మనస్తత్వం, తండ్రిని కొట్టి చంపడం వంటి విషయాలను కూడా వెలుగులోకి తేవడం అవసరం. పోలీసుల చర్య ఒక వర్గానికి అనుకూలంగా ఉందన్న ఆరోపణలను కూడా ప్రభుత్వం పట్టించుకోవాలి.


నాగరాజు, ఆశ్రిన్ పెళ్లి, తరువాత అతడి హత్య, అందులోని నిజాలు ఎస్‌సీ వర్గాలకు కొత్త దృష్టిని ఇస్తాయని, ఇవ్వాలని ఆశించాలి. పౌరసత్వం సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న సమయంలో అసదుద్దీన్ ఒవైసీ వంటి నాయకులు ఎస్‌సీ, ముస్లిం ఐక్యత గురించి పదేపదే ప్రకటనలు చేశారు. ముస్లిం పార్టీల నాయకులు కొందరు ఇలాంటి ప్రకటనలు చేయడం కొత్త కాదనీ, అది రాజకీయ ప్రయోజనం కోసమేనని చాలాసార్లు రుజువైంది. తాజాగా జరిగిన నాగరాజు హత్య దానిని ధ్రువీకరిస్తున్నది. ఎస్‌సీలను ముస్లింలు మతాంతరీకరణకు ఉపయోగించు కుంటారు. ఆ విధంగా ముస్లిం బలాన్ని పెంచుకునే వ్యూహంలో పావులను చేస్తారు. అంతేగాని, వారికి తమతో సమ స్థానం కల్పించరు. దీనిర్థం తమ వర్గ యువతులను ఇష్టానిష్టాలతో నిమిత్తం ఏకుండా ఎస్‌సీ వర్గాలకు ఇచ్చి రాజకీయ పెళ్లిళ్లు చేయమని కాదు. ఎక్కడో ఒకరో ఇద్దరో ప్రేమ పేరుతో



దగ్గరయినప్పటికీ అది కూడా సహించరని అర్థమయి పోయింది. ఎస్‌సీలను పార్టీ ఆఫీసులకు ఆహ్వానించ గలరే గానీ, సొంత ఇళ్లకు కాదు. జంటలో హిందువు హిందువుగా మిగిలిపోతే ఇలాంటి గతి పడుతుంది. మతం మారితే సంగతి వేరు. ఇక యువతికి మతం మారడం తప్పనిసరి. ప్రేమించినప్పుడు ప్రదర్శించిన విశాల హృదయం కుంచించుకుపోయి, మతమార్పిడి తరువాతే పెళ్లి అనే స్థితికి వస్తుంది. అందుకే దీనిని చాలామంది లవ్ జిహాద్‌గా పేర్కొంటున్నారు. ఎస్‌సీలు ముస్లింల వలలో పడకుండా ఉండడం దేశ హితానికి సంబంధించిన విషయమో, సంస్కరణకు సంబంధించిన విషయమో కాదు. ఇది ఎస్‌సీల అస్తిత్వానికి, ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం. తమ వర్గానికి చెందిన యువతిని వివాహం చేసుకున్నాడు కాబట్టి ఎస్‌సీని హిందువుగానే పరిగణించి చంపారు. నిన్న మొన్న ఇచ్చిన 'దళిత–ముస్లిం ఐక్యత' నినాదాన్ని కీమా చేశారు. క్రైస్తవుల కూడా దీనికి తీసిపోరు. వీళ్లు కాస్త నాజూకుగా గొంతు కోయగలరు. క్రైస్తవంలోకి మార్చినా పాత కుల వ్యవస్థ, వివక్ష నుంచి ఎస్‌సీలకు విముక్తి కలిగిన దాఖలాలు లేవు. వారు 'దళిత క్రైస్తవు'లే అవుతున్నారు. కొన్నిచోట్ల వారికి వేరే ప్రార్థనా స్థలాలు ఉన్నాయి. చిత్రంగా కమ్యూనిస్టులకు ఏడుపదుల తరువాత గానీ, కేంద్ర స్థాయి కమిటీలో ఎస్‌సీకి సభ్యత్వం ఇవ్వడానికి సమయం దొరకలేదు.

ఇస్లాంలోకి, క్రైస్తవంలోకి మతాంతరీకరణ వల్ల ఎస్‌సీల సామాజిక స్థితిగతులు మారవు. ఆ రెండు ఎడారి మతాలలోను ఆది నుంచి ఉన్న విభేదాలు, విద్వేషాల సంగతేమిటో తెలితే కదా! కాబట్టి ఎస్‌సీలు హిందూ సమాజంలోనే ఉంటేనే ఆత్మ గౌరవంతో జీవించగలరు. తమ హక్కులను గౌరవప్రదంగా సాధించుకోగలరు. హిందూ సమాజంలో సంస్కరణలకు అవకాశం ఉంది. ఆ మతాలలో ఆ ఊసే లేదు. ఎన్నటికీ యథాతథ స్థితే.

– జాగృతి డెస్క్



ఆజాదీ కా అమృత్ మహోత్సవ్



తెలుగువారి కళారూపాలలో అపురూపమైనది బుర్రకథ. అది ఉద్యమాలలో పుట్టింది. వాటి మధ్యే విస్తరించింది. ప్రజలను విశేషంగా ప్రభావితం చేసింది. దేశభక్తిని ప్రబోధించింది. రాజకీయ అవగాహన పెంచింది. పురాణాలను సామాజిక దృష్టికోణంతో గానం చేసింది. చరిత్రను వర్తమానానికి చోదకశక్తిగా బోధించింది. పేదల కన్నీటి గాథలను ఆర్ద్రంగా వ్యక్తీకరించింది. పల్లెలనూ, పట్టణాలనూ ఉర్రూతలూగించిన అద్భుత జానపద కళారూపం బుర్రకథ. జంగం కథ, యక్షగానం, హరికథల సమాహారమే బుర్రకథ. రసవత్తరమైన, సారవంతమైన, అచ్చమైన, స్వచ్ఛమైన తెలుగు కళాఖండమిది. తెలుగు మాట, తెలుగు పాట, తెలుగు వేషం, పలుకుబడి, తెలుగుదనం నిండిన మహత్తరమైన కళ.

# జాతీయోద్యమంలో జానపద స్వరం

బుర్రకథకు చాలా పర్యాయ పదాలున్నాయి. తందాన పాట, తంబూర కథ, డక్కీల కథ, గుమ్మెట కథ– ఈ కళారూపం పేర్లే. ప్రధాన కథకుడు చెప్పే ప్రతి మాటకూ ఇరుప్రక్కల ఉండే వంతలు 'తందాన' అంటూ వంత పాడడం వల్ల ఇది 'తందాన పాట' అయింది. తంబుర భుజంపై పెట్టుకొని ప్రధాన కథకుడు పాడుతూ, దాని శ్రుతిలో కథ చెప్పటం వల్ల 'తంబూర కథ' పేరు సార్థకమైంది. వంతలు చేతులలోని వాద్యాలను డక్కీలంటారు. అందువల్ల 'డక్కీల కథ' అయింది. వీటిని ఒక్కో ప్రాంతంలో ఒక్కొక్క రకంగా పిలుస్తారు. వాటిలో 'గుమ్మెట కథ' అన్న పేరుకే ఎక్కువ ప్రాచుర్యం.

**శ్రీనాథుడి ప్రస్తావన**

బుర్రకథ ప్రస్తావన శ్రీనాథుని క్రీడాభిరామంలో ఉంది. "ద్రుత తాళంబున" – అనే పద్యంలో గుమ్మెట మ్రోగిస్తూ చిందేసే ప్రక్రియగా వర్ణించాడు మహాకవి. ప్రారంభంలో మౌఖిక ప్రచారంలో తరతరాలుగా 'వీరగాథలు' సంక్రమించాయి. వీటి రూపాంతరమే 'జంగం కథలు'. వీరగాథల్లో శ్రవ్య లక్షణం ఉంటే, 'జంగం కథ'ల్లో దృశ్య లక్షణం ఎక్కువ. 'జంగం కథ' ఇద్దరితో సాగుతుంది. 20వ శతాబ్ది పూర్వార్ధంలో దీనికి ప్రచారం ఎక్కువ. జాతీయోద్యమంతో పాటు అనేక రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక ఉద్యమాలకు 'జంగం కథ' సాధనమైంది. రాజకీయ పక్షాల ప్రచారాలు జంగంకథతో ప్రారంభమయ్యాయి. ఆ సాంప్రదాయక వీరగాథలను ముఖ్యంగా జంగం కథలను అనుకరిస్తూ రెండవ ప్రపంచ యుద్ధకాలంలో (1942) గుంటూరు జిల్లా నుండి 'నాజర్' ప్రభావంతో బుర్రకథలు బాగా వ్యాప్తిలోకి వచ్చాయని ఆచార్య తంగిరాల సుబ్బారావు అభిప్రాయం.



సుంకర సత్యనారాయణ, కాకుమాను సుబ్బారావులు ఇప్పటి బుర్రకథకు ఒక రూపాన్ని తీసుకువచ్చారు. నాజర్ ప్రవేశంతో ఈ కళారూపం బాగా విస్తరించింది. ఒక్కొక్క సామాజిక సంఘటనతో ఒక్కొక్కరి కథ ఆవిర్భవించింది. బుర్రకథలో ముగ్గురు కళాకారులుంటారు. ప్రధాన కథకుడితో పాటు రాజకీయ వ్యాఖ్య చెప్పే పాత్ర, కేవలం హాస్యం కోసం మరొక పాత్ర ఉంటాయి. అందుకే ఈ ప్రక్రియలో సమయానుకూలంగా, ఆశువుగా అనేక రాజకీయ, సామాజిక విషయాలు చొప్పించడానికి అవకాశం ఉంటుంది. స్థానిక చరిత్రలు, సమస్యలు మొదలు అంతర్జాతీయ వాదవివాదాల వరకు బుర్రకథకు ఇతివృత్తాలుగా ఇమిడిపోయాయి. ఇందుకు ఫాసిజాన్ని నిరసిస్తూ వచ్చిన 'టాన్యాకథ', వలసవాదాన్ని నిరసిస్తూ 'కష్టజీవి', 'బెంగాలు కరువు' ఉదాహరణలుగా చెప్పుకోవచ్చు. దేశచరిత్ర ఘనతను, దేశ ఔన్నత్యాన్నీ ఈ కథలలో వివరిస్తూ ఉంటారు.

పురాణగాథలు, చారిత్రకాంశాలు కూడా బుర్రకథలుగా ప్రజల ముందుకు వచ్చాయి. పురాణగాథలను కూడా సామాజిక సంఘర్షణకు, చెడు మీద మంచి సాధించిన విజయాన్ని చెప్పే ఇతివృత్తాలుగా మలుచుకోవడం కనిపిస్తుంది. జాతీయోద్యమంలో ఝాన్సీ లక్ష్మీబాయి, రాణీ రుద్రమదేవి, ఛత్రపతి శివాజీ, అల్లూరి సీతారామరాజు, కన్నెగంటి హనుమంతు వంటివి బుర్రకథల రూపంలో ప్రజలను ఉత్తేజపరచాయి. పలనాటి యుద్ధం, బొబ్బిలియుద్ధం, శ్రీకృష్ణదేవరాయ చరిత్ర, మంత్రి తిమ్మరుసు వంటి కథలు ప్రజల్లో గత వైభవాన్ని, శౌర్య పరాక్రమాలను స్మరింపజేసి వర్తమాన కర్తవ్యమైన స్వాతంత్ర్యం పోరాటానికి ప్రజల్ని ఉద్యుక్తుల్ని చేశాయి.

**ఝాన్సీ లక్ష్మీబాయి కథ**

ఝాన్సీరాణి చరిత్రను వారణాసి సత్యనారాయణ, దంటు కృష్ణమూర్తి బుర్రకథలుగా రాశారు. కృష్ణమూర్తి కథ వారణాసి వారి కథ కంటే ప్రసిద్ధం. కథారంభంలో "వినరా! భారతపుత్రా! ఝాన్సీ వీరగాథ నేడు" అంటారు. 19వ శతాబ్ది నాటికి బ్రిటిష్ పాలన విస్తరిస్తుంది. మహారాష్ట్రలో రెండో బాజీ పీష్వాను ఆంగ్లేయులు మభ్య పెట్టి సాలుకు 8 లక్షల రూపాయలు పించన్ ఏర్పాటుచేసి రాజ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అతని తమ్ముడు చిమాజీ పీష్వా కాశీలో ఉండేవాడు. ఇతని మిత్రుడు మోరోపంత్ తాంబే

అనే బ్రాహ్మణుడికి సహాయం చేసేవాడు. అతడు చనిపోయిన వెంటనే మోరోపంత్ తన కుమార్తె ఝాన్సీ లక్ష్మీబాయి, (మనూబాయి) భార్యతో కలిసి బాజీరావు పీష్వా దగ్గరకు చేరాడు. బాజీరావు పీష్వా తన దత్తపుత్రుడైన నానా సాహెబ్‌తో పాటు 'మనుబాయి'కి విద్యాబుద్ధులు నేర్పించాడు. ఝాన్సీ సంస్థానాధిపతి గంగాధరరావు భార్య చనిపోగానే 'మనూబాయి'ని వివాహం చేసుకున్నాడు. ఒక కుమారుడు జన్మించి వెంటనే చనిపోయాడు.

ఆ దిగులుతో గంగాధరరావు మంచం పట్టాడు. చివరి రోజుల్లో ఆనందరావు అనే బాలుని దత్తత చేసుకుని మరణించాడు. ఆంగ్లేయులు ఆ దత్తత చెల్లదని ఝాన్సీ సంస్థానాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్వేచ్ఛా జీవన ప్రవృత్తి ఉన్న లక్ష్మీబాయి అదును చూసి తన సైన్యంతో ఆంగ్లేయులపై దాడి చేసి తన సంస్థానాన్ని స్వాధీనపరచుకొంది. దెబ్బతిన్న బ్రిటిష్‌వారు లక్ష్మీబాయిపై క్రోధంతో పెద్ద సైన్యబలంతో, మారణాయుధాలతో ఝాన్సీ కోటను ఆక్రమించుకొన్నారు. మరలా తన కోటను స్వాధీనం చేసుకొనేందుకు లక్ష్మీబాయి నానాజీ వంటి మిత్రులతో కలిసి ప్రయత్నించింది. కొందరు స్వదేశీ వెన్నుపోటుదార్లకు కుట్ర వల్ల ఫలితం దక్కలేదు. ఊపిరి ఉన్నంతవరకు స్వతంత్రంగా పోరాడి అసువులు బాసిన వీర నారీమణి ఝాన్సీరాణి లక్ష్మీబాయి. కథకుడు ***"భరతఖండపు మహిళలు / తిరుగులేని శక్తి స్వరూపుణులనీ/ధర చాటినట్టి ధన్య వీరఝాన్సీకి మనము జోహారులనియె"***– అంటూ ఆమె సాటిలేని ధైర్య స్థైర్యాలను ప్రబోధించి యువకుల్లో వీరత్వాన్ని ప్రదీప్తం చేసి స్వాతంత్ర్య సాధనకు దోహదం చేశాడు రచయిత.

రచయిత ప్రశంసిస్తూ ***"ధరిత్రి మోసిన ధీరసుతులలో జ్యేష్ఠుండితయ్యా! భక్తి ప్రపత్తుల కీర్తి ప్రతిష్టల బంధుమిత్రుడీతడే / పరస్త్రీలను గౌరవించు సత్శీలుడితడయ్యా!"*** శౌర్య ధైర్య స్థిర చిరునామాగా శివాజీ గుణగణాలను రచయిత గొప్పగా కీర్తించాడు.

శివాజీ బీజాపూర్ దుర్గాన్ని వశపరచుకొనేందుకు ప్రయత్నం చేసే సందర్భంలో అది తెలిసిన సుల్తాన్ శివాజీ తండ్రిని బంధించి తనకు నష్టపరిహారం కావాలన్నాడట. వెంటనే శివాజీ అగ్గిపిడుగై ***'పండు ముసలిని బంధించుట/ పరుషం కాదు సుల్తాన్" గుండెలుంటే ముందుకొచ్చి/ఖడ్గమునెదురొడ్డి చూడమన్నాడు".***

బీజాపూర్ సుల్తాన్ తల్లి శివాజీని రాజీకి రమ్మని పిలిచి కత్తి దూసే ప్రయత్నం చేయగా శివాజీ అఫ్జల్‌ఖాన్‌ను అంతమొందించాడు. ఈ వార్త తెలిసిన వెంటనే ఔరంగజేబు శివాజీని బంధించి తెమ్మని తన సేనాని షాయిస్తాఖాన్‌ను పంపించాడట – అతడు శివాజీలేని సమయంలో దుర్గాన్ని ముట్టడించి కోటలో




స్వేచ్ఛా జీవన ప్రవృత్తి ఉన్న లక్ష్మీబాయి అదును చూసి తన సైన్యంతో ఆంగ్లేయులపై దాడి చేసి తన సంస్థానాన్ని స్వాధీన పరచుకొంది. ఊపిరి ఉన్నంతవరకు స్వతంత్రంగా పోరాడి అసువులు బాసిన వీర నారీమణి ఝాన్సీరాణి లక్ష్మీబాయి. కథకుడు *"భరతఖండపు మహిళలు / తిరుగులేని శక్తి స్వరూపుణులనీ/ధర చాటినట్టి ధన్య వీరఝాన్సీకి మనము జోహారులనియె"*– అంటూ ఆమె సాటిలేని ధైర్య స్థైర్యాలను ప్రబోధించి యువకుల్లో వీరత్వాన్ని ప్రదీప్తం చేసి స్వాతంత్ర్య సాధనకు దోహదం చేశాడు రచయిత.

**శివాజీ మహరాజ్ గాథ**

జాతీయోద్యమంలో ప్రజలను గొప్పగా ప్రేరేపించిన వీర శివాజీ చరిత్రను 'మహరాజ్ శివాజీ' పేరుతో వారణాసి సత్యనారాయణ 'శివాజీ ఛత్రపతి' పేరుతో దంటు కృష్ణమూర్తి, 'తందాన తానా! వీర శివాజీ' పేరుతో కవుల ఆంజనేయశర్మ, 'ఛత్రపతి శివాజీ' పేరుతో షేక్ బాపూజీ బుర్రకథలుగా రచించారు. దంటు కృష్ణమూర్తి 'శివాజీ ఛత్రపతి' బుర్రకథను ***"వీరశివాజీ చరితము/ నినాదం భారతీయ పుత్రా!"*** అంటూ ప్రారంభించాడు. 17వ శతాబ్దంలో జన్మించిన భారతీయ వీరుల్లో ప్రముఖుడు శివాజీ. తల్లి జిజా బాయి. తండ్రి షాహాజీ.

జిజా బాయి తన కుమారుడు శివాజీకి ఆర్షధర్మాన్నీ, భారతీయ పురాణాలను నూరిపోస్తూ, క్షత్రియోచిత విద్యలతో తీర్చిదిద్దింది. ఆ విషయాన్ని షేక్ బాపూజీ ***"ఉగ్గుపాలతో వీరగాథ నేర్పె / శయ్యా జోలలో శూర చరితలు కూర్చె'*** అంటాడు. సమర్థ రామదాసు శివాజీ ఆధ్యాత్మిక గురువు. శివాజీ శౌర్యప్రతాపాలను పరీక్షించదలచిన సమర్థ రామదాస స్వామి, ***'నాయనా! శివాజీ! నాకు పులి పాలు కావాలి"*** తెమ్మని ఆజ్ఞాపించాడు. ఆ సమయంలో కథారచయిత ***"శివాజీ బలమో /గురుభక్తి ఫలమో/ పంతం వీడి చెంత చేరిన పులి / పాలను ఇచ్చిందా! సంతసాన పులి పాల పాత్ర/ గురుచెంత చేర్చె శివాజీ"*** అంటూ కథకు అందమైన కల్పనను, అందులో ఔచిత్యాన్ని కూడా జోడించాడు. గురువు ఆశ్చర్యంతో "మహరాష్ట్రమున మహరాజువై ఘనతకెక్కుము" అని ఆశీర్వదించి పులిపాలు తాగించాడట. ***"ఛత్రపతిగా చరితకెక్కెను/ మహారాష్ట్రమును మహరాజై ఏలెను"*** అంటూ శివాజీ ధైర్యస్థైర్యాలను




డా॥ పి.వి.సుబ్బారావు
9849177594
రిటైర్డ్ ప్రొఫెసర్, 9849177594


డేరా వేసి భార్యతో సహా ఉన్నాడు. అది తెలిసిన శివాజీ ఒకరోజు రాత్రి డేరాలో చొరబడి ఖాన్‌ను "నిద్రలేరా! అని గర్జింపగా" అతడు నివ్వెరపడి నేలపై దొర్లాడు. అతడి భార్య నల్లని ఘోషా దుస్తుల్లో "అన్నా! ఆగు. పరస్త్రీని తల్లిగా, చెల్లిగా భావిస్తావన్న ఆశతో అర్థిస్తున్నా"నని వేడుకొంది. వెంటనే శివాజీ, ఎత్తిన ఖడ్గం దించి ఎరుగను. కాబట్టి అతడి చేతివ్రేళ్లను ఛేదించనిమ్మని నరికివెళ్లి పోయాడు. ఆ విషయం తెలిసిన ఔరంగజేబు శివాజీని బంధించి ఖైదులో పెట్టాడు. మహారాష్ట్రను మరో సుల్తాన్‌కు అప్పగించాడు. శివాజీ మరో ఎత్తుగడతో "ఔరంగజేబు నాకు భవానీ పూజకు అవకాశం కల్పించిన మీకు నేను లొంగినట్లేనని" చెప్పాడు. శివాజీ లొంగుతాడన్న ఆశతో శివాజీ ఉన్న ఖైదుకు భవానీ పూజా సామగ్రి పంపమని" ఔరంగజేబు సేవకులను ఆజ్ఞాపించాడు. పూజా నిమిత్తంగా ఏర్పాటు చేసిన మిఠాయి గంపలో దాగిన శివాజీ ఖైదు నుండి పారిపోయాడు. అక్కడ తన జాగీరుదార్లంతా జైజై నినాదాలతో ఘనస్వాగతం పలికారు. గురువర్యుడు సమర్థ రామదాసు రత్నకిరీటంతో అలంకరించి ఛత్రపతి బిరుదుతో సత్కరించాడు. శివాజీ సామ్రాజ్యాధినేతగా రాజ్యాన్ని విస్తరించాడు. మసీదులను ఆదరించాడు. పరస్త్రీలను గౌరవించాడు. వీరశివాజీ సాహసోపేత గాథ దేశభక్తి తత్పరులైన యువకులను స్వాతంత్ర్య సాధనకు గొప్పగా ప్రేరేపించింది.

**అల్లూరి అమరగాథ**

జాతీయోద్యమంలో అల్లూరి సీతారామరాజు సాహసగాథ తెలుగువారినే కాక, ఇతరరాష్ట్రాల ప్రజలను సైతం

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్

పులకింపజేసింది. జాతీయోద్యమ సాహితీ ప్రక్రియల్లో నాటకం, బుఱ్ఱకథ వంటి వాటికి సీతారామరాజు ఇతివృత్తం ఆరాధ్యమైంది. అల్లూరి ఇతివృత్తంపై చాలా బుర్రకథలు వచ్చాయి. బూరెల సత్యనారాయణమూర్తి, దంటు కృష్ణమూర్తి, సుంకర సత్యనారాయణ వంటివారు బుర్రకథలు రాశారు. వాటిలో సుంకర కథ నాజర్ గానంతో బాగా ప్రసిద్ధమైంది.

సీతారామరాజు భారత స్వాతంత్ర్యం కోసం గోదావరి లోయలో, విశాఖ మన్యంలో ఉన్న కోయలు, బగతలు వంటి గిరిజనులను సమీకరించి 1922–24 ప్రాంతాల్లో పెద్ద విప్లవాన్ని లేవదీశాడు. గాము గంటం దొర, గాము మల్లుదొర, అగ్గిరాజు, పడాలు మొదలైన గెరిల్లా యోధులు రామరాజు సైన్యంలో ఉన్నారు. పోరును అణచివేయడానికి బ్రిటిషువారు మొదటి రిజర్వ్‌పోలీసు దళాలను ప్రయోగించారు. రామరాజు గెరిల్లా సైన్యం అర్ధరాత్రివేళ వారి తుపాకులను దోచుకొని తరిమికొట్టింది. తర్వాత ఆంగ్లేయులు గెరిల్లా పోరాటంలో నిపుణులైన 'కవర్టు–హైటర్' – అనే తెల్లదొరల నాయకత్వంలో దళాలను పంపించారు. సీతారామరాజు మల్లు సోదరులను, పడాలును పంపించి ఆంగ్ల సేనానులైన 'కవర్టు–హైపరులను' చంపించాడు. సీతారామరాజు చేస్తున్న గెరిల్లా యుద్ధానికి బ్రిటిష్ ప్రభుత్వం భయపడి పారిపోయింది. బ్రిటిష్ ప్రభుత్వం మర తుపాకులతో, మర ఫిరంగులతో, ఘూర్కాసేనలను అసంఖ్యాకంగా దింపింది. అయినా గెరిల్లా పోరాటంలో ఆరితేరిన రామరాజుతో యుద్ధం చేయలేక ఉక్రోషంతో గిరిజన గూడేలను తగలబెట్టి స్త్రీలను, పిల్లలను హింసించారు. గాము మల్లుదొరవాళ్లకు పట్టుబడ్డాడు. ఆంగ్ల సైనికులు సీతారామరాజు జాడ చెప్పమని గిరిజనులను చిత్రహింసలు పెట్టారు. సీతారామరాజు తన మూలంగా గిరిజనులు బాధపడటం ఇష్టంలేక తానే ఆంగ్ల సైనికులకు లొంగిపోయాడు. వారు కాల్చి చంపారు.

ఈ కథలో రచయిత గోదావరీ తీరంలో అరణ్య సౌందర్యాన్ని వర్ణిస్తూ *"నగ శిఖరంబుల నుండి దూకుటానదులక్కు అలవాటు / సొగసు తుంపరులిట తుషార మున నెగసియాడుచుండు/ పౌరుషమును క్రాంతిని శాంతిని–వనము పూయుచుండు జలజల ప్రవహించెడి సెలయేరుల– కలకల నాదములు/ పలు రకంబులగు పక్షులు తమ శ్రుతి గలిపి పాటపాడు / స్వాతంత్ర్యము నా జన్మ హక్కేయని / శబ్దించును వనము –"*


గోదావరీ నదీ తీర పరిసరాల్లో సొగసైన తుంపరులు తుషార బిందువుల్లా ఆహ్లాదం కలిగిస్తాయట. గోదావరీ తీరవనంలో చెట్లు పౌరుషపు క్రాంతినీ, శాంతినీ పూలుగా పూస్తున్నాయట–ఆ పరిమళాల ఆస్వాదనతో గిరిజనుల్లో పౌరుషోద్రేకాలు పెల్లుబికేయట. జలజల ప్రవహించే సెలయేటి కలకల మధుర నాదాల్లో "స్వాతంత్ర్యము నా జన్మహక్కే" అన్న నినాదం వనంలో మార్మోగుతుందనీ, స్వాతంత్ర్యం సాధనకు ప్రకృతి కూడా సహకరించి నినదిస్తుందని వర్ణించడం ఎంతో ఔచిత్యంగా ఉంది.

మన్యంలో గిరిజనులు పండ్లు, దుంపలు తింటూ స్వేచ్ఛగా జీవించేవారు. కాని పరాయి పాలకులు వారి స్వేచ్ఛను హరించి, ఎన్నో బాధలు పెట్టేవారు. వారు అనుభవించే బాధలను రచయిత హృదయ విదారకంగా వర్ణించాడు.

***"దేశమంతటిని దోచుకొన్న పరదేశ ప్రభుత్వంబు***
***నాశముజేయుచు దోచుకొనుట తన నాగరికతనము***
***కానన సీమకు రయమున జనవి – జ్ఞానమెత్తుననుచు***
***పాదము మోపీ మోపుటే తడవుగ – ప్రభుత్వమా ప్రజల***
***ఆదరించదామెను స్వాతంత్ర్యము నణచజూచెగాని***
***ముందుగనడివి రిజర్వ్ చేసి ఖా మందులమన్నారు***
***పండులు స్వేచ్ఛగ తినెడి దుంపలను ప్రజలు తినిన శిక్ష***
***పచ్చగ పెరిగిన పచ్చిక నచ్చటి పశువులంటరాదు***
***అచ్చట నల్లే యెండిపోవలె – అన్యులంటరాదు***
***మందుటాకలి నోర్వలేక యే మన్యంవాసియైన***
***పండుగోసితినెనా, యిక వానిని పీల్చెడి జమీందార్ల నిచట***
***నిలిపిన రీతిగ ముఠాదార్లనట నెలకొల్పిరి వారు"***

బ్రిటిష్ ప్రభుత్వం లంచగొండి, అవినీతి పరులకు ఉద్యోగాలిచ్చి వర్గభేదాలు లేని మన్యంలో చీలికలతో ముఠాదార్లు, కూలీలు, రైతులు అనే వర్గాలను సృష్టించింది. మన్యంలో సంపదలను కొల్లగొట్టి ఓడలపై తరలించాలంటే రహదారులు అవసరమయ్యాయి. అందుకే రోడ్లు, వేయించాలనుకున్నారు. దుర్మార్గుడైన బాస్టియన్ అనే అధికారి అడవి జాతులవారిని నానా బాధలు పెట్టి హింసించేవాడు. రచయిత వాడిని ***"మూర్తీభవించిన అవగుణాల దిట్ట / అవినీతి పాపాలపుట్ట"***గా వర్ణించాడు. రోడ్లు వేయించే కాంట్రాక్టు పనిని మరొకరి పేరుతో తానే తీసుకొని కూలీలకు ఆరణాల కూలీ బదులు, రెండణాలు కూలీ యిచ్చి నాలుగణాలు దోచుకొనేవాడు. ఎవరైనా ప్రశ్నిస్తే వారిని హింసించేవాడు. రచయిత వారి దైన్య స్థితిని ***"భళాభళా నోయ్ తమ్ముడా ॥సై॥ బాయీ /అడివి పండ్లు వేలున్నవీ ॥సై॥ అంటుకుంటే /యమ బాధ ॥సై॥ వెదురు బియ్యమేయున్నవీ / పిడికెడు నమలిన శిక్షరా ॥సై॥"*** అని వర్ణించారు. ఆకలి బాధ తట్టుకోలేక మన్యం ప్రజలు చింతంబలి తాగి, జ్వరాలతో మందులిచ్చే నాథుడు లేక దయనీయంగా మరణించారు.

సీతారామరాజు దారుణంగా బ్రిటిష్‌వారి తుపాకీ గుండ్లకు బలై మరణించిన సందర్భంలో రచయిత ***"రాలిన దొక నక్షత్రంబవనికి – రామరాజు ఒరిగె / కూలీ రైతుల కల్పవృక్షమట కూలిపోయెను / తలచి రాజు నా మన్య సోదరులు వలవల యేడ్చారు /జలజల కన్నీరొలుకబోసెదరు తెలుగుదేశమంతా"*** – ప్రజలంతా ముక్తకంఠంతో రామరాజు ధైర్య సాహసాలను సంస్మరిస్తూ స్మృతి


నాజర్

సీతారామరాజు భారత స్వాతంత్ర్యం కోసం గోదావరి లోయలో, విశాఖ మన్యంలో ఉన్న కోయలు, బగతలు వంటి గిరిజనులను సమీకరించి 1922–24 ప్రాంతాల్లో పెద్ద విప్లవాన్ని లేవదీశాడు. రాజు దారుణంగా బ్రిటిష్‌వారి తుపాకీ గుండ్లకు బలై మరణించిన సందర్భంలో రచయిత *"రాలిన దొక నక్షత్రంబవనికి – రామరాజు ఒరిగె / కూలీ రైతుల కల్పవృక్షమట కూలిపోయెను / తలచి రాజు నా మన్య సోదరులు వలవల యేడ్చారు / జలజల కన్నీరొలుకబోసెదరు తెలుగుదేశమంతా"* – ప్రజలంతా ముక్తకంఠంతో రామరాజు ధైర్య సాహసాలను సంస్మరిస్తూ స్మృతి గీతాలను ఆలపించారు. రచయిత తెలుగువారి దైన్య స్థితిని ఆవేదనతో "తెలుగువారు మూడుకోట్లు జీవచ్ఛవాలయ్యారని" విలపించాడు.



శౌర్యమంటే 'కన్నెగంటి'గా సృష్టికర్త బ్రహ్మ రూపొం దించాడని చెప్పడం రమణీయం. పుల్లరి కోసం పేద రైతులను దోచుకొనే తెల్లవారిని ఎదిరించి నిలిచాడు.

గీతాలను ఆలపించారు. రచయిత తెలుగువారి దైన్య స్థితిని ఆవేదనతో "తెలుగువారు మూడుకోట్లు జీవచ్ఛవాలయ్యారని" విలపించాడు. ఆచార్య తంగిరాల సుబ్బారావు "బుర్రకథా రచనకు ఈ బుర్రకథ ఒక లక్షణ గ్రంథం. సాహిత్యపరంగా ఇంత ఉత్తమమైన కథ మరొకటిలేదు. ఇందులో అడుగడుగునా గొప్ప కవిత్వం ప్రత్యక్షమవుతుంది. ఆనాటి జాతీయోద్యమానికి ఇది ప్రతిబింబమైన రచన" అని వ్యాఖ్యానించారు. (రక్తతిలకం–వీరపాణం పీఠిక).

**కన్నెగంటి హనుమ వీరగాథ**

కన్నెగంటి హనుమంతు 1870 ప్రాంతంలో పలనాడులోని మించాలపాడు గ్రామంలో కన్నెగంటి అచ్చమ్మ, వెంకటయ్య దంపతులకు జన్మించాడు. రచయిత ***"వినరా! సోదర కన్నెగంటి హనుమంతు ఘనచరిత్ర / సమరయోధుడు తెలుగు వీరుడు కన్నెగంటి హనుమంతు"*** – అని కీర్తించాడు. ***"కన్నులురమితే తొలకరి మెరుపు/ గర్జించాడా సింగమే వురుకు/ పిడికిలెత్తితే పిడుగైజారు/అడుగుకదిపితే కొండలే ఊగు/అష్టదిక్కులే హనుమంతుడన్న/పిక్కటిల్లి తెగ ప్రతిధ్వనించు / శౌర్యములే కన్నెగంటిగా/ సృష్టిచేసె విధికర్తను బ్రహ్మ"*** అంటూ కన్నెగంటి ధైర్య సాహసాలను రచయిత అనితర సాధ్యంగా వర్ణించాడు. శౌర్యమంటే 'కన్నెగంటి'గా సృష్టికర్త బ్రహ్మ రూపొందించాడని చెప్పడం రమణీయం. పుల్లరి కోసం పేద రైతులను దోచుకొనే తెల్లవారిని ఎదిరించి నిలిచాడు. రైతులకు అండగా నిలిచి మించాలపాడు గ్రామంలో విప్లవ సైనిక శిబిరాన్ని నిర్వహించాడు. రూథర్‌ఫర్డ్ మిలిటరీ సేనతో తరలి వచ్చి గ్రామకరణం సదాశివయ్యను హనుమంతు దగ్గరకు రాయబారిగా పంపించాడు. వారు హనుమంతుని ప్రలోభపెడుతూ "ప్రస్తుతము నా మద్దతు పన్నుల పాశ్చాత్యుల కప్పగింపుము. చుట్టూ నలభై ఐదు పల్లెల ఎస్టేటు ఏలు కొమ్మని" చెప్పారు. ఆ రాయబారాన్ని తిప్పికొట్టి "పలనాటి సంపదతో పెరిగి పాశ్చాత్యులకు వత్తాసు పలకడానికి నీకు సిగ్గులేదా?" అని రాయబారిగా వచ్చిన గ్రామకరణం సదాశివయ్యను నిందించాడు. పాశ్చాత్యులెవ్వరూ మించాలపాడులో కనిపించరాదని హెచ్చరించి పంపించాడు. ఉగ్రుడైన రూథర్‌ఫర్డ్ మిలటరీ సేనతో దండెత్తి వచ్చి కన్నెగంటి హనుమంతుని తుపాకులతో కాల్చి చంపాడు.

ఆ సందర్భంలో రచయిత, ***"స్వరాజ్యమిమ్మని సేనతో కదిలెను సుభాష్‌చంద్రబోస్/ దండి సత్యాగ్రహానికి గాంధి తరలినాడు /*** – కన్నెగంటి వీర మరణంతో యావత్ భారతదేశం జాగృతమైంది. దేశభక్తి తత్పరులంతా ఉద్యమించారు. స్వాతంత్ర్యం సాధనకు కన్నెగంటి వంటి వీరుల ప్రాణత్యాగం బలీయమైన కారణమైంది. ఇక్కడ భారత స్వాతంత్ర్యోద్యమం కొనసాగింపును అద్భుతంగా సూచించారు.

పద్మశ్రీ నాజర్ పల్నాటి యుద్ధం, బొబ్బిలియుద్ధం; పాలడుగు నాగయ్య తందాన తాన బాలచంద్రుడు; పోలు శేషగిరిరావు శ్రీకృష్ణదేవరాయచరిత్ర, దండు కృష్ణమూర్తి రుద్రమదేవి కథ, తిమ్మరుసు మంత్రి కథ గత వీరుల శౌర్య పరాక్రమ ప్రాభవాలను స్మరింపజేసి ప్రజలను జాతీయోద్యమంలో దేశభక్తి తత్పరులుగా ప్రేరేపించాయి. అప్పటి నిరక్షరాస్యులైన జానపదులను బుర్రకథలు ప్రేరేపించి వారిలో స్వాతంత్ర్య దీక్షను రేకెత్తించాయి. రచయితల రచనల ప్రేరణ, ప్రజల దేశభక్తి పరాయణత్వం, నాయకుల త్యాగ తత్పరతల స్వాతంత్ర్య సాధనకు కారణాలయ్యాయి. ★

# అతి పురాతన సూర్యదేవాలయంలో..

కోణార్క్ సూర్యదేవాలయం (ఒడిశా) ఎంతో పురాతనమైనది. అంతకు మించి పురాతనమైనదిగా ప్రసిద్ధిగాంచినది దక్షిణ కశ్మీర్‌లో ఉంది. అనంతనాగ్ జిల్లా, మట్టాన్‌లో ఉన్న మార్తాండ దేవాలయంగా ఇది చరిత్ర ప్రసిద్ధమైంది. శతాబ్దాలుగా ఒక శిథిల దేవాలయంలా పడి ఉన్న ఈ ఆలయం 370 ఆర్టికల్ తొలగించిన తరువాత మళ్లీ వైభవం సంతరించుకోబోతున్నది. నవగ్రహ అష్టమంగళం శుభ సందర్భంగా మే 8వ తేదీన జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఈ ఆలయంలోనే పూజలు చేశారు. ఆయనతో పాటు అనేక మంది స్థానికులు, కశ్మీర్ పండిత్‌లు కూడా పాల్గొన్నారు. ఈ ఆలయంలో పూజల ద్వారా నిజమైన ఆధ్యాత్మిక అనుభూతి కలిగిందని గవర్నర్ చెప్పారు. ఈ ఆలయం ఒక ఎత్తయిన ప్రదేశంలో నిర్మించారు. ఇక్కడ నుంచి చూస్తే కశ్మీర్ లోయంతా కనిపిస్తుంది. చాలా హిందీ సినిమాలలో ఈ ఆలయాన్ని, ఆ ప్రాంగణాన్ని ఉపయోగించుకున్నారు. కశ్మీరీ వాస్తుశిల్పానికి ఈ ఆలయమే ఉదాహరణగా చెబుతారు. ఇందులో గాంధారి, గుప్తా, చైనీస్ వాస్తు శిల్ప శైలులు మిళితమై ఉంటాయి. నిజానికి ఈ స్థలంలో క్రీస్తుపూర్వం 3007లో



పాండవుల వారసుడిగా చెప్పుకునే రాజా రామ్‌దేవ్ ఒక ఆలయాన్ని కట్టి, భాస్కరుడికి అర్పించాడు. తరువాత లలితాదిత్యుడు దానిని అభివృద్ధి చేశాడు.


8వ శతాబ్దానికి చెందిన ఈ ఆలయం భారతదేశంలో ఉన్న సూర్య దేవాలయాలలోనే అతి పురాతనమైనది. పూజా కార్యక్రమం తరువాత గవర్నర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో పురాతన కట్టడాలను, సాంస్కృతిక కేంద్రాలను పునరుద్ధరించడానికి ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. క్రీస్తుశకం ఎనిమిదో శతాబ్దానికి చెందిన పాలకుడు లలితాదిద్య ముక్తపీడ ఈ ఆలయం నిర్మించాడని కల్హణుడు రాశాడు. మరొక కశ్మీరీ చరిత్రకారుడు, కవి జోనరాజా ఇచ్చిన వివరాల ప్రకారం సికిందర్ షా మిరి ఈ ఆలయాన్ని కూలగొట్టాడు. ఈ విధ్వంసం వెనుక మొత్తం కశ్మీరీ సమాజాన్ని మతం మార్చాలన్న తపన కూడా ఉందని జోనరాజా చెబుతాడు. ఈ ఆలయాన్ని పడగొట్టవలసిందిగా సూఫీ బోధకుడు మీర్ మహమ్మద్ హమదాని ఆదేశించాడట.

కశ్మీర్ వైవిధ్యానికీ, విద్యలకీ ప్రసిద్ధిగాంచింది. రాష్ట్రంలో ఉన్న అనేక పురాతన కట్టడాలను, మత సాంస్కృతిక నిలయాలను జీర్ణోద్ధరణ గావిస్తామని, అవే మనకు సత్యాన్ని చూపిస్తాయని గవర్నర్ అన్నారు. ఇంత గొప్ప నేల తద్వారాశాంతి సౌభ్రాత్రాలతో విలసిల్లుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్న జమ్ముకశ్మీర్‌లో ప్రతి వ్యక్తికి ధైర్యం, స్థిర నిశ్చయం సిద్ధించాలని కోరుకున్నానని గవర్నర్ వెల్లడించారు. స్వేచ్ఛ సమత్వం కలిగిన సమాజం ఆవిర్భావానికి జరుగుతున్న కృషికి ఆశీస్సులు కావాలని కోరినట్టు కూడా ఆయన తెలియచేశారు. ★

# భారత్‌కు పెరిగిన

**ప్రపంచంలో రాజకీయంగా భారత్ పాత్ర కీలకంగా మారుతోందనడానికి ఇటీవలి పరిణామాలే ఉదాహరణ. ముఖ్యంగా రష్యా–ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యం నుంచి ప్రపంచ క్రమంలో శరవేగంగా మారుతున్న పరిణామాలు 'భారత్‌ను కేంద్రస్థానం'లో నిలబెట్టాయి. అమెరికా, రష్యా, బ్రిటన్, జపాన్, యూరోపియన్ యూనియన్, ఆఫ్రికా దేశాలు, ఇస్లామిక్, నార్డిక్ దేశాలు (డెన్మార్క్, ఫిన్లాండ్, ఐస్‌ల్యాండ్, నార్వే, స్వీడన్) సమస్య పరిష్కారానికి భారత్‌వైపే చూసే పరిస్థితి ప్రస్తుతం నెలకొంది. మనదేశాన్ని వ్యతిరేకించే స్థితి ప్రస్తుతం ఏ దేశానికి లేదు.**

చైనా, రష్యా, ఇరాన్, ఉత్తర కొరియాలతో పాటు నాటో కూటమి దేశమైన టర్కీపై కూడా ఆంక్షలు విధించిన అమెరికా సహా పాశ్చాత్య దేశాలు భారత్‌కు వ్యతిరేకంగా ధైర్యంగా వ్యవహరించలేని స్థితి నెలకొంది. ఇందుకు ప్రధాన కారణం భారత్ అనుసరిస్తున్న 'అందరితో స్నేహంగా ఉంటాం.. కానీ ఎవ్వరితోనూ కూటమి కట్టం' అనే విధానం. ముఖ్యంగా ప్రధాని నరేంద్రమోదీ ఎప్పుడూ ఉటంకించే 'వసుధైక కుటుంబకం' అనే సనాతన సంప్రదాయాన్ని అనుసరిస్తూ రావడం. విచిత్ర మేమంటే పాశ్చాత్య దేశాలు ఉక్రెయిన్‌కు ఆయుధాలను అందిస్తూ, రష్యాతో యుద్ధానికి ఎగదోస్తుంటే, ఈ రెండు దేశాలకు ఆహార పదార్థాలు, నిత్యావసరాలు సరఫరా చేస్తున్న దేశం ఒక్క భారత్ మాత్రమే. ఇది మాత్రమే కాదు మనదేశం మధ్యప్రాచ్యానికి, పశ్చిమదేశాలకు మధ్య భౌగోళికంగా కీలకస్థానంలో ఉండటం మరో ముఖ్యాంశం. ముఖ్యంగా ఇండో–పసిఫిక్ ప్రాంతంలో మనదేశం ప్రపంచ దేశాలకు అత్యంత కీలకం. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో పెరుగుతున్న చైనా ఆగడాలను అడ్డుకోవాలంటే వాటికి భారత్ సహాయం చాలా అవసరం. ఈ ప్రాంతంలో వాటి వాణిజ్య, భౌగోళిక ప్రయోజనాలు చైనా వల్ల దెబ్బతినే పరిస్థితి నెలకొంది. మనదేశ ప్రాధాన్యం ఒక్కసారిగా పెరిగిపోవడానికి ఇతర కారణాలు కూడా తమ వంతు పాత్రను పోషించాయి. అందులో ఒకటి రష్యా–ఉక్రెయిన్ యుద్ధం.



**జమలాపురపు విఠల్‌రావు**
సీనియర్ జర్నలిస్ట్

**అట్లాంటిక్ నుంచి ఇండో–పసిఫిక్‌కు బదిలీ**

ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, భూటాన్, బ్రూనై, కంబోడియా, ఫిజి, ఇండియా, ఇండొనేసియా, జపాన్, లావోస్, మలేసియా, మాల్దీవులు, మయన్మార్, నేపాల్, న్యూజిలాండ్, పపువా న్యూగునియా, ఫిలిప్పైన్స్, సింగపూర్, శ్రీలంక, తైవాన్, థాయ్‌లాండ్, తిమోర్ లెస్టె, యునైటెడ్ స్టేట్స్, వియత్నాం.. ఈ దేశాలను ఇండో పసిఫిక్ దేశాలంటారు. ఇప్పటివరకు అట్లాంటిక్ మహాసముద్రం కేంద్రంగా సాగిన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ క్రమంగా ఇండో–పసిఫిక్ ప్రాంతానికి బదిలీ అవుతోంది. జి20 దేశాల్లో ముఖ్యమైన ఆరు దేశాలు (ఆస్ట్రేలియా, చైనా, ఇండియా, ఇండొనేసియా, జపాన్, దక్షిణకొరియా) ఇదే ఇండో పసిఫిక్ ప్రాంతంలోనే ఉన్నాయి. యూరప్, పర్షియన్ గల్ఫ్‌లను పసిఫిక్ దేశాలకు అనుసంధానించే సముద్ర వాణిజ్య మార్గాలు హిందూ మహాసముద్రం, ఆగ్నేయాసియా దేశాల గుండా వెళుతుండటంతో ఈ ప్రాంతానికి అత్యంత ప్రాధాన్యం ఏర్పడింది. ఈ విధంగా ప్రపంచ వాణిజ్యం, పెట్టుబడుల్లో ఈ ప్రాంత వాటా పెరుగుతూ రావడం వల్ల ప్రపంచీకరణలో దీని ప్రాధాన్యం అగ్రస్థానానికి చేరుకుంది. భారత్, జపాన్, ఆస్ట్రేలియాలు ప్రధానంగా ఇండో–పసిఫిక్ ప్రాంతంపై దృష్టి కేంద్రీకరించడం, ఆసియన్ దేశాలు మద్దతిచ్చే ప్రాంతీయ బహుముఖ విధానం వంటివి ఫ్రాన్స్‌తో పాటు యూరోపియన్ యూనియన్ దేశాలను కూడా ఇటువైపు దృష్టి మరల్చేవిధంగా చేసింది.



నార్డిక్ దేశాల ప్రతినిధులతో మోదీ

**చైనాతో ఇబ్బందులు!**

హిందూ మహాసముద్ర ప్రాంతంలో ప్రాంతీయ శక్తిగా ఉన్న భారత్‌కు ఇప్పుడు చైనాతో ఇబ్బందులు మొదలయ్యాయి. శ్రీలంక, మయన్మార్ దేశాల్లో పోర్టులు, రైల్ లింక్‌లను ముఖ్యంగా భారత తీరప్రాంత సమీపంలో నిర్మిస్తుండటం ఇబ్బందికరంగా మారింది. ఈ దేశాలను మౌలికవసతుల కల్పన పేరుతో చైనా అప్పుల ఊబిలోకి దించేస్తోంది. ప్రస్తుతం శ్రీలంక దివాలా పరిస్థితికి చైనా అనుసరించిన 'ఆర్థిక విధానమే' కారణం. నిండా మునిగిన శ్రీలంక దుస్థితి మహింద రాజపక్స పదవికి ఎసరు పెట్టింది. ఇప్పటికీ శ్రీలంకను ఆదుకుంటున్న దేశం భారత్ మాత్రమే. శ్రీలంక మాదిరిగానే మాల్దీవులు, సీషల్స్, మారిషస్, బంగ్లాదేశ్‌ల్లో కూడా 'మౌలిక వసతుల' అభివృద్ధి పేరుతో చైనా తన కబంధ హస్తాలను విస్తరిస్తోంది. ఈవిధంగా పెట్టుబడుల పేరుతో హిందూ మహాసముద్రంలో చైనా ఊడలు పెంచుకోవడం భారత్‌కు పెద్ద ఇబ్బందిగా మారిన సంగతి ఫ్రాన్స్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా, బ్రిటన్, జర్మనీ తదితర దేశాలు గుర్తించాయి. ఈ నేపథ్యంలోనే ఇండో–పసిఫిక్ ప్రాంతంలో చైనా మోడల్‌కు ప్రత్యామ్నాయ నమూనాను అమలు పరచాల్సిన అవసరం ఉన్నదని ఈ దేశాలు భావిస్తున్నాయి.

**రక్షణ ఛత్రాన్ని ఛిద్రం చేసిన చైనా**

ఇండో–పసిఫిక్ ప్రాంతంలో తన ప్రాబల్య విస్తరణలో భాగంగా చైనా హాంకాంగ్ నుంచి సూడాన్ వరకు వ్యూహాత్మకంగా పోర్టులను నిర్మించింది. తైవాన్ స్ట్రెయిట్, స్ప్రాట్లీ ద్వీపాలు, పరసెల్ ద్వీపాలు, శంకాకు/డియోయు ద్వీపాల ప్రాంతాల్లో తన సైనిక రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసుకుంటోంది. రెండో ప్రపంచ యుద్ధం, ప్రచ్ఛన్నయుద్ధం కాలం ముగిసిన తర్వాత హిందూ, పసిఫిక్ మహాసముద్రాల ప్రాంతంలో ఏర్పరచిన రక్షణ ఛత్రాన్ని పెరుగుతున్న చైనా ప్రాబల్యం దెబ్బతీసింది. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతంలో చైనాను నిరోధించడానికి భారత్ కీలక పాత్ర పోషించగలదన్న అంశాన్ని అమెరికా, జపాన్, ఆస్ట్రేలియాలతో పాటు ఫ్రాన్స్ ఇతర యూరప్ దేశాలు గుర్తించాయి. శ్రీలంక, మాల్దీవుల నుంచి మారిషస్ దీవుల వరకు భారత్‌కు సమీపంలో ఉండటంతో.. వాటి విదేశాంగ విధానాల ప్రభావం నేరుగా ఇండియాపై ప్రభావం చూపుతోంది. మారుతున్న ఈ పరిణామాలు భారత్ తన విదేశాంగ విధానాన్ని



# ఇండో–పసిఫిక్‌లో ప్రాధాన్యం

ఇండో–పసిఫిక్ ప్రాంతంపై ఆధారపడి రూపొందించే పరిస్థితి నెలకొంది. ఇదే సమయంలో ఈ ప్రాంతంలో భారత్ ప్రాధాన్యాన్ని పెంచడానికి దోహదం చేస్తోంది.

ఆసియా–పసిఫిక్ నుంచి ఇండో–పసిఫిక్‌కు ప్రాధాన్యం మారడానికి ప్రధాన కారణం ఇండియా, చైనా, జపాన్ దేశాలు సాధిస్తున్న ఆర్థికాభివృద్ధి. కొన్ని అధ్యయనాల ప్రకారం ప్రపంచ జి.డి.పి.లో 50% ఇండో–పసిఫిక్ ప్రాంతంలోనే నమోదవుతోంది. అయితే ఇండో–పసిఫిక్ భావనను చైనీయులు అంగీకరించక పోయినప్పటికీ హిందూ, పసిఫిక్ మహాసముద్రాల ఆర్థిక, సైనిక ప్రాధాన్యాన్ని చైనా గుర్తించి క్రమంగా ఈ ప్రాంతంలో తన ఉనికిని సుస్థిరం చేసుకునేందుకు పావులు కదుపుతోంది. యుఎస్ కూడా పదే పదే ఇండో–పసిఫిక్ ప్రాంతాన్ని ప్రస్తావించడానికి ప్రధాన కారణం విస్తరిస్తున్న చైనా ప్రాబల్యాన్ని దృష్టిలో ఉంచుకొని మాత్రమే. ఇందులో భాగంగానే 'క్వాడ్రిలేటరల్ స్ట్రాటిజిక్ అలయన్స్' (క్వాడ్) ఏర్పాటు. ఇందులో యు.ఎస్., ఇండియా, జపాన్, ఆస్ట్రేలియా భాగస్వాములు. అమెరికా ఇండో–పసిఫిక్ వ్యూహాన్ని అనుసరించడానికి మరో కారణం, దక్షిణ చైనా సముద్రంలో సంఘర్షణలు జరగకుండా అడ్డుకోవడానికి, చైనాకు కోపం తెప్పించడం ఇష్టంలేని ఇండొనేసియా, థాయ్‌లాండ్ దేశాలను చిన్నగా తన వైపునకు తిప్పుకోవడానికి చేసే యత్నాల్లో భాగమే. ఈ నేపథ్యంలోనే ఇండో–పసిఫిక్ ప్రాంతంలో చైనా ప్రాబల్యాన్ని నిరోధించేందుకు యు.ఎస్, జపాన్, ఆస్ట్రేలియా దేశాలతో ముఖ్యంగా ఫ్రాన్స్ నేవీలతో భారత్ సంబంధాలను బలోపేతం చేసుకుంటోంది.

**మారిన యూరప్ వైఖరి**

యూరప్ దేశాలతో గతంలో భారత్‌కు చారిత్రక, భౌగోళిక సంబంధాలు పెద్దగా ఏమీ లేవనే చెప్పాలి. ముఖ్యంగా స్థానిక, భౌగోళిక రాజకీయ పరిస్థితులే ఇందుకు కారణం. రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత భారత్ ఎప్పుడూ యూరప్‌ను.. యు.కె. కోణంలో లేదా ప్రచ్ఛన్నయుద్ధం పరిణామాల ఆధారంగానే చూసింది. యూరప్ ఆధిపత్యాన్ని నిరోధించడానికి గత ఆరు దశాబ్దాలుగా భారత్, రష్యాతో కలిసి పనిచేసింది. యూరప్ దేశాలు కూడా భారత్‌కు గతంలో పెద్దగా ప్రాధాన్యం ఇవ్వలేదు. పాన్–ఆసియన్ భౌగోళిక రాజకీయాలో చైనాను మాత్రమే ఒక స్థిరీకరణ శక్తిగా అవి పరిగణించాయి. అయితే ఐరోపా సమాఖ్యలోని చాలా దేశాలు వ్యక్తిగతంగా భారత్‌తో బలమైన ద్వైపాక్షిక సంబంధాలు కలిగి ఉండటం గమనార్హం. ప్రస్తుతం రష్యా– ఉక్రెయిన్‌ల మధ్య కొనసాగుతున్న యుద్ధం ఒక్కసారిగా ఐరోపా సమాఖ్య ఇప్పటివరకు తాను అనుసరిస్తున్న విధానాన్ని సమీక్షించుకునేలా చేసింది. ముఖ్యంగా ఇండో–పసిఫిక్ ప్రాంతానికి పెరిగిన ప్రాధాన్యం నేపథ్యంలో కొత్త స్నేహితుల కోసం ఐరోపా సమాఖ్య ప్రయత్నించక తప్పలేదు. ముఖ్యంగా ఇప్పటివరకు తమ ఇంధన వనరుల కోసం రష్యాపై అధికంగా ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని చూస్తున్నాయి. ఇదే సమయంలో తమ రక్షణ యంత్రాంగాన్ని ఇప్పటికిప్పుడు ఆధునికీకరించుకోవాల్సిన అవసరం లేదా అమెరికా నేతృత్వంలోని నాటో దేశాలపై ఆధారపడాల్సిన పరిస్థితి కూడా వాటికి ప్రస్తుతం లేదు. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీ ఇటీవల జరిపిన జర్మనీ పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది. నిజానికి ఇరుదేశాల మధ్య బలమైన ద్వైపాక్షిక సంబంధాలే ఉన్నాయి. అంతేకాదు రష్యా ఇంధనంపై అధికంగా ఆధారపడుతున్నారంటూ రెండు దేశాలు పశ్చిమ దేశాల విమర్శలను ఎదుర్కొన్నాయి కూడా. అయితే జర్మనీతో పోలిస్తే, రష్యా నుంచి మనం కొనుగోలు చేసే ఇంధనం చాలా పరిమితం. ఇదిలా ఉండగా భారత్ పట్ల యూరప్ దేశాల వైఖరి, వాణిజ్య భాగస్వామి పరిధి నుంచి క్రమంగా వ్యూహాత్మక స్థాయికి మారుతోంది. ముఖ్యంగా ఆసియా ప్రాంతంలో చైనా ప్రాబల్యాన్ని అడ్డుకునే దిశగా భారత్‌తో వాటి మైత్రి రూపుదిద్దుకుంటోంది. ఈ నేపథ్యంలోనే వాటివద్ద ఉన్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడం ద్వారా చైనాను నిరోధించడానికి, భారత్‌కు తగిన వనరులు సమకూర్చడానికి యత్నిస్తున్నాయి. ఇదే సమయంలో భారత్‌తో పాటు జపాన్, ఆస్ట్రేలియా, దక్షిణ కొరియా, న్యూజిలాండ్, సింగపూర్‌లతో కూడా యూరప్ దేశాలు భాగస్వామ్యాన్ని పెంచుకోవడానికి యత్నిస్తున్నాయి. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో యూరోపియన్ యూనియన్ పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టింది. వస్తు సేవలకు సంబంధించి ప్రపంచ వాణిజ్యంలో ఇండో–పసిఫిక్, యూరప్ దేశాల వాటా 70%. ఇదే సమయంలో 60% విదేశీ ప్రత్యక్షపెట్టుబడులు కూడా ఈ ప్రాంతంలో కొనసాగుతున్నాయి.

**నార్డిక్, ఫ్రాన్స్ దేశాలు**

ఇక నార్డిక్ దేశాలైన ఫిన్లాండ్, స్వీడన్, ఐస్‌ల్యాండ్ నార్వే, డెన్మార్క్‌ల్లో తక్కువ జనాభా ఉండటమే కాదు అత్యంత సంపన్న దేశాలు కూడా. అతిపెద్ద మార్కెట్ అయిన భారత్‌ను అందిపుచ్చుకోవడం నార్డిక్ దేశాలకు అవసరం. అన్నింటికంటే ముఖ్యంగా రష్యా–ఉక్రెయిన్‌ల మధ్య మధ్యవర్తిత్వం వహించి యుద్ధాన్ని ఆపేశక్తి భారత్‌కు మాత్రమే ఉన్నదని ఇవి విశ్వసిస్తున్నాయి. ఇండో–పసిఫిక్ ప్రాంతంలోనే కాదు ప్రపంచ రాజకీయాల్లో భారత్‌ను ఒక బలీయమైన శక్తిగా ఇవి గుర్తించినందువల్లనే ఐదు నార్డిక్ దేశాలు ఉమ్మడిగా ప్రధాని నరేంద్రమోదీతో సదస్సులో పాల్గొన్నాయి. ఈ విధంగా అవి పాల్గొనడం ఇది రెండోసారి. మొదటిసారి 2013లో అప్పటి యు.ఎస్. అధ్యక్షులు బరాక్ ఒబామాతో సమావేశమయ్యాయి. ప్రస్తుతం నార్డిక్ దేశాల్లోని స్వీడన్‌కు సంబంధించి 170 జాయింట్ వెంచర్లు భారత్‌లో నడుస్తున్నాయి. 2000 నుంచి మనదేశంలో కొనసాగుతున్న ఈ పెట్టుబడుల విలువ 1.4బిలియన్ యు.ఎస్. డాలర్లు. ఇక ఫ్రాన్స్‌కు చెందిన 93% ప్రత్యేక ఆర్థిక మండళ్లు ఇండో– పసిఫిక్ మహాసముద్రం ప్రాంతాల్లో ఉన్నాయి. ఇక్కడ 1.5 మిలియన్ల సంఖ్యలో ఫ్రాన్స్ జాతీయులు నివసిస్తుండటమే కాదు 8వేల మంది ఆ దేశ సైనికులు ఉన్నారు. దక్షిణ పసిఫిక్ ప్రాంతంలోని ఈ ప్రత్యేక ఆర్థిక మండళ్లలో న్యూ కేలడోనియా, వాలిస్, ఫ్యుట్యునా, ఫ్రెంచ్ పోలినేసియా ద్వీపాలు ఫ్రాన్స్ నియంత్రణలో ఉన్నాయి. ఈ ఆర్థిక మండళ్లలో 1/3వ వంతు విస్తీర్ణం వీటిదే. ఈ ప్రాంతంలో చైనా ప్రాబల్యం పెరిగితే ఈ దీవుల భద్రతకు ముప్పు తప్పదు. ఫ్రాన్స్‌కు ఇదొక సమస్య. ఈ నేపథ్యంలోనే భౌగోళికంగా అత్యంత కీలకంగా ఉండటమే కాదు, తిరుగులేని శక్తిగా ఎదుగుతున్న భారత్‌తో సన్నిహిత సంబంధాలు చైనాకు ముకుతాడు వేయడానికి ఉపయోగపడతాయని ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక దేశాలు ఒకే అభిప్రాయానికి వచ్చాయి. ఇదే ఇండో–పసిఫిక్ ప్రాంతంలో భారత్ ప్రాధాన్యం పెరగడానికి కారణం. అంతేకాదు అంతర్జాతీయ యవనికపై భారత్ తనకంటూ ఒక ప్రత్యేక విదేశాంగ విధానాన్ని అనుసరించడం, వేగంగా బలీయమైన ఆర్థిక, సైనిక శక్తిగా ఎదుగుతుండటం కూడా ప్రపంచ దేశాల వైఖరిలో మార్పును తీసుకొచ్చింది. ★

కథ

# జయమ్మ

ఏజెన్సీలోని ఆ మారుమూల ఠాణాకు కొత్తగా వచ్చింది ఆ ఎస్సై. పేరు జయ.

ఠాణా ఆవరణ జాతరని తలపిస్తున్నది. ఎవరు ఏం మాట్లాడుతున్నారో అర్థం కావట్లేదు. గుంపులుగా చేరిన ఆదివాసీల దగ్గరున్న మూటల్లో సుగంధ ద్రవ్యాలు, వాళ్ళు పీలుస్తున్న తంబాకు వాసన కలగలిసిపోయాయి. కొందరు విప్పసారా కూడా తాగినట్టున్నారు. ఆ కంపు కూడా వాటికి తోడు కావడంతో జయకు వికారంగా అనిపిస్తున్నది.

అడవిలో కాయా, కొమ్మ వంటి ఉత్పత్తులు అమ్ముకుంటున్న గిరిజనుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న ఒక కానిస్టేబుల్‌తో అంది జయ,ఆశ్చర్యంగా.

“చట్ట ప్రకారం అటవీ ఉత్పత్తులు సేకరించుకునే హక్కు గిరిజనులదే కదా! ఇలా డబ్బులు వసూలు చెయ్యమని ఎవరు చెప్పారు? అటవీశాఖ వ్యవహారాలు మనకెందుకు?”

ఏం చెప్పాలో తోచక దిక్కులు చూస్తున్న ఆ కానిస్టేబుల్ని పక్కకు తోసి, “సిటీలో లాగా మామూళ్లు ఇచ్చే వ్యాపారస్తులు ఇక్కడుండరు. ఉన్నదాంట్లోనే పిండుకోవాలి” అన్నాడు రత్నరాజు, సీఐ.

చట్టాన్ని అడ్డం పెట్టుకుని గిరిజనుల్ని భయపెట్టి దోచుకుంటున్న తీరు చూసి జయకు మతిపోయింది.

“రోజంతా కట్టపడినా మాకు మిగిలేది పదో పరకో. అందిట్లోనే కొంత ముట్టజెప్తున్నాం. మామూళ్ళు ఇంకా పెంచితే మేం బతికేదెట్టా బావూ? ఈసారికి మమ్మల్ని ఒగ్గేండి!” నెత్తిన మూటతో, ఇబ్బందిగా నిలబడి బతిమాలుతున్నాడు ఓ గిరిజనుడు. జయకి జాలేసింది.


అప్పుడే ఆ గుంపులోనే ఉన్న మహిళ చంకలో గుక్క పట్టి ఏడుస్తున్న పసివాడిని చూసింది జయ. వస్తున్న చిరాకును అణచుకుంటూ అరిచింది, “వాడికి కాస్త పాలు పట్టరాదూ!? ఆకలైందేమో!” అంది.

ఆ గిరిజన స్త్రీ తల వంచుకుని, నెమ్మదిగా అంది. “నా కాడ పాల్లేవమ్మా!” ఆ కాస్త అవకాశం కూడా జారవిడుచుకోవడం ఇష్టం లేనట్టు రత్నరాజు వికృతంగా నవ్వి అన్నాడు. “ఏందే? బాగా కండపట్టి ఉండావుగా! అయినా పాలెందుకు లేవు?” అన్నాడు వక్షం కేసి చూస్తూ.

రత్నరాజు వంక అసహ్యంగా చూసింది జయ. వెంటనే ఆ పిల్లాడిని తన చేతుల్లోకి తీసుకొని పక్క గదిలోకి వెళ్ళింది. రెండు నిమిషాల తరువాత వెతుక్కుంటూ వెళ్ళిన ఆ స్త్రీ లోపలి దృశ్యం చూసి చలించిపోయింది. అప్రయత్నంగానే చేతులు జోడించిందామె.

యూనీఫామ్ పైభాగం కాస్త పక్కకు తప్పించి పాలు ఇస్తున్నది జయ.

కొన్ని నిమిషాలు గడిచాయి. జయ బయటకు రాగానే రత్నరాజు తీవ్రంగా చూస్తూ అన్నాడు, “నువ్వు వచ్చింది ఉద్యోగం చెయ్యటానికా, పిల్లలకు పాలివ్వడానికా?” జయకు తల కొట్టేసినట్లయింది. ఆ రోజే, తాను ఒంటరిగా ఉన్నప్పుడు రత్నరాజు అన్న మాటలు ఆమెను చాలా బాధపెడుతున్నాయి. సాటి ఉద్యోగి అని కూడా చూడకుండా అంత అవమానకరంగా మాట్లాడాడు, మృగం అనుకుంది జయ.



# నిశ్చయమ్మే రా....

## బలభద్రపాత్రుని ఉదయశంకర్

"పిల్లల తల్లివైనా పిటపిటలాడుతున్నావు. ఏడాదికోసారి వచ్చే ఆ మిలట్రీ మొగుడుతో ఏం సుఖపడతావు కానీ, నాతో ఎంజాయ్ చెయ్యి. సిటీలో పోస్టింగ్ ఇప్పిస్తా!" ఇదీ వాడన్నమాట. అందుకే మనసంతా ఒకటే కలవరం. అంతకు మించి అవమానభారం బాధపెడుతోంది.

ఏజెన్సీలో చేరిన వారం రోజుల్లోనే అక్కడి పరిస్థితులు బాగా అర్థం అయ్యాయి జయకు. రత్నరాజు అసలే అవినీతిపరుడు. దానికి తోడు ఆడవాళ్ళ కోసం ముఖం వాచిపోయినట్టు ప్రవర్తిస్తుంటాడు. అడవి మీద ఆధారపడి జీవిస్తున్న ఆదివాసీలను బెదిరించి అన్నిరకాలుగా దోచుకుంటున్నాడు. భయంతో కొందరు, స్వార్థంతో కొందరు, మనకెందుకులే అని ఇంకొందరు.. ఠాణాలో ఇతర సిబ్బంది అతడికే సహకరిస్తున్నారు.

అలాంటి వాడిని మార్చాలనుకుంది జయ. ఒకటి రెండు సార్లు రత్నరాజుకి హితవు చెప్పే ప్రయత్నం చేసి భంగపడింది. తోటి ఉద్యోగి అనే స్పృహ కూడా లేకుండా రోజురోజుకీ జయని వేధించడం ఎక్కువైంది. తను లొంగక పోవడంతో వాడిలో క్రమంగా క్రూరమృగాలలో ఉండే మొండితనమేదో బయట పడుతోంది.



ఇక భరించడం సాధ్యం కాదు అనుకున్న ఒక క్షణంలో తల్లి అరుంధతితో చెప్పింది జయ. "నేనీ ఉద్యోగం చెయ్యలేనమ్మా!"

కూతురు పరిస్థితి వెంటనే అర్థమైంది తల్లి మనసుకి. "పోనీ మానేసెయ్యవే ఆ పాడు ఉద్యోగం. ఇంత కన్నా మంచిది దొరక్కపోదు" అంది అరుంధతి.

జయ బామ్మ దుర్గమ్మ మాత్రం కొంత సంభాషణ సాగిన తరువాత జోక్యం చేసుకుంటూ అన్నది,"చాల్లేవే! నీ మొగుడు సరిహద్దుల్లో నానా తంటాలు పడుతుంటే, పోలీసువై ఉండి ఈ మాత్రానికే ఉద్యోగం మానేస్తావా? ధైర్యంగా ఎదుర్కోవాలి గానీ!" అంది. కోడలి వైపు తిరిగి "అసలు నీ గారాబంతోనే అది పిరికిదానిలా తయారైంది. రేపు దాని కూతురూ అలాగే అవుతుంది. ఇలాంటి సమస్యకి ఎప్పటికీ పరిష్కారం?" స్థిరంగా, బామ్మ.

"బామ్మా! ఇక్కడ సమస్య ధైర్యం కాదు. పిరికితనమూ కాదు. నేను పిరికిదాన్ని అసలే కాదు. వాడు నా ఒంటి మీద చేయి వేయనంతవరకే. తెలుసుగా, నా కరాటే గురించి! కానీ ఈ డిపార్ట్‌మెంట్‌లో మర్యాదలూ, అధికారాలూ అని ఏడుస్తాయి. రత్నరాజు నా పై అధికారి. అదే అసలు సమస్య." ఉక్రోషంతో అంది జయ.

దుర్గమ్మ తర్జని చూపిస్తూ అంది, "తప్పు చేసిన వాడు ఎంత పెద్ద అధికారైనా సరే నిలదీయాల్సిందే!" తరవాత అనునయంగానూ కొన్ని మాటలు చెప్పింది, " ధనదాహంతో పేదలని దండుకున్న బ్రిటిష్ వాళ్ల మీద పోరాడి, వీర మరణం పొందిన సామాన్య వనిత గురించి చెప్తాను. అది విను. తరువాత ఏం చేయాలో నీకే తెలుస్తుంది."

కథ చెప్పటం ప్రారంభించింది, బామ్మ.

* * *

అది అలనాటి మందస జమీందారీ. అందులోని రాజమణిపురంలో ఉండేది గున్నమ్మ. ఎక్కువమంది పేద రైతులు. గున్నమ్మదీ అలాంటి కుటుంబమే. ఓ రోజు మిడతల దండులా ఒక వార్త వచ్చి పడింది. చాటింపు రూపంలో వచ్చిన ఆ వార్త ఇదీ: రైతులు పండించిన పంటలో మూడోభాగం కప్పంగా కట్టాలి.

అన్ని రైతు కుటుంబాలతో పాటు గున్నమ్మ కుటుంబం కూడా తల్లడిల్లి పోయింది. నిండు చూలాలు గున్నమ్మ. ఈ వార్త ఆమెను మరింత కలవర పెట్టింది. పైగా అప్పుడే భర్తను కోల్పోయింది. కానీ ధైర్యం మాత్రం కోల్పోలేదు. తెల్లోళ్ల ఆదేశాలను ధిక్కరించాలని ఆమె గ్రామస్తులకు పిలుపునిచ్చింది.

గదిలో బంధిస్తే పిల్లయినా తిరగబడదా మరి! ఊరి జనాన్ని సమీకరించింది. వాళ్లందరినీ ఆమె ఆవేశంతో చెప్పిన మాటలు పేద రైతులలోను ధైర్యాన్నీ, తెగింపునీ తెచ్చాయి.

"భూముల మీద రైతులకీ, అడవుల మీద గిరిజనులకీ తప్ప మరెవరికీ అధికారం లేదు. మనం ఎవ్వరికీ ఏ కప్పమూ కట్టాల్సిన పనిలేదు. ఎక్కడి నుంచో వచ్చి మన మీద దాష్టీకం చేస్తున్న ఈ తెల్ల తోడేళ్ళను తరిమి తరిమికొట్టాలి!" అని గర్జించింది.

మనిషిలో ధైర్యాన్ని నింపి, చెడు మీద పోరాటానికి సిద్ధం చేయడం అంత సులభం కాదు. అందుకే ఆమె మాటలు విన్నాక కూడా చాలామంది రైతులలో సంకోచం తొలగిపోలేదు. "మనమేటి సేస్తాం? సర్కార్రోళ్ళు ఎంతకైనా తెగిస్తారు. మనకేటైనా అయితే మన పిల్లకాయలకి దిక్కెవురు తల్లీ?" అన్నాడొక మధ్య వయస్కుడు. చాలామంది, 'వాడు చెప్పింది నిజమే కదా!' అన్నట్టు తలలూపారు.

తన వాళ్ల సంకోచం గున్నమ్మను ఎంతో క్షోభ పెట్టింది. అదే చివరికి ఆగ్రహమై కట్టలు తెంచుకుంది.

"నా కొంప, నా పిల్లాజెల్లా అనుకుంటూ కూసుంటే ఎవురూ ఏటీ సెయ్యలేరు. సింహాద్రి అప్పన్న, మజ్జి గౌరమ్మ దయ ఉంది. మనలో సత్తా ఉంది. పెకాశం పంతులు, ఎన్జీ రంగా, లచ్చన్న లాంటి పెద్దోళ్ళ అండ ఉంది. మనకేటి భయం?" అంది దీటుగా.

"సూడండి! మీ పేనాలకు నా పేనం అడ్డేస్తా. ముందుకు ఉరకండి!" అంది ఆవేశంగా.

ఒక నిండు చూలాలి గుండె ధైర్యం, క్షణాలలో ఆ రైతులందరి గుండె ధైర్యంగా మారిపోయింది.

"అయితే ఇప్పుడేటి సెయ్యాల?" అన్నాడొక వయసు మళ్లిన రైతు. చెప్పు, చేస్తాం అన్నట్టు క్రమశిక్షణ కలిగిన సైనికుల్లా తలూపారు మిగిలిన

**వాకాటి పాండురంగరావు స్మారక దీపావళి కథల పోటీకి ఎంపికైనది**

వాళ్లు. జగ్గయ్య, చిననారాయణ, కళియాదు ఆమెకు అండగా నిలిచారు.

ఆమె పిడికిలి బిగించి “ఆ మజ్జి గౌరమ్మ సాచ్చిగా మనం బళ్ళు కట్టుకుని అడవికలోకెల్లి కలప తేవాల. దీంతో ఆ తెల్ల తోడేళ్ళ కూసాలు కదిలిపోవాల?” అంటూ వెంటనే తిరుగుబాటు పథకం ప్రకటించింది గున్నమ్మ.

*   *   *

ఏప్రిల్ 1,1940

గున్నమ్మ నాయకత్వంలో రాజమణిపురం రైతులు ఎడ్లబళ్ళు కట్టుకుని అడవికి వెళ్ళారు. ప్రతి ఒక్కరిలో పోరాట పటిమ కదం తొక్కింది. ఎద్దుల గిట్టల సవ్వడితో, “భారత్ మాతాకీ జై, వందేమాతరం” అన్న రైతుల సింహనాదాలతో అడవి దద్దరిల్లింది.

ఫారెస్ట్ ఆఫీసర్ పోలీసులను వెంట బెట్టుకొని వచ్చాడు. అదే అధికార దర్పం. అదే జులం. కానీ రైతులలో మాత్రం ఇన్నాళ్లూ మరుగున ఉండిపోయిన తెగింపు, కొత్తగా.

“ఏరా! రూల్స్ మర్చిపోయారా? అడవిలో కలప కొడితే ఊరుకోం! ఇక తరలిస్తే తాటతీస్తాం” అన్నాడు ఆఫీసరు.

కదల్లేదు రైతులు. “పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయి, పొండి” మళ్లీ హెచ్చరించాడు.

“అన్నలారా! ఇవి తాటాకు చప్పుళ్లు. బెదరకండి!” ఒక బండి మీద నుంచి గున్నమ్మ పిలుపు.

ఇదంతా ఒక స్త్రీ నాయకత్వంలో జరుగుతున్నదా? అది కూడా పూర్ణ గర్భిణి నాయకత్వంలోనా? ఆ వాస్తవం జీర్ణించుకోవడానికి ఆ అధికారి ప్రయత్నిస్తుండగానే చెట్ల మీద గొడ్డళ్లు పడ్డాయి.

రాజమణిపురం రైతులు అడవి మీదకు లంఘించారు. అధికారి ముందే కలప కొట్టే పని మొదలుపెట్టారు.

అందరినీ లారీ ఎక్కించారు. అరెస్టు కాని వాళ్లంతా అమాంతం వచ్చి ఆ వాహనానికి అడ్డంగా పడుకున్నారు. వెంటనే లాఠీలు వాళ్ల ఒంటి మీద ప్రతాపం చూపించాయి. గున్నమ్మ ఆవేశం కట్టలు తెంచుకుంది. “మమ్మల్ని కొట్టడానికి మీకెన్ని గుండెలు?” అంటూ కొదమ సింహంలా గర్జించింది. తానూ భారంగా వెళ్లి వాహనానికి అడ్డుగా నిలిచింది. “ఇదిగో! ఫైరింగ్‌కి ఆర్డర్ ఇమ్మంటారా? తప్పుకుంటారా?” కర్కశంగా అడిగాడు ఓ అధికారి. ఎవరూ కదలలేదు.



అప్పుడే కబురందుకుని అదరాబాదరా వచ్చాడు ఇన్‌స్పెక్టర్ గోపి సుందర గంతాయత్. వెంట పది మంది కానిస్టేబుళ్లు.

కొట్టిన దుంగలను స్వాధీనం చేయమని హెచ్చరించాడు ఇన్‌స్పెక్టర్.

“ఇది మా సొత్తు. ఇవ్వం” అని తెగేసి చెప్పింది గున్నమ్మ.

వందల సంఖ్యలో ఉన్నారు రైతులు. అయినా తక్కువ అంచనా వేశాడు ఇన్‌స్పెక్టర్. వాళ్లని నిరోధించడం గంగాయత్ వల్ల కాలేదు.

గంటలు గడిచాయి. రైతులు పట్టు వదలడం లేదు. ఫారెస్టు అధికారులు కదలనివ్వడం లేదు. కొన్నిచోట్ల గొడ్డళ్లు వాటి పని అవి సాగిస్తున్నాయి.

పోలీసు సూపరింటెండెంట్, సబ్ కలెక్టర్ సాయుధ బలగాలతో వచ్చేశారు. గున్నమ్మ ధైర్యం చెక్కుచెదరలేదు.

ఒక్క సైగతో రైతులంతా బళ్లలో ఉన్న ఈటెలు, బల్లాలతో ముందుకు వచ్చారు.

కానీ అవతల ఉన్నది పశుబలం. ఎంతోసేపు సాగలేదు ప్రతిఘటన. గున్నమ్మ అనుచరులకు చేతులకు వరసగా బేడీలు పడుతున్నాయి.

అందరినీ లారీ ఎక్కించారు. అరెస్టు కాని వాళ్లంతా అమాంతం వచ్చి ఆ వాహనానికి అడ్డంగా పడుకున్నారు. వెంటనే లాఠీలు వాళ్ల ఒంటి మీద ప్రతాపం చూపించాయి. గున్నమ్మ ఆవేశం కట్టలు తెంచుకుంది. “మమ్మల్ని కొట్టడానికి మీకెన్ని గుండెలు?” అంటూ కొదమ సింహంలా గర్జించింది. తానూ భారంగా వెళ్లి వాహనానికి అడ్డుగా నిలిచింది.

“ఇదిగో! ఫైరింగ్‌కి ఆర్డర్ ఇమ్మంటారా? తప్పుకుంటారా?” కర్కశంగా అడిగాడు ఓ అధికారి. ఎవరూ కదలలేదు.

చూస్తూ ఉండగానే పరిస్థితి శ్రుతిమించింది. ఓటమి అంచుకు వచ్చిన పోలీసులు తుపాకులు ఎక్కుపెట్టారు.

గున్నమ్మ గుండెల మీద రెండు తుపాకీ గొట్టాలు.

“తప్పుకో!” జంతువులా అరిచాడొక పోలీసు.

అంతా ఉత్కంఠ. గున్నమ్మ తీక్షణంగా చూస్తూ “నా బొందిలో పేనం ఉండగా మావోళ్ళను తీసుకుపోలేరు” సివంగిలా గర్జించింది.

ఒక్క లిప్తలోనే తుపాకులు మోగాయి. అరుపులు, కేకలు, కాల్పుల శబ్దాలతో అడవంతా మార్మోగింది.

ఎర్రటి సంధ్యను పులుముకున్న ఆకాశంలో సూర్యుడు అస్తమిస్తున్న వేళ.

పచ్చటి అడవిలో నిండు చూలాలు గున్నమ్మ కూలిపోయింది.

కడవరకు అండగా ఉంటామని చెప్పిన జగ్గయ్య, చిననారాయణ, కళియాదు మాట నిలుపుకున్నారు.

మరణంలోనూ ఆమెని అనుసరించారు.

*   *   *

దీర్ఘంగా నిట్టూర్చి, భారంగా ఊపిరి పీల్చుకుంది దుర్గమ్మ. ఆమెలో గున్నమ్మ గాథ తెచ్చిన ఉద్విగ్నత ఇంకా కనిపిస్తూనే ఉంది.

వీర గున్నమ్మకు సెల్యూట్ చేసింది జయ,



మనసులోనే. ఆమె కళ్ళు చెమర్చాయి. కొంతసేపటి వరకు ఆమె తేరుకోలేకపోయింది.

"ఆ గున్నమ్మ యుద్ధ విద్యలు నేర్చిన సైనికురాలు కాదు. ఆస్తిపాస్తులున్న భాగ్యవంతురాలు కాదు. పేద రైతు కుటుంబంలో పుట్టిన సాధారణ మహిళ. ఆమె దగ్గర ఉన్నదల్లా తెగువ, ధైర్యం. అన్నింటి కంటే అన్యాయాన్ని ఎదుర్కోవాలనే గొప్ప సంకల్పం. అంతే!" అంది దుర్గమ్మ.

ఒక్క క్షణం ఆగి నిశ్చయంగా అంది జయ. "బామ్మా! రత్నరాజు పని పడతాను చూడు." దుర్గమ్మ నవ్వి, "ఈ కథ నుంచి నేర్చుకోవలసింది యుద్ధం ఒక్కటే కాదు పిల్లా! జనంలో పోరాట స్ఫూర్తి రగిలించటం ఎలా అన్నది కూడా!" అంది, మెచ్చు కోలుగా మనవరాలిని చూస్తూ.

బామ్మ ఆలోచనా ధోరణికి అబ్బురపడుతూ, "అర్థమైంది. ఆ గిరిజనులని కదిలిస్తాను. జరుగు తున్న అన్యాయాన్ని ఎదుర్కోవటం ఎలాగో వాళ్లకి నేర్పుతాను" అంది జయ.

దుర్గమ్మ మనవరాలితో అంది, "అలాగే చేద్దువు గాని. కానీ నిరక్షరాస్యుల్లో మార్పు తేవటం అంత సులభం కాదు. అలాగని అసాధ్యమేమీ కాదు. ఏమైనా రత్నరాజులాంటి వాడిని అడ్డుకోవాలి."

✻ ✻ ✻

ఆ ఠాణాలో జయ అనే ఉద్యోగి ఉందనీ, ఆమె ఎస్సై బాధ్యతలో ఉందనీ ఎవరూ గుర్తించడం లేదు. జరుగుతున్న పరిణామాలను నిశితంగా గమనిం చడం తప్ప ఇంకేం చేయడం లేదు జయ. సందర్భం కోసం వేయి కళ్ళతో వేచిచూస్తున్నది.

ఆ సందర్భం వచ్చేసింది.

ఆరోజు వసూళ్ళు జేబులో పెట్టుకుంటూ అన్నాడు రత్నరాజు, "ఎల్లమ్మ గూడెపోళ్ళు ఇంకా రాలేదేంటి? ఎవుర్నీ 'ఊరికే' వదలమాకండి. నేను మళ్లీ సాయంత్రం వస్తాను" అని కానిస్టేబుళ్ళకు నర్మగర్భంగా చెప్పి వెళ్ళాడు.

తన వాటా లెక్క పెట్టుకుంటున్న ఒక కాని స్టేబుల్‌తో "ఇవాళ మీ కలెక్షన్స్ బాగున్నట్లున్నాయే!" అంది జయ నవ్వుతూ. అతడు బుర్ర గోక్కుంటూ "ఏదోలే మేడమ్. పిల్లలు గలవాడిని" అన్నాడు.

జయ అతడి మొహంలోకి తీక్షణంగా చూస్తూ బాంబు పేల్చింది. "గంట క్రితం మీకు డబ్బులు ఇచ్చిన వాళ్లని పరీక్షగా చూసారా? వాళ్ళు గిరిజనులు కాదు. బట్టల్లో కెమెరాలు పెట్టుకొచ్చిన టీవీ రిపోర్టర్లు" అంది నవ్వుతూ.

అదిరిపడ్డారంతా. ముచ్చెమటలు పోసాయి. ఒకడు కంగారుగా రత్నరాజుకి ఫోన్ చెయ్యటం, మరొకడు మెసేజ్ పెట్టటం చూసి జయ లోలోపల నవ్వుకుంది.

"ఇప్పటికైనా మించిపోయింది లేదు. ఈవార్త బయటకు రాకముందే ఎస్పీ గార్ని కలిసి 'రత్నరాజు



ప్రోద్బలంతోనే తప్పు చేసామని' ఒప్పుకోండి. కనీసం పనిష్మెంటైనా తగ్గుతుందేమో!" అంది జయ.

రత్నరాజు, అతడి జులం, అజమాయిషీ అన్నీ మరచి వెంటనే పరుగెత్తారు కానిస్టేబుళ్లు. జయ మాటే వేదమైంది, ఆ క్షణంలో.

వస్తానన్న సమయానికంటే ముందే కంగారుగా వచ్చి పడ్డాడు రత్నరాజు. పోలీస్ ఠాణా అంతా నిర్మానుష్యంగా ఉంది.

"మా మీద స్టింగ్ ఆపరేషన్ చేయిస్తావా? ఎంత ధైర్యమే నీకు? నీ అంతు చూస్తానే" అంటూనే జయ గదిలోకి వచ్చాడు.

అంతలోనే ఏదో ఆలోచన వచ్చినట్టు వెనక్కి వెళ్లి డ్రైవర్ని పిలిచి, చెవిలో ఏదో చెప్పాడు. క్షణంలో మాయమైపోయాడు డ్రైవర్.

"ఇక్కడ నిన్నేం చేసినా అడిగే దిక్కులేదు" అంటూ వచ్చి ఆమె కొప్పు పట్టుకున్నాడు.

ఆ క్షణంలో అపర కాళిక అయింది జయ. అతడి దవడ మీద ఒక బలమైన పంచ్ ఇచ్చింది. దెబ్బకు కళ్ళు బైర్లుకమ్మి, చుక్కలు కనిపించాయి. ఆ షాక్ నుంచి తేరుకోక ముందే జయ అతడి కాళ్ళ మధ్య బూటు కాలితో తన్నింది. భయంకరంగా అరిచాడు రత్నరాజు.

బాధతో విలవిల్లాడిపోతున్న రత్నరాజు జుట్టు పట్టుకుని "నా జుట్టు పట్టుకున్నందుకు ఇది నేనిచ్చిన కానుక. అవినీతి గడ్డి తిన్నందుకు ఎస్పీ గారిస్తారా ఇంకా పెద్ద కానుక" అని అతడి ఫోన్ లాక్కుని "దీంతో నాకు చాలా పనుంది" అంటూ అక్కడి నుంచి నేరుగా సిటీలో ఉన్న ఎస్పీ ఆఫీసుకి వెళ్ళింది.

✻ ✻ ✻


రెండురోజులకే చాలా పరిణామాలు జరిగాయి. ఆ ఠాణాలో పనిచేస్తున్న కానిస్టేబుళ్ళందరి చేతికి బదిలీ ఆదేశాలు వచ్చాయి. వాళ్ల నేరాలు, సీఐ నేరాలు వాళ్లే కక్కేశారు కదా! రత్నరాజును సస్పెండ్ చేసి, శాఖాపరమైన విచారణకు ఆదేశించారు.

తన ఒళ్ళో పడుకున్న కూతురుతో "టీవీ వాళ్ళొ చ్చారు అన్నావు! మరి ఈ బాగోతం టీవీలో రాలేదే మిటే?" అనడిగింది అరుంధతి అమాయకంగా. దుర్గమ్మ ఫెళ్ళున నవ్వి "టీవీ వాళ్ళా, నా బొందా! ఆ కెమెరా బూచిని చూపించి, వాళ్ళ తప్పును వాళ్ళ చేతనే చెప్పించింది జయ. అందుకు తగ్గట్టే ఆ కొండ వాళ్లంతా కూడబలుక్కుని వచ్చి వాళ్లవంతు పాత్ర వాళ్లూ పోషించారు.

నేను చెప్పలా... మన జయ తల్చుకుంటే జయంబు నిశ్చయమని" అంది మనవరాలి తల మీద సుతారంగా మొట్టికాయ వేస్తూ. ★







# నగర వార్షికోత్సవం

**పాలమూరు :** పాలమూరు నగర వార్షికోత్సవం మాడల్ బేసిక్ స్కూల్లో ఈ నెల 8న జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఎం.ఆర్.ఓ. ప్రభాకర్‌రావు, ముఖ్య వక్తగా దక్షిణ మధ్య క్షేత్ర సేవాప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గణవేషధారీ స్వయంసేవకులు 280, కార్యక్రమానికి వచ్చిన ఇతరులు 470. ప్రభాకర్‌రావు మాట్లాడుతూ నేటి సమాజానికి సంఘం అత్యంత అవసరమని, దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సంఘ నిర్మాత ఎన్నో సంవత్సరాల క్రితం సంఘాన్ని ప్రారంభించడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. 8వ తేదీ సాయంత్రం సభా కార్యక్రమానికి ముందుగా పాలమూరు పుర వీధులలో పథ సంచలన్ జరిగింది.






**సంగారెడ్డి :** సంగారెడ్డి నగరంలోని పి.ఎస్.ఆర్. గార్డెన్‌లో ఈ నెల 9న నగర సాంఘిక్ జరిగింది. 500 మంది గణవేషధారీ స్వయంసేవకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘచాలక్ రామకృష్ణ, సహ సంఘచాలక్ సురేందర్ రెడ్డి, నగర సంగచాలక్ డాక్టర్ ప్రభాకరరావు, పశ్చిమ, మధ్య క్షేత్రాల హిందూ జాగరణ మంచ్ ప్రముఖ్ దేవేందర్ రెడ్డి, విభాగ్ కార్యవాహ నాగభూషణం, ప్రాంత కుటుంబ ప్రబోధన్ ప్రముఖ్ మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శాఖా వార్షికోత్సవం




**సికింద్రాబాద్ :** సీతాఫల్ మండీ నగర్‌లోని వేదవ్యాస్ ప్రభాత్ శాఖ (ఇందిరానగర్) వార్షికోత్సవం ఇటీవల జరిగింది. ఈ కార్యక్రమానికి సమాచార భారతి అధ్యక్షులు జి.వల్లీశ్వర్ అధ్యక్షత వహించారు. ప్రధాన వక్తగా విచ్చేసిన కస్తూరి రాకా సుధాకర్ మాట్లాడుతూ సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు.

ధర్మజాగరణకై వేదవ్యాస్ ప్రభాత్ శాఖ చేస్తున్న కృషిని నివేదిక రూపంలో చదివి వినిపించారు. భాగ్ కార్యవాహ మధుకర్ అతిథులకు 'వేదవ్యాసు'ని చిత్ర పటాలను బహూకరించారు.

తవ్వేకొద్దీ చరిత్ర. పురాతన నాగరికతలలో ఒకటి సింధు నాగరికత. వందేళ్ల క్రితం సింధు నాగరికతకు సంబంధించి తవ్వకాలు మొదలయి నాయి. తాజాగా హరియాణాలోని రాఖీగఢి అనే కుగ్రామంలో జరుగుతున్న తవ్వకాలలో ఒక నగల కర్మాగారం బయటపడింది. భారత పురావస్తు శాఖ ఇక్కడ గడచిన 32 ఏళ్లుగా ఈ తవ్వకాలు నిర్వహిస్తున్నది. ఈ కర్మాగారం 5000 సంవత్సరాల క్రితం నాటిది. మొహెంజదారో, హరప్పా, కాలీబంగాన్ వంటి సింధులోయ నాగరికత అవశేషాలు చాలాకాలం క్రితమే బయటపడ్డాయి. అక్కడ దొరికిన పాత్రలు, దేవతాప్రతిమలు, ఇళ్ల నిర్మాణం, నీటి పారుదల వ్యవస్థ, మురుగు నీటి పారుదల సదుపాయం, ధాన్యాగారాలు ఇవన్నీ కూడా ప్రపంచాన్ని నివ్వెరపరిచాయి. కొత్తగా బయట పడుతున్నవి కూడా అదే సింధు నాగరికత అవశేషాలే. అంతే సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తున్నాయి.




# ఐదువేల ఏళ్ల నాటి నగల కర్మాగారం

హిస్సార్ జిల్లాలో ఉన్న ఈ రాఖీగఢిలో బయట పడిన కర్మాగార శిథిలాలలో కొన్ని ఆకృతులను గృహాలని నిర్ధారించారు. అందుకే ఈ గ్రామం ఆనాడు ప్రముఖ వాణిజ్య కూడలి అయి ఉంటుందని కూడా అంచనా వేస్తున్నారు. బంగారంతో పాటు రాగితో చేసిన కొన్ని నగలను కూడా ఇక్కడ కనుగొన్నారు. గడచిన రెండు మాసాలుగా రాఖీగఢిలో ఇలాంటి శిథిలాలు బయటపడుతున్నాయి. వేలాది మట్టి పాత్రలు, అధికార ముద్రికలు, పిల్లల ఆటవస్తువులు, బొమ్మలు కూడా ఈ తవ్వకాలలో బయటపడ్డాయి. గడచిన రెండు దశాబ్దాల కాలంలో తాము సినౌలీ, హస్తినాపురం, రాఖీగఢిలలో విశేషంగా తవ్వకాలు జరిపామని భారత పురావస్తు శాఖ అదనపు డైరెక్టర్ జనరల్ డాక్టర్ సంజయ్ మంజుల్ చెప్పారు. రాఖీగఢ్ వాసులు హస్తినాపుర వాసుల పూర్వీకులని కచ్చితంగా చెప్పవచ్చునని సంజయ్ అన్నారు. సంస్కృతిలో పురోభివృద్ధి ఈ నాగరికత నుంచే జనించిందని కూడా వ్యాఖ్యానించారు. రాఖీగఢ్ తవ్వకాల గురించి 1960లో తొలిసారి ప్రయత్నించారు.

నగల కర్మాగారంతో పాటు రాఖీగఢ్‌లో విశాలమైన రోడ్లు, మురుగు నీటి పారుదల వ్యవస్థ, బహుళ అంతస్తులు ఉన్న ఇళ్లు కనుగొన్నారు. నలభయ్ మంది పురావస్తు శాస్త్రవేత్తల పర్యవేక్షణలో తవ్వకాలు జరుగుతున్నాయి. ఇదే గ్రామంలోని 350 హెక్టార్లలో ఉన్న 11 మట్టిదిబ్బలను తవ్వే కార్యక్రమం చేపట్టారు. ఈ తవ్వకాలు ఈ నెలాఖరుకు ముగుస్తాయి. ఈ తవ్వకాలలో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ పురావస్తు పరిశోధక కేంద్రం నుంచి (గ్రేటర్ నోయిడా) భారత పురావస్తు శాఖ రెండో విభాగం పాల్గొంటున్నాయి. ఈ తవ్వకాల గురించి 2020–21 బడ్జెట్‌లో ప్రస్తావించారు. హరియాణా ప్రభుత్వం, భారత పురావస్తు శాఖ సంయుక్తంగా ఈ పథకం చేపట్టాయి. తరువాత దీనిని ఈ ప్రాంత సాంస్కృతిక కేంద్రంగా అభివృద్ధి చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వమే ఇక్కడొక వస్తు ప్రదర్శనశాలను నిర్మిస్తుంది. హరప్పా సంస్కృతి కాలం నాటి రాఖీగఢ్‌లో దొరికిన రెండు కంకాళాలను డీఎన్ఏ పరీక్ష కోసం పంపించారు. దీని ఫలితాలు వచ్చిన తరువాత ఆ కాలం నాటి ప్రజల ఆహారపు అలవాట్లు వెల్లడవుతాయి. ఇక్కడ నివసించిన వారి పూర్వీకులు ఎవరో కూడా ఆ పరీక్ష వెల్లడించగలుగుతుంది. ఇది ఎందుకు చేస్తున్నారంటే, నిజానికి వీళ్లు స్థానికులా? లేక ఎక్కడి నుంచయినా వచ్చి ఇక్కడ స్థిరపడినా వారా అనే ప్రశ్నలకు సమాధానాలు తెలియచేస్తుంది. ఈ కంకాళాలు మహిళలవే. ఏడో నంబరు మట్టి దిబ్బలో ఇవి దొరికాయి. ఇవి 5 వేల ఏళ్ల నాటివని అంచనా వేస్తున్నారు. రాఖీఖాస్, రాఖీ షాపూర్ అనే చోట కూడా ఇదే విధంగా తవ్వకాలు జరుగుతున్నాయి.

చాలాకాలంలో ఉత్తరప్రదేశ్‌లోని సినౌలీలో తవ్వకాలు జరుగుతున్నా 2018లో రాగి యుగానికి చెందిన ఒక చక్రాన్ని కనుగొన్నారు. ఇది గుర్రాలు లాగే రథానిదని తేల్చారు. ఇక్కడ కొన్ని స్మశాన వాటికలు కూడా బయటపడ్డాయి. అందులో దొరికిన వాటిని బట్టి మరణానంతర జీవితం ఉంటుందని అప్పటివారు విశ్వసించారని అర్ధమవుతుందని పురావస్తు శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. సింధు నాగరికతలో ఐదు ప్రదేశాలు ఉన్నాయి. మొహెంజదారో, హరప్పా, గన్వేరీవాల్– ఈ మూడు ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉన్నాయి. రాఖీగఢ్, ధోలావీరా భారతదేశంలో ఉన్నాయి. ఈ రెండు హరప్పా నాగరికతకు ప్రాంతీయ కేంద్రాలుగా భావిస్తున్నారు. ★



నగల కర్మాగారంతో పాటు రాఖీగఢ్‌లో విశాలమైన రోడ్లు, మురుగు నీటి పారుదల వ్యవస్థ, బహుళ అంతస్తులు ఉన్న ఇళ్లు కనుగొన్నారు. నలభయ్ మంది పురావస్తు శాస్త్రవేత్తల పర్యవేక్షణలో తవ్వకాలు జరుగుతున్నాయి. ఇదే గ్రామంలోని 350 హెక్టార్లలో ఉన్న 11 మట్టిదిబ్బలను తవ్వే కార్యక్రమం చేపట్టారు.



# తాంబూలం

**శ్యామశాస్త్రిగారి తాంబూల చర్వణం**

శ్యామశాస్త్రిగారికి తాంబూల సేవన బాగా అలవాటు. ఒకచేత్తో తంబురా పుచ్చుకుని, ఇంకో చేత్తో తాళం వేస్తూ ఆయన పాడుతుంటే, ఎదురుగా తమలపాకుల కరండం పెట్టె, దానిపక్కనే వక్కలు కత్తిరించే అడకత్తెర కనిపించేలా శ్యామశాస్త్రిగారి చిత్రం ఒకటి బహుళ ప్రచారంలో ఉంది.

టి. యస్. పార్థసారథిగారు వ్రాసిన "శ్రీశ్యామ శాస్త్రికృతులు" అనే గ్రంథం భావరాజు నరసింహా రావుగారి సంపాదకత్వంలో వెలువడింది. అందులో శ్యామశాస్త్రిగారి నిరంతర తాంబూల సేవన గురించిన ఒక ఉదంతం ఉంది:

శ్యామశాస్త్రిగారికి గురువు సంగీతస్వామి. ఆయన ఒకరోజు "ఇంక నీ విద్య ముగిసింది, సంగీతాన్ని వినడం మొదలు పెట్టు. తంజావూరు వెళ్లి పచ్చిమిర్యం ఆదియప్పయ్య సంగీతం విను. కానీ, ఆయన దగ్గర సంగీతం మాత్రం నేర్చుకోకు" అని హెచ్చరించి పంపించారట. ఆదియప్పయ్య గొప్ప విద్వాంసుడేగానీ, మంచి గురువు కాదని గురువు అభిప్రాయం. గురువాదేశం ప్రకారం శ్యామశాస్త్రిగారు తంజావూరు వెళ్లి ఆదియప్పయ్య గారిని పరిచయం చేసుకున్నారు. క్రమేణా ఆ ఇద్దరి మధ్యా మంచి స్నేహం కుదిరింది.

ఒక రోజు శ్యామశాస్త్రిగారు తాంబూల సేవనచేస్తూండగా, నోటి చిందులు వెళ్లి, ఆదియప్పయ్యగారి బట్టమీద పడ్డాయి. శ్యామశాస్త్రి క్షమాపణ కోరి, ఆ బట్టమీద మరక తుడిచేయటానికి నీళ్లకోసం లేచాడు. కానీ, ఆదియప్పయ్య వారించి, "శ్రీదేవి తాంబూలముఖి కదా! ఈ మరక నాకు ఆ కామాక్షీదేవి అనుగ్రహం. ఇప్పుడే నాకు నిజమైన సంగీత లోకానికి ప్రవేశం లభించింది" అన్నాడని చెప్తారు.

**దమయంతిగారి తాంబూలం పెట్టె**

భైమీసమీ సే స నిరీక్ష్య యత్ర తాంబూల జాంబూనదహంసలక్ష్మీమ్?

కృత ప్రియాదూత్య మహోపకార మరాళ మోహ ద్రఢిమాన మూహే!!

కవులంతా కథలో మలుపులు తిప్పటానికి తాంబూలాన్ని ఉపయోగించుకుంటే శ్రీ హర్షుడు శృంగార నైషధంలో కరండం (తాంబూలం పెట్టె) మీద చిత్రించిన స్వర్ణహంసని ఉపయోగించుకున్నాడు: నలుడిని దమయంతినీ ఓ హంస కలిపింది. స్వయంవరంలో తమనే వరించేలా చూడమని దేవతలు అతన్ని తమ రాయబారిగా పంపుతారు. ఆమె నలుణ్ణి మాత్రమే పెళ్ళాడతానని గట్టిగా చెప్తుంది స్వయంవరం మొదలౌతుంది.

దమయంతి దగ్గర తాంబూల పెట్టె మీద ఆ రోజు రాయబారం నడిపిన స్వర్ణహంస బొమ్మ అతని సందేహాన్ని తీర్చింది. దమయంతి తననే కోరు తోందనటానికి అది సాక్ష్యంగా భావించాడు నలుడు.

తాంబూలం కథలు మన సాహిత్యంలో ఇలాంటివి అనేకం ఉన్నాయి. తాంబూలాన్ని గౌరవించటం, తాంబూల గౌరవం పొందటం మన సంస్కృతి. ఇందులో పొగాకు చేరటమే మన సంస్కృతిని కలుషితం చేసిన అంశం.

**కారాకిళ్లి**

కారాకు అంటే పండుటాకు, ముదిరిన ఆకు అని! ఈ ఆకులో పొగాకుని చేర్చి ఇతర సుగంధద్రవ్యాలతో చుట్టిన కిళ్లీని కారాకిళ్లీ అంటారని మాండలికపదకోశం పేర్కొనగా, కారపుకిళ్లి మసాలా వస్తువులు చేరిన తాంబూలము అని ఆంధ్రవాచస్పత్యం అర్థాన్నిచ్చింది.

1939లో మంచికంటి రాజారావు అనే కవి 'కారకిళ్లి మహోపన్యాసము' అనే పుస్తకంలో కారకిళ్లీ ఆత్మకథని, కారకిళ్లీ దండకాన్ని, కారకిళ్లి నవరత్నాల్ని రాశాడు.

చేమకుర వేంకట కవి విజయవిలాసంలో రాజధాని నగరాన్ని తాంబూలంతో మిళితం చేసి వర్ణిస్తాడు:

**"పోకమ్రాకుల మహిమ కప్పురపుటవటి/**
**యాకుతోటల సౌభాగ్య మందు కలదు**
**ప్రబలు మౌక్తిక సౌధ సంపదల మహిమ/వీటి**
**రహి మెచ్చవలయుఁ బో వేయునోళ్ల"**

ఆ ఊళ్లో వక్కచెట్లు, తమలపాకుల తోటలు, ముత్యాల్లాంటి సౌధాల సంపదలు తాంబూలాన్ని తలపిస్తున్నాయని ఈ పద్యంలో అంతరార్థం. ఆ నగరానిది తాంబూల శోభ! కవితా శోభలో ఈ తాంబూలం గుబాళించింది.

**తాంబూలం కథలు**

పొడుపు కథలు:

"శిల వృక్ష లతల బుట్టిన
చెలువలు ముప్వురును గూడి చిడిముడి పడుచున్
తలవాకిట రమియింతురు
సలలితముగ దీనినెరుగు సరసులు గలరె" శిలల నుండి రాతిసున్నం, వృక్షం నుండి వక్క, లతల నుండి తమలపాకు. ఈ ముగ్గురు స్నేహితురాళ్లూ చిడిముడి అంటే తొందరపడుతూ తలవాకిట్లో (నోట్లో) రమిస్తుంటారు. అంటే ఆనందంగా తిరుగు తుంటారట.

"అతన్ని పోనీకుండా పట్టుకోండి! వెన్ను విరిచి వెన్నపూయండి, భద్రంగా బంధించండి" వెన్నెముక విరవడం అంటే తమలపాకు మధ్య ఈనె తీయటం. వెన్నపూయటం అంటే ఆకులకు సున్నం రాయటం. గదిలో బంధించటం అంటే నోట్లో వేసుకుని నమలటం. తాంబూలం పొడుపుకథ ఇది

***చెట్టున బుట్టిన చెంగి***
***రాతిన బుట్టిన రంగి***
***తీగనుబుట్టిన తిమ్మి***
***బావనోట్లో వసంతాలాట"***

చెంగికాచు/వక్క, రంగిసున్నం; తిమ్మితమల పాకు. వసంతాలాటొ తాంబూలం ఎర్రగా పండి పరిమళం వెదజల్లటం

మా తాత మూడెద్దులను కాలవవతల నుండి తీసుకొస్తుంటే

ఒక ఎద్దు మునిగింది, ఒక ఎద్దు తేలింది, ఒక ఎద్దు కరిగింది.

తాంబూలచర్వణం నాగరికులే కాదు జానపదులు కూడా చేస్తారు. ఓ జానపదుడు తాంబూలం గురించి ఇలా చెప్తున్నాడు: మా తాతకి మూడు ఎద్దులున్నాయి. ఒక ఎద్దు మునిగింది. ఒక ఎద్దు తేలింది. ఒక ఎద్దు కరిగింది...అని! పచ్చి వక్క తెల్లగా ఉంటుంది. అది నీటిలో వేస్తే మునుగుతుంది. అదొక ఎద్దు. తెల్లతమలపాకులు ఇంకో ఎద్దు. అది నీటిలో వేస్తే తేల్తుంది. ఇంకో ఎద్దు తెల్లని రాతి సున్నం. అది నీటిలో వేస్తే కరుగుతుంది. వీటి తెల్లరంగుని బట్టి ఎద్దులతో పోల్చి, వాటి స్వభావాన్ని వివరిస్తాడీ పొడుపుకథలో!

"పండిన దెండిన దొక్కటి ఖండించిన వచ్చి దొకటి కాలిన దొక్కటై తిండికి రుచియై యుండును ఖండితముగ దీని తెల్పు కవియుం గలడే! అంటూ ఓ చాటుకవి చిన్న పొడుపు కథని ఈ కందపద్యంలో ఇమిడ్చాడు. "పండిన దొకటి, ఎండినదొకటి,

ఖండించగా వచ్చినదొకటి, కాలినదొకటితిండికి రుచైన ఉండేది అది ఏది? ఎవరైనా చెప్పగలరా" అని ఈ పొడుపు కథ అడుగుతుంది. ఆకు, వక్క, సుగంధ ద్రవ్యాలు, సున్నం ఇవి కలిసిన తాంబూలం రుచిగా ఉంటుందని దీని భావం .

**తాంబూలాన్ని బట్టి రోగనిర్ధారణ**

గాజుల లక్ష్మీనర్సుశెట్టి (1806-1868) ప్రసిద్ధ రాజకీయవేత్త. వాణిజ్య వేత్త. దేశాభిమాని. మద్రాసు ప్రెసిడెన్సీలో హిందువుల అణచివేత, క్రైస్తవ మత మార్పిడులు, ప్రభుత్వ మతపక్షపాతాలకు వ్యతిరేకంగా పోరాటం చేసినవాడు. గురువైద్యులు ఒకాయన మద్రాసులో ఆయన కుటుంబ వైద్యుడుగా ఉండేవారట!

ఒకరోజు తాంబూలం వేసుకుని నములుతూ మేడమీంచి సెట్టిగారు తమ్మని కిందికి ఊశాడట. సరిగ్గా అదే సమయానికి ఓ వైద్యగురువు తన శిష్యుడు నెల్లూరు తాలూకా ఇందుకూరుపేట వాస్తవ్యుడైన గాడేపల్లి సుబ్బాభొట్లుగారితో కలిసి ఆ వీధిన పోతున్నారు. గాజులవారు ఉమిసిన తమ్మని చూసి గురువైద్యులు "శెట్టిగారికి ఫలానా అనారోగ్యం సోకింది" అన్నాడట. శిష్యుడు మర్నాడు శెట్టిగారిని కలిసి, "నాలుగు మాసాలలోపు ఫలానా జంతుమాంసం తిన్నారా?" అనడిగితే ఔనని జవాబు చెప్పారట శెట్టిగారు. దానికి విరుగుడుగా ఫలానా మాంసం తినమని గురువుగారు చెప్పినట్టు, మీరు ఉమిసిన తమ్మను చూసి గురువుగారు మీకు ఈ అనారోగ్యం సోకిందని కనుగొన్నట్టూ చెప్పాడట. ఉమిసిన తమ్మని చూసి రోగ నిర్ధారణ చేసిన ప్రతిభావంతుడైన ఆ వైద్యుడి గురించి గునుపాటి యానాదిరెడ్డిగారు సదరు శిష్యుడైన గాడేపల్లి సుబ్బాభట్టుగారి ద్వారా తెలుసుకున్నట్టు చెప్పాడని జమీన్ రైతు పత్రిక 30-3-45 సంచికలో ప్రచురించింది.

**గయుడి తాంబూలం**

తాంబూలం వేసుకుని కిందా పైనా చూసుకోకుండా ఆకాశంలో విహరిస్తూ ఉమ్మి వేయటం వలనే కదా గయుడి ప్రాణాల మీది కొచ్చింది! గయోపాఖ్యాన నాటకం మొత్తానికి తాంబూలమే మూలం. అది చివరికి కృష్ణుడికీ అర్జునుడికీ మధ్య యుద్ధం దాకా వెళ్లింది.

చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులుగారు గొప్ప సంఘసంస్కర్త. అనేక ప్రహసనాలు వ్రాశారు. నవలా రచయిత నాటకకర్త. గయోపాఖ్యానం నాటకాన్ని 1889లో వ్రాశారాయన. 1909లో పుస్తకరూపంగా వెలువడే నాటికే అనేక వందలసార్లు ప్రదర్శించారు.

**తాంబూల గౌరవాలు**

రాయలవారి యుగాన్ని తాంబూల యుగంగా చెప్పుకోవచ్చు. పరస్పర గౌరవాలకు, ఆత్మీయతలకు, అభిమానాలకు ఆ రోజుల్లో తంబూలాన్ని ఒక సాధనంగా వాడుకునేవారు. తాంబూలం ఇవ్వటం, తీసుకోవటం, సేవించటం మూడూ గౌరవప్రదాలే విజయనగర కాలంలో! తాంబూలాన్ని ఇవ్వటంలో ఎంత నిబద్ధత ఉండేదో తాంబూలాన్ని పుచ్చుకోవటం లోనూ అంత నిబద్ధత ఉండేది. మంచి ప్రబంధాలు వ్రాయమని కోరుతూ శ్రీకృష్ణదేవరాయలు అల్లసాని పెద్దనామాత్యుడికీ, ముక్కుతిమ్మనార్యుడికీ ఒకేసారి తాంబూలం ఇచ్చాడని రాయవాచకం చెప్తోంది. అడిగిందే తడవుగా తిమ్మనగారు చెకచెకా పారిజాతా పహరణ ప్రబంధాన్ని ముగించి, ఇచ్చేశాడు. పెద్దనగారిలా కాకుండా లలితమైన పదాలతో కోమలమైన భావాలతో ఈ పారిజాతాపహరణం కావ్యరచన చేశాడు. ముక్కు తిమ్మన ముద్దు పలుకులుగా ఆయన్ని సమకాలికులుకూడా మెచ్చుకున్నారు.



ఆంధ్రకవితా పితామహుడుగా ప్రసిద్ధుడైన అల్లసాని పెద్దనగారు మాత్రం తాంబూలం పుచ్చుకున్నాడు గానీ రచన పూర్తి చేయలేదు. గజపతులమీద రాయలవారు విజయం సాధించాక కూడా ఆయన రచన పూర్తిచేసే ప్రయత్నం చెయ్యలేదు. మధ్యమధ్య రాయలవారు "ఎందాకా వచ్చిందీ మీ రచన" అని గుర్తుచేస్తూనే ఉండేవాడట. మరీ గట్టిగా అడిగేసరికి, కవిత్వం వ్రాయడమంటే మాటలా? అన్నట్టుగా పెద్దన చెప్పిన విసుగుపద్యం ఇది. కవిత్వం వ్రాయాలంటే కవులకు కావలసిన సామాన్ల పట్టీ ఇందులో ఇచ్చాడు.

*"నిరుపహతి స్థలంబు రమణీప్రియదూతిక తెచ్చి యిచ్చు క*
*ప్పురవిడె మాత్మ కింపయిన భోజన మయ్యెల మంచ మొప్పు త*
*ప్పరయు రసజ్ఞులూహ తెలియంగల లేఖక పాఠకోత్తముల్*
*దొరకిన గాక! యూరక కృతుల్ రచియింపు మటన్న శక్యమే?"*




కళారత్న డా॥ జి.వి. పూర్ణచందు
9440172642


ఎప్పుడు పడితే అప్పుడు కవిత్వం రాదు. అన్ని సౌకర్యాలతో క్షితమైన వ్యక్తిగత ఛాంబర్ (నిరుపహతి స్థలము) కావాలి. ఆపైన ఉయ్యాల మంచం, ఒప్పుతప్పు తెలిసి కవిత్వాన్ని ఆస్వాదించగల రసికులు ఎదురుగా ఉండాలి, ఊహ తెలుసుకోగలిగి చెప్పింది చెప్పినట్టు వ్రాసే లేఖకులు దొరకాలి. అన్నింటికీ మించి పాఠకోత్తములు ఉండాలి. అప్పుడే పారవశ్యంలో కవిత్వం వస్తుందన్నాడు.

ఈయనకన్నా వేగంగా కృతిని పూర్తి చేసిన నందితిమ్మనగారికి ఈ సౌకర్యాలు తనకన్నా ఒకింత ఎక్కువగానే ఉన్నాయనే అధిక్షేపం ఏదో ఈ పద్యంలో దాగుంది. రాయల భార్య తిరుమల దేవికి అరణంగా వచ్చిన కవి నంది తిమ్మన కాబట్టి, రాణివాసంలో ఆయన సుఖభోగి. ఆయన కున్న 'ప్రైవసీ' పెద్దనగారికి ఉండి ఉండదు. మొత్తం మీద మనసు తెలిసిన వ్రాయసగాండ్రు వేగంగా వ్రాస్తుంటే ఈయన చక్కగా రమణీ ప్రియదూతిక అందించే తాంబూలం నములుతూ కవిత చెప్పేవాడన్నమాట.

పసుపులేటి రంగాజమ్మ 17వ శతాబ్దానికి చెందిన కవయిత్రి. 1633 నుండి 1673 వరకు తంజావూరు నేలిన విజయరాఘవ నాయకుని భోగపత్ని. ఆస్థాన కవయిత్రి. "మన్నారు దాస విలాసము" అనే కావ్యం రాయటానికి "సబహు మానంబుగ తాంబూల జాంబూనదాంబర మాల్యాభరణాదు లొసంగిన, నేనును బరమా నందము నొందుచు బతియును గతియును గులదై వంబు నైన నీదు పాదారవిందంబులు..." అంటూ వస్త్రాభరణాలు, కానుకలతో కూడిన తాంబూలం ఇచ్చిన తన పతి, గతి, దైవం కూడా అయిన ప్రభువు విజయరాఘవనాయకుడికి పాదాభివాదాలు చెప్పుకొంది. కవిత్వ శృంగార కళానుభవాలన్నింటికి తాంబూలంతోనే సంబంధం ఉండేది. రాగభోగాలన్నింటికీ తాంబూలం ఓ ఉపకరణం!

(సశేషం)

మండుటెండలలో మే 3, 4 తేదీలలో కురిసిన భారీ వర్షాలతో తెలంగాణ రైతాంగం కుదేలైంది. ఎంతో ఆర్భాటంగా ముఖ్యమంత్రి ప్రకటించిన ధాన్యం కొనుగోలు ఇంకా పది జిల్లాలలో ప్రారంభమే కాలేదని వార్తాపత్రికలు రాశాయి. కొనుగోలు కోసం కేంద్రాలకు తెచ్చిపెట్టిన ధాన్యం కూడా నీటి పాలైంది. ఆ వార్తలకు సంబంధించిన ఫొటోలు పత్రికలలో చూస్తుంటే ఎవరికైనా హృదయం ద్రవిస్తుంది. ఇలాంటి దుస్థితి ఎందుకు వచ్చింది? ధాన్యం కొనుగోలు నత్తనడక నడవడం వల్లనేనని మీడియా చెబుతున్నది. రాష్ట్రంలో 6811 కొనుగోలు కేంద్రాలు తెరిచి 74 లక్షల టన్నుల ధాన్యం కొనాలని ఇప్పటికి మూడు వారాల క్రితమే తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. కానీ వాస్తంగా జరిగిందేమిటో, తడిసిన ధాన్యాన్ని చూసుకుని కన్నీటి పర్యంత మవుతున్న కర్షకులను చూస్తే తెలుస్తుంది.



# 'వరి'తో అబద్ధాల

అబద్ధాలు చెప్పడంలో, తన వైఫల్యాలకు ఇతరులను బాధ్యులను చేస్తూ విమర్శలు కురిపించ డంలో తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు నిష్ణాతుడు. అటువంటి చర్యల తరువాతి పరిణామాల గురించి ఆయన పట్టించుకోరు కూడా. నేడు తెలంగాణలో రైతుల కష్టాలకూ, వరి కొనుగోళ్లలో జరుగుతున్న ఇబ్బందులకూ కేసీఆర్ చర్యలే కారణం. అయినా ఇప్పుడు ఈ పరిస్థితికి కేంద్రమే కారణమంటూ తన తప్పుడు ఆరోపణలను కేసీఆర్ కొనసాగిస్తూనే ఉన్నారు.

**వికేంద్రీకృత సేకరణ వ్యవస్థ (డీపీఎస్)**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, పంజాబ్, హరియాణా, ఒడిశా, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ వంటి అనేక రాష్ట్రాలు ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) కోసం బియ్యం సేకరణ, పంపిణీ కోసం వికేంద్రీకృత సేకరణ వ్యవస్థను కలిగి ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లయిస్ కార్పొరేషన్, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల ద్వారా రైతుల నుండి వరిని కొనుగోలు చేయాలి. రైతులకు 7 నుంచి 10 రోజుల్లో పైకం చెల్లించాలి. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లుల్లో ప్రాసెస్ చేయాలి.

రాష్ట్రం నుండి కస్టమ్-మేడ్ బియ్యం అదనపు నిల్వలను భారత ఆహార సంస్థ నిర్దేశించిన సూత్రాల ప్రకారం, ఆ సంస్థ ద్వారా రాష్ట్రాలకు రీయింబర్స్ చేసిన మొత్తం మేరకు సేకరిస్తారు. సేకరణ, నిల్వ, పంపిణీ, కనీస మద్దతు ధర (ఎంఎస్పీ), సొసైటీ కమీషన్, పాలనా వ్యయాలు, మండి లేబర్ ఛార్జీలు, రవాణా ఛార్జీలు, కస్టడీ ఛార్జీలు, నిర్వహణ ఛార్జీలు, గోనె సంచుల ఖర్చు, మిల్లింగ్ ఛార్జీలపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన మొత్తం ఖర్చును నిర్దేశించిన సూత్రాల ప్రకారం భారత ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుంది.

**తెలంగాణలో వరి సేకరణ**

నరేంద్ర మోదీ ప్రధానిగా ఉన్న ఈ ఏడేళ్లలో కాలంలో తెలంగాణ నుంచి వరి సేకరణ భారీగా పెరిగింది.

2013-2014 సంవత్సరానికి సమైఖ్య ఆంధ్రలో వరి సేకరణకు ఖర్చు చేసిన మొత్తం రూ.3404 కోట్లు. 2021-22 సంవత్సరానికి తెలంగాణలో 21.61 లక్షల మంది రైతుల నుండి వరి సేకరణ కోసం కేంద్రం వెచ్చించిన మొత్తం రూ. 26,6641 కోట్లు. ఇది దేశంలోని రాష్ట్రాలలో మూడవ స్థానం.

కేంద్రం ద్వారా వరి సేకరణ 2016-17లో 35.96 లక్షల మెట్రిక్ టన్నులు (మొత్తం ఉత్పత్తిలో 69.5%) నుండి 2020-21 నాటికి 94.45 లక్షల మెట్రిక్ టన్నులకు (మొత్తం ఉత్పత్తిలో 122.78%) పెరిగింది.


**సమస్యపై వాస్తవాలు**

తెలంగాణ పారా బాయిల్డ్ రైస్‌ను వినియో గించదు. కానీ భారత ఆహార సంస్థకు పంపిణీ చేస్తుంది. తెలంగాణలో సేకరించిన ధాన్యాన్ని పార్-బాయిల్డ్ రైస్, ముడి బియ్యంగా ప్రాసెస్ చేస్తున్నారు. 100 కిలోల వరి నుండి 68 కిలోల పచ్చి బియ్యం, 67 కిలోల ముడి బియ్యం లభిస్తాయి.

కేరళ, జార్ఖండ్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలలో మాత్రమే పార్-బాయిల్డ్ రైస్ వినియోగిస్తారు. ఇటీవలి కాలంలో ఆ రాష్ట్రాలలో కూడా పార్-బాయిల్డ్ రైస్ ఉత్పత్తి పెరిగింది. భారత ఆహార సంస్థ పూల్ నుండి కేవలం 20 లక్షల మెట్రిక్ టన్నుల పారా బాయిల్డ్ రైస్ దేశమంతా వినియోగిస్తారు. పెరిగిన ఉత్పత్తి, తక్కువ డిమాండ్ కారణంగా పారా బాయిల్డ్ రైస్ స్టాక్‌లు పెరిగి డిసెంబర్ 2020 నాటికి 3-4 సంవత్సరాలకు సరిపడా పరిమాణానికి చేరాయి.

ముడి బియ్యాన్ని గరిష్ఠంగా విడుదల చేయాలని, 2020 ఖరీఫ్ పంటలో పారా బాయిల్డ్ రైస్‌ను 50% వరకు పరిమితం చేయడానికి ప్రయత్నించాలని 22-12-2020 న ఎఫ్‌సిఐ నాటి లేఖ ద్వారా తెలంగాణ, ఒడిశా రాష్ట్ర ప్రభుత్వాలకు భారత ఆహార సంస్థ డిసెంబర్ 22, 2020న రాసిన లేఖలో సూచిం చింది. రబీ సీజన్‌లో పారా బాయిల్డ్ రైస్ రూపంలో ఎలాంటి మిగులును సంస్థ అంగీకరించదని కూడా స్పష్టంగా పేర్కొంది.

# పంట






డా. వినుషా రెడ్డి


భారత ఆహార సంస్థకు పారా బాయిల్డ్ రైస్ సరఫరాను తగ్గించే విషయం గురించి ఒడిశా, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించాలని ఆ సంస్థ డిసెంబర్ 30, 2020న భారత ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

2020-21 రబీ పంటలో 24.75 ఎల్ఎంటి అంటే 50% మిగులు బాయిల్డ్ రైస్‌ని ఎఫ్‌సిఐకి బట్వాడా చేసేందుకు మే 27, 2021న కేంద్రం తెలంగాణ ప్రభుత్వాన్ని అనుమతించింది. ఆగస్ట్ 26, 2021 తేదీ నాటి లేఖలో ఇప్పటికే ఆమోదించిన 24.75ఎల్ఎంటికంటే ఎక్కువ పారా బాయిల్డ్ రైస్‌ను భారత ఆహార సంస్థ అంగీకరించదని తెలంగాణ ప్రభుత్వానికి తెలియజేసింది. అలాగే ఆగస్ట్ 17,2021న జరిగిన ఆహార కార్యదర్శుల సమావేశంలో భారత ఆహార సంస్థ ఏ రాష్ట్రం నుండి పార్-బాయిల్డ్ బియ్యం అంగీకరించదని స్పష్టం చేసింది.

అయితే తెలంగాణ ప్రభుత్వ నిరంతర అభ్యర్థనపై ఇప్పటికే ఆమోదించబడిన 24.75 ఎల్ఎంటికి అదనంగా 20.75 ఎల్ఎంటి పారా-బాయిల్డ్ రైస్‌ని భారత ఆహార సంస్థకు విడుదల చేయడానికి 30-09-2021న కేంద్రం ఆమోదించింది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 4,2021న ఒప్పందం చేసుకొని ఈ విధంగా హామీ ఇచ్చింది

- భవిష్యత్తులో ఎలాంటి పారా బాయిల్డ్ రైస్‌ను రాష్ట్ర ప్రభుత్వం భారత ఆహార సంస్థకు సరఫరా చేయదు.
- రైస్ బ్రాన్ ఆయిల్ తయారీకి, మిల్లుల్లో బలవర్ధకమైన బియ్యం తయారు చేసే సౌకర్యాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తుంది.
- నాణ్యమైన ఆహార ధాన్యాల సరైన నిల్వ, సరఫరా కోసం రాష్ట్రం చర్యలు తీసుకుంటుంది.

**ప్రభుత్వ బాధ్యతారాహిత్యం**

వరి కొనుగోలు కేంద్రాల్లో (పీపీసీ) రైతుల నుంచి వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కేసీఆర్ ప్రభుత్వం సకాలంలో సరయిన చర్యలు చేపట్టలేదు. రాష్ట్ర ప్రభుత్వం నడుపుతున్న 6500 వరి కొనుగోలు కేంద్రాల్లోలలో 350 మాత్రమే నవంబర్ 2021 నాటికి తెరిచారు. రైతులకు మొదట వచ్చిన వారికి మొదటి అవకాశం ప్రాతిపదికన టోకెన్లు ఇచ్చారు. రైతులు చాలా సేపు నిరీక్షించాల్సి వచ్చి ఓ రైతు మృతి చెందాడు.

2020-2021 సంవత్సరానికి భారత ఆహార సంస్థకు బియ్యం డెలివరీ కోసం కేంద్రం గడువును సెప్టెంబర్ 2021 నుండి 30-04-2022 వరకు ఆరుసార్లు పొడిగించింది. అయినప్పటికీ, 2020-21 రబీ పంటకు చెందిన 7.78 ఎల్ఎంటి బియ్యాన్ని (1.34ఎల్ఎంటిపారా బాయిల్డ్ రైస్‌తో సహా) భారత ఆహార సంస్థకు మార్చి 31,2022 నాటికి పంపిణీ చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైంది.

ఫిబ్రవరి 5, 2021న జరిగిన ఆహార కార్యదర్శుల సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం 2021-2022 రబీ పంట కోసం బియ్యం సేకరణ అంచనాలను ప్రతిపాదించలేదు. కేంద్రం అడిగిన ప్రతిపాదనలకు ఇప్పటి వరకు సమాధానం కూడా ఇవ్వలేదు.

**అసలు ప్రశ్నలు**

రైతుల నుంచి కేసీఆర్ ఎందుకు వరి కొనుగోలు చేయడం లేదు? భారత ఆహార సంస్థకు ముడిబియ్యం సరఫరా చేయడానికి ఒప్పందం చేసుకున్న కేసీఆర్ వరి ధాన్యాన్ని ముడి బియ్యంగా మార్చడానికి ఎందుకు ఆసక్తి చూపడం లేదు? రైతుల నుంచి వరి ధాన్యాన్ని సేకరించడంలో తెలంగాణకే ఎందుకు ఇబ్బంది? తెలంగాణ, 95% రాష్ట్రాలు వినియో గించని వరిని పార బాయిల్డ్ రైస్‌గా మార్చాలని కేసీఆర్ ఎందుకు పట్టుబడుతున్నారు? ఏడాదిన్నర క్రితం, డిసెంబర్ 2020లో భారతదేశమంతటా ఏ రాష్ట్రం నుండి బాయిల్డ్ బియ్యాన్ని సేకరించకూడదని భారత ఆహార సంస్థ విధాన నిర్ణయం తీసుకున్నప్పుడు కేసీఆర్ ఎందుకు మౌనంగా ఉన్నారు? వరి సేకరణలో ఇతర ఏ రాష్ట్రానికీ సమస్య లేదు ఎందుకు? పారా బాయిల్డ్ రైస్ తీసుకోవాలని వేరే రాష్ట్రాలు ఎందుకు పట్టుబట్టడం లేదు? వరి ధాన్యాన్ని పారా బాయిల్డ్ రైస్‌గా మార్చడానికి తెలంగాణ చెబుతున్న భౌగోళిక పరమైన సమస్యలు పొరుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రలకు లేవా? భారత ఆహార సంస్థకు సమాచారం అందించి ఏడాదిన్నర కావస్తున్నా వరిని ముడి బియ్యంగా మార్చేందుకు కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు చర్యలు చేపట్టలేదు? తమ ప్రభుత్వం ఇకపై పారా బాయిల్డ్ రైస్ పంపిణీ చేయదని భారత ఆహార సంస్థతో


రైతుల నుంచి కేసీఆర్ ఎందుకు వరి కొనుగోలు చేయడం లేదు? భారత ఆహార సంస్థకు ముడిబియ్యం సరఫరా చేయడానికి ఒప్పందం చేసుకున్న కేసీఆర్ వరి ధాన్యాన్ని ముడి బియ్యంగా మార్చడానికి ఎందుకు ఆసక్తి చూపడం లేదు? రైతుల నుంచి వరి ధాన్యాన్ని సేకరించడంలో తెలంగాణకే ఎందుకు ఇబ్బంది? తెలంగాణ, 95% రాష్ట్రాలు వినియో గించని వరిని పార బాయిల్డ్ రైస్‌గా మార్చాలని కేసీఆర్ ఎందుకు పట్టుబడుతున్నారు?

జరిపిన ఒప్పందంలో కేసీఆర్ ఎందుకు సంతకం చేశారు? రబీ 2020–2021కి సంబంధించి పెండింగ్‌లో ఉన్న బియ్యాన్ని మార్చి 31, 2022 నాటికి భారత ఆహార సంస్థకు కేసీఆర్ ఎందుకు పంపిణీ చేయలేదు? 2021–2022 బియ్యం సేకరణకు అంచనాలు కేంద్రం అడిగినప్పటికి కేసీఆర్ ఎందుకు పంపలేదు?

**రాజకీయ లబ్ధి**

జరిగిన సంఘటనలను పరిశీలిస్తే ప్రస్తుత పరిస్థితులు కేసీఆర్ ఉద్దేశపూర్వక సృష్టిగా భావించ వలసి ఉంటుంది. తెలంగాణలో బీజేపీ పుంజుకుంది. ఇటీవల జరిగిన జీహెచ్ఎంసీ, దుబ్బాక, హుజూరాబాద్ ఎన్నికల తర్వాత టీఆర్ఎస్‌కు బీజేపీ ప్రధాన ప్రత్యర్థిగా అవతరించింది. వంశ పారంపర్య కుటుంబ టీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను మిగులు బడ్జెట్ నుంచి అప్పుల రాష్ట్రంగా మార్చింది. 2022 నాటికి మొత్తం రుణాలు దాదాపు రూ. 3.91 లక్షల కోట్లకు పెరుగుతాయి. కేసీఆర్ ప్రభుత్వం ప్రభుత్వం ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇవ్వలేక పోతోంది. ఇక కేసీఆర్ ఆది వల్లిస్తున్న అబద్ధాల సంగతి చెప్పేదేముంది? దళితుడిని సీఎం



చేస్తానని అబద్ధం చెప్పారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఏఐఎంఐఎంతో టీఆర్ఎస్ పొత్తు ఉండదన్నారు. విద్యుత్ సంస్కరణలు, దళిత బంధు పథకం, పేదలకు మూడు పడక గదుల ఇళ్లపై అబద్ధాలు చెప్పారు. ఇక రాజ్యాంగాన్ని మార్చాలి అన్న మాటలు కేసీఆర్ అహంకార పూరిత ధోరణికి ఎప్పటికీ నిదర్శనంగా మిగిలి ఉంటాయి.

వరి సేకరణపై ఈసారి కేసీఆర్ అబద్ధాలు చెప్పడానికి ప్రధాన కారణాలు

- కేసీఆర్‌కు వరి సేకరణపై అవగాహన, చిత్తశుద్ధి లేవు.
- అప్పుల ఊబిలో కూరుకుపోయిన కేసీఆర్ ప్రభుత్వానికి అరకొరగా ఉన్న ఆర్థిక వనరులను రైతుల కోసం వెచ్చించడం ఇష్టం లేదు.
- బీజేపీని అప్రతిష్ట పాల్జేసేందుకు కేంద్రంపై నిందలు మోపాలని కేసీఆర్ భావిస్తున్నారు.

ఒప్పందం ప్రకారం రబీ, ఖరీఫ్ సీజన్‌లలో తెలంగాణ నుండి ముడి బియ్యం రూపంలో మొత్తం అదనపు నిల్వలను సేకరించేందుకు కేంద్రం కట్టుబడి ఉంది. పారా బాయిల్డ్ రైస్ కొనుగోలు చేయాలని కేసీఆర్ పట్టుబడుతున్నారు. ఈ క్రమంలో జరుగుతున్న ఘటనలు కేసీఆర్ ప్రభుత్వ వంచనను బయట పెడుతున్నాయి. కేసీఆర్ సృష్టించిన సమస్యకు పరిష్కారం – మాట మీద నిలబడి రైతుల నుంచి వరి సేకరించి, మిల్లుల ద్వారా ముడి బియ్యం భారత ఆహార సంస్థకు అందజేయడం.

నాయకత్వ అత్యంత తీవ్ర వైఫల్యం– ముందు చూపు లేకపోవడం.

**వ్యాసకర్త : రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు,**
**ఇన్‌ఛార్జ్– పాలసీ & రీసెర్చ్, బీజేపీ, ఏపీ.**

# కుతుబ్ మీనార్ లోపల...

సెక్యురిజం పేరుతో ముస్లిం దండయాత్రల చరిత్రకు పాఠ్యగ్రంథాలలో చోటు లేకుండా చేస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం హిందూ దేవాలయాల మీద ముస్లిం దురాక్రమణదారులు జరిపిన దాడులు కొత్త తరాలకు తెలియకుండా ఉండడానికే. కానీ చరిత్రను తుడిచిపెట్టడం అంత సులభం కాదు. దేశంలో ఎన్నో దేవాలయాల మీద ముస్లిం దండయాత్రల ఆనవాళ్లు కనిపిస్తూనే ఉంటాయి. కుతుబ్ మీనార్‌లో ప్రస్తుతం కనిపిస్తున్న ఒక గణేశ్ విగ్రహం ఇప్పుడు చర్చలోకి వచ్చింది. కుతుబ్ మీనార్ లోపల ఒక గణపతి ప్రతిమ అవమానకర పరిస్థితులలో ఉన్నది. ఈ ప్రతిమను ఒకచోట తలకిందులుగా ఉంచారు. దానిని అక్కడ నుంచి తొలగించాలి. లేదా అక్కడే గౌరవ ప్రదమైన స్థలంలో ప్రతిష్టించాలి. ఇది జాతీయ చారిత్రక కట్టడాల అథారిటీ (ఎన్ఎంఏ) అధ్యక్షుడు తరుణ్ విజయ్ కోరుతున్నారు. ఈ విషయం మీద తాను ఏడాది క్రితమే భారత పురావస్తు శాఖ వారికి లేఖ రాశానని, ఇంతవరకు స్పందన లేదని మాజీ ఎంపీ తరుణ్



వెల్లడించారు. గణేశ్ ప్రతిమతో పాటు ఇలాంటి ఇంకొన్ని విగ్రహాలు కూడా ఇక్కడ అవమానకరమైన చోట ఉంచారని ఆయన చెప్పారు. మరొక అంశాన్ని కూడా ఆయన బయటపెట్టారు. కుతుబ్ మీనార్ ప్రాంగణంలో ఉన్నట్టు చెప్పే 27 దేవాలయాల మాటేమిటని తరుణ్ ప్రశ్నిస్తున్నారు. గణేశ్ ప్రతిమను ఉంచిన తీరు హిందువుల మనోభావాలను గాయపరిచే విధంగా ఉందని తరుణ్ వాదిస్తున్నారు. అక్కడే జైన తీర్థంకరుల ప్రతిమలు, యమున ప్రతిమ, దశావతారాలు, కృష్ణ జనన సన్నివేశం ఉన్నాయి. వాటిని ఎప్పుడూ సందర్శకుల కంటపడనీయరు. ఇలాంటివాటిని సరిచేయడం ద్వారా వలస యుగంలో జరిగిన తప్పిదాలను సరిచేసుకునే ప్రక్రియకు దోహదం చేస్తుందని తరుణ్ సూచించారు.

12వ శతాబ్దానికి చెందిన కుతుబ్ మీనార్‌లో ఉల్టా గణేశ్‌గా, పంజరంలో గణేశ్‌గా పిలిచే ఈ ప్రతిమలు ఉన్నాయి. దీనిని 1993లో ప్రపంచ సాంస్కృతిక వారసత్వ కట్టడంగా యునెస్కో గుర్తించింది కూడా. ఉల్టా గణేశ్ ప్రతిమ లోపల ఉన్న ఖవ్వాత్ ఉల్ ఇస్లాం మసీదు ప్రాంగణంలోని దక్షిణం వైపు గోడ మీద ఉంది. పంజరంలో గణేశ్ కూడా అదే మసీదులో ఉంది. నాటి సాంస్కృతిక విధ్వంసం చేసిన చేటును సరిచేయాలని ఆ బీజేపీ మాజీ ఎంపీ కోరుతున్నారు. ★



# అమ్మతనం.. విజయాలు ఘనం!

క్రీడలకు మాతృత్వం అవరోధమా? అమ్మతనంతో ఆటలకు దూరం కావాల్సిందేనా? ఈ ప్రశ్నలకు 'కాదు' అని వివిధ క్రీడలకు చెందిన పలువురు చాంపియన్ తల్లులు తమ అసాధారణ విజయాలతో చెప్పకనే చెబుతున్నారు. మాతృత్వంతో మరింత పరిణతి పొందిన క్రీడాకారిణులం కాగలిగామని అంటున్నారు. రంగం ఏదైనా పురుషులతో సమానంగా రాణించడంలో మహిళలకు మహిళలు మాత్రమే సాటి. క్రీడారంగానికీ, సంసారబంధానికీ; చాంపియన్ హోదాకీ, మాతృత్వానికి ఏమాత్రం పొసగవన్నవి అపోహలు మాత్రమేనని కోనేరు హంపి, మేరీ కోమ్, టెన్నిస్ సానియా మీర్జా, దీపిక పల్లికల్ తమ అసాధారణ విజయాలతో చాటి చెప్పారు.

## మాతృత్వం తర్వాతే ప్రపంచ టైటిల్!

తెలుగుతేజం, భారత మహిళా చెస్ సూపర్ గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి వివాహానికి ముందు 17 సంవత్సరాల కాలంలో సాధించిన విజయాల కంటే 2017లో ఓ బిడ్డకు జన్మనిచ్చిన తరువాత సాధించిన ప్రపంచ ర్యాపిడ్ చెస్ టైటిల్ విజయమే తనకు ఎనలేని సంతృప్తినిచ్చిందని మురిసిపోతోంది. తల్లి హెూదాలో ఓ ప్రపంచ ట్రోఫీని నెగ్గి తన కుమార్తె అహానాకు ఇవ్వాలన్న తన లక్ష్యం నేరవేరిందని 2019 ప్రపంచ ర్యాపిడ్ చెస్ టైటిల్ విజయం అనంతరం ప్రకటించింది. అంతేకాదు, చెన్నై వేదికగా మరికొద్ది వారాలలో జరగనున్న 2022 చెస్ ఒలింపియాడ్‌లో పాల్గొనే భారత మహిళల జట్టులో సైతం చోటు సంపాదించింది. మాతృత్వంతో తన ఏకాగ్రత ఎంతగానో మెరుగుపడిందని, సహనం, ఓర్పు సైతం గతంలో కంటే బాగా పెరిగాయంటూ ఈ సూపర్ గ్రాండ్ మాస్టర్ తన అనుభవాలను బయటపెట్టింది.

## అమ్మగా సానియా డబుల్స్ టైటిల్

ప్రపంచ మాజీ నంబర్ వన్ ప్లేయర్, భారత దిగ్గజ టెన్నిస్ క్రీడాకారిణి సానియా మీర్జా మాతృత్వం కోసం రెండేళ్లు టెన్నిస్ నుంచి విరామం తీసుకొంది. తన కెరియర్‌లో ఓ బిడ్డకు జన్మనివ్వటానికి ముందే 43 అంతర్జాతీయ టైటిల్స్ సాధించిన సానియా.. తల్లి హోదాలో తన తొలి డబుల్స్ టైటిల్‌ను 2020 హోబర్ట్ ఇంటర్నేషనల్ టోర్నీలో సాధించింది. నాడియా కిచెంకో జంటగా డబుల్స్‌లో కొనసాగుతూ వస్తోంది. కాన్పు తర్వాత ఫిట్‌నెస్‌కోసం రోజుకు నాలుగు గంటల పాటు జిమ్‌లో కసరత్తులు చేసిన సానియా 26 కిలోల మేర బరువు తగ్గడం ద్వారా టెన్నిస్ క్రీడాకారిణిగా తన రెండో ఇన్నింగ్స్ ప్రారంభించింది.

## బాక్సింగ్ రింగ్‌లో మేరీ.. గోల్డ్!

ప్రపంచ మహిళా బాక్సింగ్ చరిత్రలో ఓ తల్లి హోదాలో భారత బాక్సింగ్ క్వీన్ మేరీకోమ్ సాధించినన్ని విజయాలు, పతకాలు మరే క్రీడాకారిణి సాధించలేదంటే అతిశయోక్తి కాదు. ప్రపంచ అమెచ్యూర్ బాక్సింగ్ టోర్నీలలో పాల్గొని నాలుగు స్వర్ణ, ఓ రజతంతో సహా ఎనిమిది పతకాలు సాధించిన మేరీ కోమ్ ఇద్దరు బిడ్డల తల్లిగా సాధించిన ఘనత అంతా ఇంతా కాదు. 2007లో కవల పిల్లలకు జన్మనిచ్చిన మేరీ.. కేవలం ఏడాది విరామానికే తిరిగి బాక్సింగ్ రింగ్‌లో నిలిచింది. ఆసియా క్రీడల్లో రజత, ప్రపంచ బాక్సింగ్‌లో బంగారు పతకాలు సాధించడం ద్వారా అమ్మతనానికే కమ్మదనాన్ని తెచ్చి పెట్టింది. 2012 లండన్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం నెగ్గడం ద్వారా చరిత్ర సృష్టించిన మేరీ 2013లో తన మూడో బిడ్డకు జన్మనిచ్చింది. ఆ తర్వాత జరిగిన 2014 ఆసియా క్రీడలు, 2018 కామన్వెల్త్ గేమ్స్ పోటీలలో బంగారు పతకాలు గెలుచుకోడం ద్వారా అరుదైన ఘనతను సొంతం చేసుకొంది. 2019 ప్రపంచ అమెచ్యూర్ బాక్సింగ్ టోర్నీలో కాంస్యం నెగ్గిన మేరీ 2020 టోక్యో ఒలింపిక్స్‌లో సఫలం కాలేక పోయింది. ముగ్గురు బిడ్డల తల్లిగా ఓవైపు కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూనే అంతర్జాతీయ బాక్సర్‌గా మేరీకోమ్ రాణించడం భారత మహిళామణుల ఖ్యాతిని మరింత పెంచింది.

## తల్లిగా పీటీ ఉష..

1980 దశకంలో భారత సూపర్ రన్నర్, దిగ్గజ అథ్లెట్ పీటీ ఉష వివాహానికి ముందే డజన్ల కొద్దీ అంతర్జాతీయ పతకాలు సాధించింది. 1986 ఆసియాక్రీడల్లో నాలుగు స్వర్ణాలు, ఓ రజతంతో సంచలనం సృష్టించింది. 1992లో ఓ మగబిడ్డకు జన్మనిచ్చిన ఉష 1994 ఆసియా క్రీడల రిలేలో రజత పతకం, 1998 ఆసియా చాంపియన్‌షిప్ పోటీలలో నాలుగు పతకాలు సాధించిన తర్వాత.. 2000 సంవత్సరంలో రిటైర్మెంట్ ప్రకటించింది. ఒలింపియన్, అంతర్జాతీయ డిస్కర్ త్రోవర్ కృష్ణ పూనియా 2001లో ఓ బిడ్డకు జన్మనిచ్చిన అనంతరం 2006 ఆసియాక్రీడల్లో పాల్గొని భారత్‌కు కాంస్య పతకం సంపాదించి పెట్టింది. కామన్వెల్త్ గేమ్స్‌లో రజతం సాధించడంతో పాటు 2012 లండన్ ఒలింపిక్స్ ఫైనల్ రౌండ్‌కు చేరటం ద్వారా 6వ స్థానంలో నిలవడం కూడా మాతృత్వం తరువాత కృష్ణ పూనియా సాధించిన ఘనతలుగా నిలిచిపోతాయి. స్క్వాష్ క్రీడలో కామన్వెల్త్ గేమ్స్ పతక గ్రహీత దీపిక పల్లికల్ కవల పిల్లల తల్లిగా అంతర్జాతీయ టోర్నీలలో పాల్గొంటూ క్రీడలకు మాతృత్వం ఏమాత్రం అవరోధం కాదని తేల్చి చెప్పింది.

ఇక..అంతర్జాతీయ అథ్లెట్లలో మార్గారెట్ కోర్ట్, సెరెనా విలియమ్స్, కిమ్ క్లిస్టర్స్, విక్టోరియా అజరెంకా, క్రికెటర్లు బిస్మా మారూఫ్, యామీ సాటర్త్ వెయిట్, సైక్లిస్ట్ క్రిస్టిన్ ఆర్మ్ స్ట్రాంగ్, ఫుట్‌బాలర్ అలెక్స్ మోర్గాన్, ట్రాక్ అండ్ ఫీల్డ్ స్టార్లు నియా అలీ, డానా వోల్మెర్, యాలిసన్ ఫెలిక్స్, షెల్లీ యాన్ ఫ్రేజర్ లాంటి ఎందరో మహిళామణులు మాతృత్వపు మధురిమలు అనుభవిస్తూనే క్రీడల్లో రాణిస్తూ వారేవ్వా! అనిపించుకొంటున్నారు. క్రీడాకారిణులుగా అమ్మతనానికే ఘనత తెస్తున్న చాంపియన్ తల్లులకు జేజేలు చెప్పాల్సిందే మరి! ★



క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్





# నిజనిర్ధారణతోనే పాత్రికేయ వృత్తికి సార్థకత: డాక్టర్ కె.

**ఆ**ధునిక వ్యవస్థలో పత్రికా రంగానికి నాలుగో ఎస్టేట్ అన్న ఖ్యాతి ఉందని, దానికి తగ్గట్టే పత్రికా రచయితలు వ్యవహరించాలని శాంతా బయోటెక్నిక్స్ ఛైర్మన్, 'పద్మభూషణ్' డాక్టర్ కె.ఐ.వరప్రసాదరెడ్డి అన్నారు. పత్రికారంగం రెండు శిబిరాలుగా చీలిపోవడం బాధాకరమని చెప్పారు. కొన్ని పత్రికలు అధికార పక్షం వైపు మొగ్గుతున్నాయి. ఇంకొన్ని ప్రతిపక్షాలను సమర్థిస్తున్నాయి. అయితే, ప్రజల పక్షాన నిలుస్తున్న పత్రిక ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు. కేవలం వార్తాహరులుగా వ్యవహరించేవారు మంచి పత్రికా రచయితలు కాలేరనీ, నిజనిర్ధారణతో కూడిన వార్తా సేకరణతోనే ఆ వృత్తికి సార్థకత చేకూరుతుందని ఆయన చెప్పారు. ప్రపంచ పాత్రికేయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మే 8న సమాచార భారతి (తెలంగాణ) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని నందమూరి తారకరామారావు సభామందిరంలో జరిగిన దేవర్షి నారద జయంతి కార్యక్రమంలో డాక్టర్ వరప్రసాదరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పత్రికా రచయితలకు పురస్కారాలు అందించిన ఈ కార్యక్రమంలో ఆయన ఆవేదనా భరితంగా ప్రసంగించారు. పత్రికలు ఇస్తున్న మంచి వార్తలు, వ్యాసాలు తక్కువ అనీ, కానీ చెడుకు సంబంధించిన సమాచారంతో పత్రికలు నిండి పోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక పారిశ్రామికవేత్తగా పత్రిక రచనలో తాను గమనించిన అనేక అవాంఛనీయ ధోరణులను వివరించారు.

పత్రికా రచయితలు అదేపనిగా అవినీతికి సంబంధించిన వార్తలను ప్రచురించడం వల్ల, అవినీతికి వ్యతిరేకంగా ప్రజలలో ఉండవలసిన స్పృహను కోల్పోయేటట్టు చేస్తున్నారని, ఇలాంటి అంశం పట్ల ఉండవలసిన సున్నితత్వాన్ని నామ రూపాల్లేకుండా చేస్తున్నారని డాక్టర్ వరప్రసాదరెడ్డి అన్నారు. ప్రజల పక్షాన నిలిచే, ప్రజలకు ఉపకరించే నిర్మాణాత్మక కథనాలతో భారతీయ సమాజానికి నాల్గవ స్థంభంగా చిరస్థాయిలో నిలిచిపోవాలని పాత్రికేయులకు విజ్ఞప్తి చేశారు. నవతరం పాత్రికేయుల్లో వృత్తి నిబద్ధతను, చిత్తశుద్ధిని పరిరక్షించే క్రమంలో వారికి ఆయా రంగాల ప్రముఖులతో శిక్షణ తరగతులను నిర్వహించేలా పత్రికాధిపతులు ముందుకు రావాలని ఆయన అన్నారు. కుళ్లు రాజకీయాల బారి నుంచి వ్యవస్థను కాపాడి, ప్రజలు ఓట్లను అమ్ముకుని దుస్థితి నుంచి రక్షించాలని ఆయన పిలుపునిచ్చారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సమాచారా భారతి ఉపాధ్యక్షులు జి.వల్లీశ్వర్ మాట్లాడుతూ దేవర్షి నారద ముని కొలమానంగా, దేశభక్తితో పాత్రికేయులు పనిచేయాలని అన్నారు. ఈ మానవాళికి, విశ్వానికి శుభం చేకూర్చాలన్న గొప్ప సదాశయంతోనే భారత, భాగవత, అష్టాదశ పురాణాలు నారదుని ప్రేరణతో వెలువడి, భారతీయ సమాజానికి మార్గదర్శకంగా నిలిచాయని అన్నారు. నారదుడు భారతజాతికి సంస్కారం ఇచ్చే మహా గ్రంథాలు వెలుగు చూడడానికి కారకుడయ్యాడని చెప్పారు.

సమాచార భారతి ఒక ప్రత్యేక సందర్భంలో










డాక్టర్ వరప్రసాద రెడ్డి చేతుల మీదుగా సత్కారం అందుకుంటున్న గోవిందరాజు చక్రధర్, సుశ్రీ, ఉప్పల నరసింహం, సి.కేశవులు,



ఐ.వరప్రసాదరెడ్డి

ఆవిర్భవించిందని సీనియర్ జర్నలిస్ట్ వేదుల నరసింహం చెప్పారు. అయోధ్య ఉద్యమ సమయంలో నకిలీ వార్తలు, వక్రభాష్యాలు రాజ్యమేలుతున్న కాలంలో వాటిని ఎదుర్కొనడానికి సమాచార భారతి ఏర్పడిందని, వాస్తవాలు దేశ ప్రజల ముందు ఉంచే బాధ్యతను నిర్వర్తించిందని తెలియ చేశారు.

కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు గోవింద రాజు చక్రధర్, సుశ్రీరత్నచోట్ రాణి, సీనియర్ కాలమిస్ట్ వుప్పల నరసింహం, ఫోటో జర్నలిస్ట్ సి. కేశవులను విశిష్ట సేవా పురస్కారాలతో, జర్నలిస్ట్ గోపగోని సప్తగిరిని యువ జర్నలిస్ట్ పురస్కారంతో సమాచార భారతి సత్కరించింది. కాగా విశిష్ట సేవా పురస్కారానికి ఎంపికైన ప్రముఖ జర్నలిస్ట్ రాజనాల బాలకృష్ణ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారు.

సమాచార భారతి వ్యవస్థాపక సభ్యులు వేదుల నరసింహం, సమాచార భారతి కార్యదర్శి ఆయుష్ జీతో పాటుగా అనేక మంది పాత్రికేయులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ★



గోపగోని సప్తగిరి




# ప్యాటాజీ బాటలో నడుద్దాం!

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ పూర్వ ప్రాంత సంఘచాలక్ ప్యాటా వెంకటేశ్వరరావు (76) మే 3న తుది శ్వాస విడిచారు. ఆయన గత కొద్దిరోజులుగా అస్వస్థులుగా ఉన్నారు. నిరంతర పరిశ్రమ ద్వారా అనేకమంది కార్యకర్తలకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన వెంకటేశ్వరరావు మరణం తెలంగాణ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌కి తీరని లోటు.

భాగ్యనగరంలో సుదీర్ఘకాలం సంఘ పనిచేసిన జ్యేష్ఠ కార్యకర్తలలో ప్యాటా వెంకటేశ్వరరావు ప్రముఖులు. ఆర్ఎస్ఎస్ ద్వితీయ సర్ సంఘచాలక్ పూజ్య గురూజీ మొదలు అందరు ఆర్ఎస్ఎస్ పెద్దలతో, సర్ సంఘచాలక్‌లతో వెంటటేశ్వరరావుకు ఆత్మీయ అనుబంధం ఉంది.

జనవరి 4,1946న రాజయ్య, నర్సమ్మ దంపతులకు వెంకటేశ్వరరావు భాగ్యనగర్‌లో జన్మించారు. నిరుపేద కుటుంబంలో పుట్టినా కష్టించి చదివి, ఇంజనీరింగ్‌లో పట్టభద్రులైనారు. ఆపై ఉద్యోగంలో ఉన్నత స్థాయికి చేరుకున్నారు. సంఘ కార్యాన్ని జీవన కార్యంగా స్వీకరించగలిగారు. నిరాడంబర జీవితం గడిపారు. పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారి జీవనశైలిని గురించి చెప్పినప్పుడు సభికు లందరూ ఆశ్చర్యచకితులైనారు. సంఘ పనికి ఎన్నో గంటలు సమయమిస్తూ కూడా పిల్లల్ని మంచి విద్యావంతులుగా తీర్చిదిద్దారు. అనేకమంది స్వయంసేవకులకు ప్రేరణనిస్తూ కార్యకర్తలుగా మలిచేవారు.



1946-2022

వెంకటేశ్వరరావు పేరు గుర్తుకు రాగానే చాలామందికి మొదట జ్ఞాపకం వచ్చేది వారు పాడే వైయుక్తిక్ గీత్‌లే. పాటకు తగ్గ ఆ కంఠ మాధుర్యమే వారి మృదువైన పలకరింపులోను ధ్వనించేది. వారు మంచి ఘోష్ వాదకులు. ఘోష్ గణ శిక్షక్‌గా, సంచలన కార్యక్రమాల్లో, శిబిరాలలో ఘోష్ ప్రముఖ్‌గా బాధ్యతలు నిర్వహించినవారు. వీరు మంచి గాయకులే కాదు, హార్మోనియం, తబలా వంటి సంగీత వాయిద్యాలలో ఎంతో ప్రావీణ్యం సంపాదించారు. ఇక హాస్య చతురత వీరికి అబ్బిన సహజమైన కళ. సమావేశాలలో హాస్య చతురతతోనే విషయాన్ని అవతలివారికి ఆకళింపు చేయగలడం వారి ప్రత్యేకత. ఘోష్‌లో స్వయంగా విశేష రచనలు అందించారు. ఆ అనుభవాలను కార్యకర్తల దగ్గర సందర్భాన్ని బట్టి చెప్తుండేవారు. జహా అపేక్షిత్, వహా ఉపస్థిత్ అన్న రీతిలో ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయక, వ్యక్తిగత పనులను కూడా పక్కనపెట్టి సంఘ కార్యక్రమాలలో పాల్గొంటూ ఉండేవారు. వారు మంచి దైవభక్తులు కూడా. ఏకాదశి వంటి పర్వదినాలలో రాత్రి దేవాలయాలలో వెళ్లి గంటల తరబడి భజన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండేవారు. ఆ సమయంలో పరిచయమైన వారికెందరికో సంఘ పరిచయం చేసి స్వయంసేవకులుగా చేశారు.

వెంకటేశ్వరరావు రోడ్లు, భవనాల శాఖలో సూపరిండెంట్ ఇంజనీర్‌గా పనిచేసారు. ఇంజనీరింగ్ విద్యార్థిగా ఉన్నప్పుడు ఆర్ఎస్ఎస్‌లో చేరారు. హైదరాబాద్ శ్రీరాం సాఠే, డా॥ సురేందర్ రెడ్డి మార్గదర్శనంలో ముఖ్య శిక్షక్‌గా, మండల కార్యవాహగా పనిచేస్తూ అంచలంచలుగా ఎదిగారు. భాగ్యనగర్‌లోని తూర్పు భాగ్ కార్యవాహగా, భాగ్యనగర్ విభాగ్ కార్యవాహగా, విభాగ్ సహ సంఘచాలక్‌గా, తెలంగాణ ప్రాంత సహ సంఘచాలక్‌గా, ప్రాంత సంఘచాలక్‌గా (2012 నుండి 2018 వరకు) వివిధ స్థాయిల్లో సుమారు 50 సంవత్సరాల పాటు సంఘ బాధ్యతలు నిర్విరామంగా నిర్వహించారు. YMIS (Young Men Improvement Society)కు అధ్యక్షులుగా చాలాకాలం కొనసాగారు. ఆర్‌వికె పాఠశాల ట్రస్టు అధ్యక్షులుగా మార్గదర్శనం చేసారు. ప్రాంత సేవాభారతి అధ్యక్షులుగా ఉంటూ సామాజిక సమరసత విభాగంలో చురుకైన పాత్ర పోషించారు.

వెంకటేశ్వరరావుకు భార్య, ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ఆయనకు సద్గతులు కలగాలని భగవంతుని ప్రార్థించాలి. ★

# బాల జాగృతి


## తెలుసుకుందాం

## త్రయంబకేశ్వరాలయం- నాసిక్



ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటి. ఈ క్షేత్రం నాసిక్ పట్టణానికి 28 కిలోమీటర్ల దూరంలో ఉంది. దీనిని గోదావరి జన్మస్థానంగా పిలుస్తారు. త్రయంబకేశ్వరుడు అనగా పరమశివుడు. 'అంబక' మంటే 'నేత్ర' మని అర్థం. మూడు నేత్రాలు గల దేవుడు త్రయంబకుడు. ఈ ఆలయాన్ని 1730లో చత్రపతి శివాజీ సైన్యాధిపతి బాజీరావు పీష్వా నిర్మించినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. ఆలయ నిర్మాణానికి నల్ల శాణపు రాయిని ఎక్కువగా ఉపయోగించారు. ఇది హేమంత్పంతీ శైలికి చెందిన నిర్మాణం. ఆలయ నిర్మాణం పరిశీలిస్తే లోపలివైపు చతురస్త్రాకారంగానూ బయటివైపు నక్షత్రాకారంగానూ ఉంటుంది.

## కథ | ఏనుగులకు ఎలుకల సాయం



రామాపురం అనే గ్రామంలో ఒకసారి భూకంపం సంభవించింది. ఇళ్లన్నీ కూలిపోవడంతో ప్రజలందరూ ఊరు వదిలి వెళ్లిపోయారు. అక్కడికి కొన్ని ఎలుకలు వచ్చి 'ఇక్కడ స్వేచ్ఛగా బతకవచ్చు' అనుకొని స్థిరపడిపోయాయి. మనుషుల బెడద లేకపోవడంతో కొన్ని రోజుల్లోనే ఎలుకల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది.

ఒకసారి ఊరి పక్కనే ఉన్న అడవికి నీటి కరువు వచ్చింది. వాగులు, వంకలు ఎండిపోయాయి. నీళ్లు దొరక్క జంతువులు విలవిల్లాడాయి. నీటిని వెతుక్కుంటూ ఒక ఏనుగుల గుంపు రామాపురం వైపు వచ్చింది. ఏనుగులు రామాపురంలోని మంచినీటి చెరువు వైపు వెళ్తుండగా అక్కడ దారిలో ఉన్న ఎన్నో ఎలుకలు వాటి కాళ్ల కింద పడి నలిగిపోయాయి.

అది చూసి ఎలుకల రాజు ఏనుగల దగ్గరకు వెళ్లి "మీరు వేగంగా చెరువు దగ్గరకు వెళ్తూ ఉండగా మా ఆప్తులు, మిత్రులు మీ కాళ్ల కింద నలిగిపోయారు. మీరు తిరిగి అడవికి వెళ్లేటప్పుడు మాలో ఇంకా ఎందరు నలిగిపోతారో అని బెంగగా ఉంది. దయచేసి మీరు వేరే దారిలో తిరిగి అడవికి వెళ్లండి. మేము కూడా మీకు ఏదో విధంగా సమయం వచ్చినప్పుడు సహాయపడతాం" అని చెప్పింది. "మేము తప్పకుండా వేరే మార్గంలోనే

## పద్యం

వగవకు గడిచిన దానికి
బొగడకు దుర్మాతులనెపుడు పొసగని పనికై
యెగి దీనత నొందకుమీ
తగ దైవగతిం బొసంగు ధరను కుమారా!

**భావం :** ఓ కుమార! అయిపోయిన పనిని గురించి చింతించవద్దు. దుష్టులను మెచ్చుకొనవద్దు. నీకు సాధ్యము కాని దానిని పొందలేకపోతినని చింతించుట పనికిరాదు. భగవంతుడు ఇచ్చిన దానితో తృప్తి చెందుము.

## శ్లోకం

ఆచార్యాత్ పాదమాదత్తే
పాదం శిష్యః స్వమేధయా।
పాదం స బ్రహ్మచారిభ్యః
పాదం కాలక్రమేణ చ॥

**భావం :** మనం జ్ఞానాన్ని ఆచార్యుల నుంచి పావుభాగం, సొంత తెలివితో పావుభాగం, తోటి విద్యార్థుల నుంచి పావుభాగం సంపాదిస్తాం. మిగతా పావుభాగం కాలం గడిచేకొద్దీ లభిస్తూ ఉంటుంది.

## జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| గలగల | ఏడవడం |
| చకచక | వానచినుకులు |
| పకపక | సెలయేరు |
| వలవల | నవ్వడం |
| టపటప | నడవడం |

జవాబులు : గలగల–సెలయేరు; చకచక–నడవడం; పకపక–నవ్వడం; వలవల–ఏడవడం; టపటప–వానచినుకులు.

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### కన్నెగంటి సూర్యనారాయణమూర్తి



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. గుంటూరు జిల్లా తెనాలి తాలూకా నందివెలుగులో 1896 డిసెంబరు 7న జన్మించారు. 1921 సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొని తెనాలి పరిసర ప్రాంతాలలో పికెటింగులు, ధర్నాలు, ఖాదీ వస్త్రధారణ, విదేశీ వస్త్ర దహన కార్యక్రమాలలో ముఖ్యపాత్ర వహించి బ్రిటిషు అధికారులను ముప్పతిప్పలు పెట్టారు. ఫలితంగా రాయవెల్లూరు జైలులో ఆరునెలల కఠిన కారాగార శిక్ష అనుభవించారు. 1942 క్విట్ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకెళ్లారు. 1990 మార్చి 13న మరణించారు.



అడవికి వెళ్తాం. అయితే మీలాంటి చిన్న జంతువుల నుండి మాలాంటి పెద్ద జంతువులు ఏ సహాయం ఆశించవు" అన్నాయి. ఏనుగులు అన్నమాట ప్రకారం వేరే మార్గం ద్వారా అడవి చేరుకున్నాయి.

కొన్నాళ్ల తర్వాత అడవిలో కొన్ని ఏనుగులు ఒక వేటగాడు వేసిన వలలో చిక్కుకున్నాయి. మిగతా ఏనుగులకు ఆ ఏనుగులను ఎలా రక్షించాలో తోచలేదు. ఆఖరికి ఏనుగుల నాయకుడు ఒక ఏనుగు చేత ఎలుకల రాజుకు కబురు పంపించాడు. వేలాది ఎలుకలు అడవికి వచ్చి ఏనుగులు చిక్కుకున్న వలను తమ పళ్లతో కొరికి ఆ ఏనుగుల విడుదలకు సహాయం చేశాయి.

'ఎంత చిన్న వారైనా చేయగలిగే సహాయాన్ని తక్కువ అంచనా వేయకూడదు' అని ఏనుగులు తెలుసుకున్నాయి. ★

## జనరల్ నాలెడ్జ్

1. ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయం ఎక్కడుంది?
2. పక్షుల ఖండి అని దేనిని పిలుస్తారు?
3. భూమికి అతి దగ్గరగా ఉన్న గ్రహమేది?

సమాధానాలు :1. న్యూయార్క్; 2. దక్షిణ అమెరికా; 3. శుక్రుడు.

## మెదడుకు మేత

ఏడుగురు అన్నదమ్ములం
మేము, విడివిడిగా ఉంటే
చెప్పలేరు, కలిసి ఉంటే
చెప్పగలరు?

జవాబు :ఇంద్రధనుస్సు


## మంచిమాట

**ఇతరులు మనతో ఎలా నడుచుకోవాలని కోరుకుంటామో, మనమూ వారితో అలాగే నడుచుకోవాలి.**



# వారఫలాలు

16-22 మే 2022



సింహంభట్ల సుబ్బారావు
6300674054

**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

వివాహ, ఉద్యోగ ప్రయత్నాలు సానుకూలం. రాబడి బాగుంటుంది. పరిస్థితులు అనుకూలిస్తాయి. ఇంటి నిర్మాణాల్లో అవాంతరాలు తొలగుతాయి. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు అందుతాయి. ఉద్యోగస్తులకు విధి నిర్వహణ ప్రశాంతంగా సాగుతుంది. పారిశ్రామిక, రాజకీయవేత్తలు, కళాకారులు అనుకున్న ఆశయాలు సాధిస్తారు. 16,17 తేదీలలో ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబ సభ్యులతో వివాదాలు. శ్రీరామ స్తోత్రాలు పఠించండి.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

ఏ కార్యక్రమం చేపట్టినా విజయమే. రాబడి మరింత ఆశాజనకంగా ఉంటుంది. వివాదాల నుంచి బయటపడతారు. విచిత్ర సంఘటనలు ఎదురుకావచ్చు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు. వాహనాలు, భూములు కొంటారు. ఉద్యోగులకు సంతోషకర సమాచారం. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, క్రీడాకారులకు పట్టింది బంగారమే. 19,20 తేదీల్లో అనుకోని ఖర్చులు. శారీరక రుగ్మతలు. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

ఆదాయానికి లోటు లేకున్నా ఖర్చులు కూడా పెరుగుతాయి. ఆత్మీయులు, శ్రేయోభిలాషుల నుంచి శుభవార్తలు. ఆలోచనలు అమలు చేస్తారు. భూములు కొనుగోలులో ఆటంకాలు తొలగుతాయి. ఉద్యోగ ప్రయత్నాలలో పురోగతి. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులకు అదనపు బాధ్యతల నుంచి విముక్తి. 20, 21 తేదీల్లో శారీరక రుగ్మతలు. ఆకస్మిక ప్రయాణాలు. హనుమాన్ ఛాలీసా పఠించండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

రావలసిన బాకీలు వసూలవుతాయి. ఓర్పుతో ముందుకు సాగి సమస్యల నుంచి గట్టెక్కుతారు. ఆస్తుల వివాదాలు పరిష్కరించుకుంటారు. ఇంటిలో శుభకార్యాలు నిర్వహిస్తారు. వ్యాపారులు గతం కంటే పుంజుకుంటారు. ఉద్యోగస్తులకు హోదాలు పెరుగుతాయి. రాజకీయవేత్తలు, పరిశోధకులు, రచయితలకు సంతోషకరమైన సమాచారం. 21,22 తేదీల్లో మానసిక ఆందోళన. స్వల్ప అనారోగ్యం. గణేశాష్టకం పఠించండి.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

ఆశించిన ఆదాయం సమకూరు తుంది. ఒక సంఘటన మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. వాహనాలు, ఆభరణాలు కొంటారు. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారస్తులకు సమస్యల నుంచి విముక్తి లభిస్తుంది. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, పరిశోధకులు ప్రతిభ నిరూపించుకుంటారు. 16,17 తేదీల్లో అనుకోని ఖర్చులు. దూరప్రయాణాలు. శారీరక రుగ్మతలు. శివస్తుతి చేయండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

చేపట్టిన కార్యక్రమాలలో స్వల్ప అవాంతరాలు ఎదురైనా అధిగమిస్తారు. తరచూ ప్రయాణాలు సంభవం. రాబడి, ఖర్చులు సమానం. దూరప్రాంతాల నుంచి శుభవార్తలు అందుతాయి. వాహనాలు, ఆభరణాలు కొంటారు. స్థిరాస్తి వ్యవహారాలలో పురోగతి. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులకు కొత్త ఆశలు. 19,20 తేదీల్లో కుటుంబ సమస్యలు. మానసిక ఆందోళన. రాఘవేంద్ర ధ్యానం మంచిది.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

కొన్ని కార్యక్రమాల్లో జాప్యం. ఆదాయానికి మించి ఖర్చులు. ఇంటి నిర్మాణాలపై సోదరులతో చర్చిస్తారు. నిరుద్యోగులు ఆశించిన ఉపాధి అవకాశాలు సాధిస్తారు. వ్యాపారస్తులు పెట్టుబడులు అందుకుంటారు. ఉద్యోగులకు శ్రమ ఫలిస్తుంది. రాజకీయవేత్తలు, క్రీడాకారులు, రచయితలకు శుభవార్తలు. 18,19 తేదీల్లో ప్రయాణాలు వాయిదా. ఇంటి సమస్యలు. ఖర్చులు అధికం. సూర్యారాధన మంచిది.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

అనుకున్న సమయానికి పనులు పూర్తిచేస్తారు. కొన్ని సమస్యల ఉపశమనం. అవసరాలకు తగినంతగా ఆదాయం సమకూరుతుంది. ఇంట్లో వివాహాది వేడుకలు నిర్వహిస్తారు. నూతన ఉద్యోగాలు దక్కుతాయి. రాజకీయవేత్తలు, కళాకారులు, పరిశోధకులకు విజయాలు. 19,20 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. కుటుంబ సభ్యులతో వివాదాలు. హయగ్రీవ స్తోత్రాలు పఠించండి.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

అనుకున్న సమయానికి డబ్బు సమకూరుతుంది. ఏ పని చేపట్టినా విజయమే. ఆప్తులు, శ్రేయోభిలాషులు సహాయపడతారు. వాహనాలు, ఆభరణాలు కొంటారు. ఇంటి నిర్మాణ యత్నాలు ఫలిస్తాయి. వ్యాపారులకు లాభాలు. రాజకీయవేత్తలు, కళాకారులు, పరిశోధకులకు విదేశీ పర్యటనలు. 16,17 తేదీల్లో అనుకోని ఖర్చులు. శారీరక రుగ్మతలు. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

కుటుంబ సమస్యలు పరిష్కారమవు తాయి. వివాహ, ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలం. విద్యార్థులకు ఫలితాలు ఊరటనిస్తాయి. జీవిత భాగస్వామి ద్వారా ఆస్తి లేదా ధనలాభాలు. ఉద్యోగులకు స్వల్ప మార్పులు. పారిశ్రామికవేత్తల కృషి ఫలిస్తుంది. కళాకారులు, క్రీడాకారులకు విశేష గుర్తింపు లభించవచ్చు. 20,21 తేదీల్లో మానసిక అశాంతి. దూర ప్రయాణాలు. నవగ్రహ స్తోత్రాలు పఠించండి.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

భూముల వ్యవహారాలలో నెలకొన్న సమస్యలు తీరతాయి. రాబడి పెరుగుతుంది. వాహన సౌఖ్యం. ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. వ్యాపారులకు ఆశించిన లాభాలు. ఉద్యోగస్తులకు సహచరులతో సఖ్యత. రాజకీయవేత్తలు, పరిశోధకులు, కళాకారులకు అంచనాలు నిజమవుతాయి. 18,19 తేదీల్లో శారీరక రుగ్మతలు. సోదరులతో కలహాలు. విష్ణు సహస్రనామ పారాయణం చేయండి.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

ముఖ్య పనుల్లో పురోగతి కనిపిస్తుంది. ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. ఎంతోకాలంగా వేధిస్తున్న సమస్య ఒకటి పరిష్కారమవుతుంది. విద్యార్థులు, నిరుద్యోగులు లక్ష్యసాధనలో ముందడుగు వేస్తారు. వాహనాలు, ఆభరణాలు కొంటారు. ఉద్యోగులకు కీలక సమాచారం రాగలదు. 17,18 తేదీల్లో దూర ప్రయాణాలు. కుటుంబంలో బాధ్యతలు పెరుగుతాయి. శ్రీరామ రక్షాస్తోత్రాలు పఠించండి. ★

# పదరసం-366

## ఆధారాలు

**అడ్డం**

1. బుద్ధుడే! (4)
2. బుద్ధుని భార్య (4)
6. ముసలితనము (2)
8. వస్త్రము (3)
9. మణుబూవు లేక మణుబువ్వ (3)
11. అటుగా సమాధానం ఆశించేది (2)
12. హోమము (4)
13. అడుగంటిన అన్నము (2)
14. నమస్కారము, కఱ్ఱ (3)
16. కుసుమాలు (2)
19. సమాధి (2)
21. జెట్టిలు (3)
22. కథలు చేరే చోటు! (2)
24. మైదానం నవలా రచయిత (2)
25. కరవాలము (2)
26. తెలంగాణ పరిభాషలో రుక్మిణమ్మ (4)
27. విభీషణుని భార్య (3)
29. పొద్దున్నే ఇది చేస్తే మంచిదట! (2)
31. స్థిరాసనము (3)
32. శ్రీశ్రీ రాసినవి సిరిసిరి ప్రాస క్రీడలు కాక సిప్రాలిలో మూడోది (5)

**నిలువు :**

1. మర్యాదతో కూడినది (5)
2. సంతోషం (5)
4. ఏడ్పు (3)
5. చాకలివాడు (4)
7. యుద్ధము (4)
10. చేతిబట్ట (3)
15. డమరుకం నడిమి భాగంలో చిన్నదారపు ముక్కకు కట్టబడిన కొయ్యముక్క (6)
16. ఓ టిఫిన్, ఓ క్షేత్రం (2)
17. అమావాస్య అనే! (4)
18. స్వర్గము (2)
20. గంజాయి (3)
23. మందపవనం (4)
28. లక్ష్మీదేవి (2)
30. నాసిక (2)

**మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ✠ | 1 | | 2 | | ✠ | 3 | 4 | | 5 |
| 6 | | ✠ | | ✠ | 7 | ✠ | | ✠ | |
| ✠ | 8 | | | ✠ | | ✠ | 9 | 10 | |
| 11 | | ✠ | 12 | | | | ✠ | 13 | |
| ✠ | 14 | 15 | | ✠ | | ✠ | 16 | | ✠ |
| 17 | ✠ | | ✠ | 18 | ✠ | 19 | | ✠ | 20 |
| 21 | | | ✠ | 22 | 23 | ✠ | ✠ | 24 | |
| | ✠ | 25 | | ✠ | 26 | | | ✠ | |
| 27 | 28 | | ✠ | 29 | | ✠ | ✠ | 30 | ✠ |
| ✠ | 31 | | | ✠ | 32 | | | | |

పదరసం – 366

పేరు : ............................................................................................

చిరునామా:............................................................................................

............................................................................................

పిన్‌కోడ్ : .................. మొబైల్ : ..................................................

**సమాధానాలను** పైగడులలో పూరించి, కత్తిరించి కవర్‌పై పదరసం నెం. వేసి 2022 మే 30 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

## పదరసం - 362 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ✠ | 1 స్కం | ధ | 2 ష | ష్ఠి | ✠ | 3 సీ | 4 తా | దే | 5 వి |
| 6 సు | ధ | ✠ | ణ్ము | ✠ | 7 అ | ✠ | ట | ✠ | న్నా |
| ✠ | 8 ప | రి | ఖ | ✠ | స్న | ✠ | 9 కీ | 10 ర | ణ |
| 11 ఉ | ట్టి | ✠ | త్రి | ✠ | 12 పూ | జ | ✠ | 13 సా | ము |
| ✠ | 14 క | 15 శ్రీ | య | ✠ | ర్ఘ | ✠ | 16 త | ల | ✠ |
| 17 రి | ✠ | రా | ✠ | 18 సీ | ✠ | 19 ఉ | ష్ప | ✠ | 20 పా |
| 21 హ | ను | మ | ✠ | 22 సా | 23 రా | ✠ | ✠ | 24 సే | న |
| ర | ✠ | 25 న | ది | ✠ | 26 వ | ని | త | ✠ | కం |
| 27 న | 28 లు | వ | ✠ | 29 వే | ణు | ✠ | ✠ | 30 పూ | ✠ |
| ✠ | 31 కా | మి | తం | ✠ | 32 దు | ము | వు | లు | ✠ |


**విజేతలు:** టి.పి.వరుణసోమ, ఎం.విజయలక్ష్మి, సి.గిరిజా శంకరరావు, టి.వి.నారాయణ, జి.అభిరామ–హైదరాబాద్, ఐ.పద్మ–యాదగిరిగుట్ట, పి.సీతామహాలక్ష్మి, కె.అల్లీరాణి–తిరుపతి, డా॥బి.ధన్వంతరి–మచిలీపట్నం, జి.యశోదప్రీతి –ఒంగోలు, సి.హెచ్.దేవలక్ష్మి–నిర్మల్, ఆర్.శేషు–తూర్పు గోదావరి, జి.భైరవమూర్తి–రాజమండ్రి, వి.సరస్వతి–కాకినాడ, టి.శ్రీలక్ష్మి నాగజ్యోతి, టి.వి.ఎస్.శర్మ, జి.భారతి –నెల్లూరు, సి.హెచ్.వి.చక్రపాణి–గుంటూరు, వై.వి.రమణ మూర్తి–శ్రీకాకుళం, జి.రంజని–చిత్తూరు, వి.భాస్కరయ్య–చెన్నై, కె.నరసింహస్వామి–భువనేశ్వర్.

**బహుమతి పొందిన విజేత:**

**టి.పి.వరుణసోమ-హైదరాబాద్**

అరుణ

మనం తీసిన సినిమా జనానికి చేరువ కావాలంటే ప్రచారం చేసుకోవాల్సిందే. అందుకోసం విడుదలకు ముందే ప్రధాన తారాగణం ఊళ్లు పట్టి తిరుగుతోంది. మరికొందరైతే మూడు నాలుగు కేంద్రాలలో ప్రీ రిలీజ్ ఈవెంట్స్ చేస్తున్నారు. అయితే... కాస్తంత అత్యుత్సాహం ఉన్నవాళ్లు పరిధులు దాటి ప్రాంక్ వీడియోస్‌తో పబ్లిసిటీ పొందాలని చూస్తున్నారు. తాజాగా విశ్వక్‌సేన్ హీరోగా నటించిన 'అశోకవనంలో అర్జున కల్యాణం' అనే సినిమాకు సంబంధి ప్రచారంకోసం చేసిన చిలిపి వీడియో చివరకు ఆ చిత్ర యూనిట్‌ను ఇబ్బందులకు గురిచేసింది. ఆ తర్వాత ఒక ఛానెల్‌కు వివరణ ఇవ్వడం కోసం వెళ్లి సదరు హీరోకు పరాభవం జరిగి అర్ధాంతరంగా బయటకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. మీడియా వర్సెస్ సినిమాగా కొందరు దీనిని చిత్రీకరించి భారీ ప్రచారాన్ని చేసిన ఈ చిలిపి వీడియోలు, అగ్గి రాజేసిన డిబేట్లు మూవీని మాత్రం సక్సెస్ ట్రాక్ ఎక్కించలేక పోయాయి. కథలో దమ్ములేకపోతే.. ఎంత ప్రచారం చేసినా వృథా అని ఈ సినిమా ఫలితం నిరూపించింది.



# అపశ్రుతుల నడుమ అశోకవనంలో అర్జున కళ్యాణం

'వెళ్లిపోమాకే' వంటి ప్రేమకథా చిత్రంతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన విశ్వక్ సేన్ ఆ తర్వాత 'ఈ నగరానికేమైంది?', 'ఫలక్‌నుమా దాస్', 'హిట్', 'పాగల్' సినిమాలలో నటించాడు. అయితే ఈ సినిమాలతో వచ్చిన ఇమేజ్‌ను పక్కన పెట్టి, వినోదమే ప్రధానంగా పల్లెటూరి నేపథ్యంలో కుటుంబ ప్రేమకథా చిత్రం చేయాలనుకున్నాడు. అదే 'అశోకవనంలో అర్జున కళ్యాణం'. కథ విషయానికి వస్తే సూర్యాపేటలో వడ్డీ వ్యాపారం చేసుకునే అల్లం అర్జున్ కుమార్ (విశ్వక్‌సేన్)కు చూస్తుండగానే 33 సంవత్సరాలు వచ్చేస్తాయి. అతని ఊరిలోగానీ చుట్టుపక్కల ఊళ్లలోగానీ తగిన సంబంధం దొరకదు.


అంతేకాదు.. తమ కులం అమ్మాయిలు కూడా కరువవుతారు. దాంతో గోదావరి జిల్లాలో వేరే కులం అమ్మాయిని, కట్నం లేకుండానే పెళ్లి చేసుకోవడానికి సిద్ధపడతాడు. ఓ శుభ ముహూర్తాన పెళ్లికొడుకు కుటుంబ సభ్యులు బంధువులతో కలిసి అమ్మాయి ఇంటికి నిశ్చితార్థం కోసం బయలుదేరతారు. అక్కడ ఎంగేజ్‌మెంట్ సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేసుకుని తిరుగు ప్రయాణం అవుదామనుకుంటుండగా కరోనా కారణంగా ప్రభుత్వం జనతా కర్ఫ్యూను ప్రకటిస్తుంది. దాంతో మగపెళ్లి వాళ్లంతా కాబోయే వియ్యపు వారి ఇంట్లో ఉండిపోవాల్సి వస్తుంది. తమ కులం, తమ ప్రాంతం, తమ స్థాయి కాని అమ్మాయిని అర్జున్ పెళ్లి చేసుకోవడం ఇష్టం లేని బాబాయ్, మావయ్య ఏదో ఒక సమస్యను లేవనెత్తుతూ ఉంటారు. వయసు పెరిగిపోతున్న తనకు రాక రాక ఓ సంబంధం వస్తే అది ఎక్కడ చెడిపోతుందో అని అర్జున్ భయపడుతూ ఉంటాడు. చివరకు సమస్య బంధువుల నుండి కాకుండా పెళ్లి కూతురు నుండి వస్తుంది. ఆమె వేరొకరని ప్రేమించడంతో, ఇంట్లో చెప్పకుండా పెళ్లికి ముందు వెళ్లిపోతుంది. పెళ్లికూతురు లేని ఆ ఇంటిలో వీళ్లు ఎలా ఉండగలిగారు? సూర్యాపేట వచ్చేద్దా మంటే ఎదురైన సమస్యలు ఏమిటి? అర్జున్ పెళ్లి అనుకున్న కుటుంబంతో జరిగిందా? లేదా? అనేది మిగతా కథ. కులం, ప్రాంతం, హోదా వంటి సమస్యలను పెళ్లి విషయంలో పట్టించుకోని అర్జున్ పాత్రలో ఓ గొప్ప గుణాన్ని కూడా అంతర్లీనంగా రచయిత రవికిరణ్ కొల్లా చూపించాడు. ఇవాళ మగపిల్లలతో సమానంగా ఆడపిల్లలు పుట్టడం లేదు. దాంతో రాబోయే రోజుల్లో అతి పెద్ద సమస్యను మనం ఎదుర్కోవలసి వస్తుంది. ఆడపిల్లను కన్నవారిని సొంత భర్త, అత్తమామలే తక్కువ చేసి చూస్తున్నారు. ఈ వివక్ష పోవాలని, ఆడపిల్లలను ఆదరించాలని హీరో మనసులో గట్టిగా సంకల్పం చేసుకుంటాడు. ఇది పైకి కనిపించకపోయినా.. అతనిలోని ఈ భావనను మరదలు గుర్తిస్తుంది. సరదగా సాగే ఈ ప్రేమకథలో అంతర్లీనంగా చక్కని సందేశాన్ని కూడా రచయిత, దర్శకులు ఇచ్చే ప్రయత్నం చేశారు. అయితే వినోదం పాలు ఎక్కువ కావడంతో ఇది జనాలకు ఎంతవరకూ చేరుతుందనేది సందేహమే.

కరోనా కారణంగా జనాలకు ఎక్కడిక్కడ ఇరుక్కుపోవడం, మరీ ముఖ్యంగా పెద్దసంఖ్యలో కొందరు బంధువుల ఇంటిలో బందిఖానా కావడం మనం చూశాం. ఈ సంఘటనలనే సినిమాలోనూ వినోదాత్మకంగా చూపించారు. అయితే ఈ తరహా సన్నివేశాలతో గతంలో ఒకటి రెండు తెలుగు సినిమాలు వచ్చాయి. పెళ్లి, దాని చుట్టూ జరిగే కథ కావడంతో క్యారెక్టర్ ఆర్టిసులకు నటించడానికి చక్కని అవకాశం లభించింది. విశ్వక్ సేన్ తన ఇమేజ్‌ను పక్కన పెట్టి మూడు పదులు దాటిన యువకుడి పాత్రలో ఒదిగిపోయే ప్రయత్నం చేశాడు. పెళ్లికూతురు రుక్సార్ థిల్లాన్ కంటే కూడా ఆమె చెల్లి పాత్రతో తెరంగేట్రం చేసిన రితికా నాయక్ చక్కని నటనతో ఆకట్టుకుంది. గోపరాజు రమణ, కేదార్ శంకర్, కాదంబరి కిరణ్, రాజ్‌కుమార్ కసిరెడ్డి, వెన్నెల కిశోర్, విద్య శివలెంక... ఇలా చాలామంది నటీనటులు ఇందులో కీలక పాత్రలు పోషించారు. అందరి నుండి చక్కని నటన దర్శకుడు రాబట్టుకున్నాడు. అలానే తమిళనటుడు అశోక్ సెల్వన్ అతిథి పాత్రలో మెరిశాడు. జయ్ క్రిష్ సంగీతం, పవి కె. పవన్ సినిమాటోగ్రఫీ బాగానే ఉన్నాయి. సంభాషణలు ఆకట్టుకున్నాయి. అయితే సినిమా సాదాసీదాగా సాగిపోవడంతో ఎలాంటి ఉత్సాహం, ఉద్వేగం మనకు కలగదు. తెర మీద కనిపించే పాత్రలు, వాటి మేనరిజమ్స్ సరదాగా ఉన్నా, గొప్ప ఆసక్తిని అయితే కలిగించవు. ప్రాంక్ వీడియోలు, టీవీ డిబేట్స్ వంటి అపశ్రుతుల నడుమ జనం ముందుకొచ్చిన 'అశోకవనంలో అర్జున కళ్యాణం'కు ఫలశ్రుతి దక్కలేదు. ఈ సినిమా పూర్తి స్థాయిలో జనాన్ని ఆకట్టుకోవడంలో విఫలమైంది. ఓటీటీలో స్ట్రీమింగ్ అయినప్పుడు సరదాగా ఓసారి చూడొచ్చు!

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం


# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు




వెల : ₹.200/-





వెల : ₹.200/-




వెల : ₹.200/-





వెల : ₹.300/-



వెల : ₹.390/-





వెల : ₹.200/-





వెల : ₹.100/-




వెల : ₹.200/-





వెల : ₹.250/-





వెల : ₹.250/-





వెల : ₹.250/-





వెల : ₹.799/-




వెల : ₹.695/-




వెల : ₹. 799/-




వెల : ₹.595/-

**పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి**

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.

040-27563236, 9290127329

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ – 2, దూరవాణి : 63035 41244

From:
**JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1,
Lingampally, Kachiguda,
Hyderabad-500027
web : jagritiweekly.com

Publishing on Every Thursday
Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023
RNI Regd. No. 3270/57.
Volume : 74 Issue : 29



Estd : 1997

# G.NARAYANAMMA ISTITUTE OF TECHNOLOGY & SCIENCE FOR WOMEN

*AUTONOMOUS*

SPONSORED BY G.PULLA REDDY CHARITIES TRUST, HYDERABAD
ACCREDITED BY NBA & NAAC, AFFILILATED TO J N T U H & APPROVED BY A. I. C. T. E

Shaikpet, Hyderabad - 500 104.
Ph: 040 2956 5856 / 2956 7756 Website : www.gints.ac.in, Email: principal@gnits.ac.in

COURSES OFFERED

## B.Tech Courses

- Electronics & Communication Engineering
- Computer Science & Engineering
- Electrical & Electronics Engineering
- Information Technology
- Electronics & Telematics Engineering
- Computer Science & Engineering (Artificial Intelligence & Machine Learning)
- Computer Science & Engineering (Data Science)
- Computer Science & Technology

## M.Tech Courses

- M.Tech in Power Electronics & Electric Drives
- M.Tech in Computer Science & Engineering
- M.Tech in Digital Electronics & Communication Systems
- M.Tech in Computer Networks & Information Security
- M.Tech in Wireless & Mobile Communications

## OTHER INSTITUTIONS RUN BY THE TRUST

1. G. Pulla Reddy Engineering College, Kurnool.
2. G. Pulla Reddy College of Pharmacy, Mehdipatnam, Hyderabad.
3. G. Pulla Reddy Degree & PG College, Mehdipatnam, Hyderabad.
4. G. Pulla Reddy Junior College, Abids, Hyderabad.
5. G. Pulla Reddy High School, Mehdipatnam, Hyderabad.
6. G. Pulla Reddy Memorial School, Dilsukhnagar, Hyderabad.
7. G. Pulla Reddy Government Polytechnic, Kurnool.
8. G.Narayanamma High School, Mehdipatnam, Hyd.
9. G. Narayanamma Hospital, Gokavaram, Atmakuru Taluk, Kurnool.
10. G. Narayanamma Pulla Reddy Respite Home for Mentally Retarded Women, Kurnool.
11. Vignana Peetham (Orphanage), Kurnool.
12. Samskruta Bhasha Prachara Samithi, Nampally Station Road, Hyderabad.
13. G. Pulla Reddy Dental College & Hospital at Kurnool.

CHAIRMAN
P. Subba Reddy

TREASURER
G. Raghava Reddy

PRINCIPAL
Dr. K. Ramesh Reddy